PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 308 | విజయవాడ, మంగళవారం 10 జూన్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 10 June 2025 | Rs

భగ్గుమన్న లాస్‌ఏంజెల్స్

- ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానాలపై ప్రజాగ్రహం
- కాల్పులు, బాష్పవాయు గోళాలతో విరుచుకుపడిన పోలీసులు, నేషనల్ గార్డ్స్
- నాలుగు రోజులుగా మారని పరిస్థితులు

7

తనుష్, కంబోజ్ అర్ధసెంచరీలు

- ఇండియా-ఎ రెండో ఇన్నింగ్స్ 417/7 డిక్లేర్డ్
- ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో అనధికారిక టెస్ట్ డ్రా

6

మంత్రి లోకేష్‌కు వినతి అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మాన్యువల్ కౌన్సిలింగే

- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటన
- ఉపాధ్యాయుల ఆందోళనతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- నేటి ముట్టడి కార్యక్రమాన్ని వాయిదా వేసిన ఐక్యవేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్‌జిటి)కు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించాలన్న నిర్ణయంపై ఉపాధ్యాయలోకం భగ్గుమనడంతో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఉపాధ్యాయులు కోరుతున్న విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీల ప్రక్రియను నిర్వహించేందుకు అంగీకరించింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ సోమవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. 'సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహిస్తాం' అని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. అంతకుముందు పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో ఉన్న లోకేష్‌ను ఉపాధ్యాయసంఘాల ఐక్యవేదిక నాయకులు కలిసి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఎదురయ్యే సమస్యలు వివరించి, ఎస్‌జిటిలకు మాన్యువల్ పద్ధతిలో కౌన్సిలింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ విజ్ఞప్తిని ఆయన తిరస్కరించారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల ఆందోళనలు సోమవారం నాడు కొనసాగాయి. మంత్రి తిరస్కరణ నేపథ్యంలో ముందుగానే ప్రకటించిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘాలు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి లోకేష్ సోమవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో వెబ్ కౌన్సిలింగ్‌కు బదులుగా మాన్యువల్ కౌన్సిలింగ్‌కు అంగీకరిస్తున్నట్లు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో ఉన్న తనను టిడిపి ఎంఎల్‌సిలు కలిసి ఈ సమస్యపై చర్చించారని, ఉపాధ్యాయుల మనోభావాలు వివరించారని ఈ ప్రకటనలో ఆయన తెలిపారు. వారి విజ్ఞప్తి మేరకు తాజా నిర్ణయం తీసుకున్నట్లు లోకేష్ పేర్కొన్నారు. మాన్యువల్ కౌన్సిలింగ్‌కు అంగీకరిస్తూ మంత్రి ప్రకటన చేసిన నేపథ్యంలో మంగళవారం నిర్వహించదలచిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని వాయిదా వేస్తునట్లు ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రకటించింది. ఎస్‌జిటి ఉపాధ్యాయుల బదిలీలు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అంగీకరిస్తూ ప్రకటన చేయడం ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి విజయమని తెలిపింది.

ఆపరేషన్ కగార్ పేరుతో చట్టవిరుద్ధ

హత్యలను ఆపండి

- ప్రధానికి ఐదు కమ్యూనిస్టు పార్టీల నేతల లేఖ

న్యూఢిల్లీ : ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్‌గఢ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చట్టవిరుద్ధమైన రీతిలో చోటు చేసుకుంటున్న హత్యల (ఎక్స్‌ట్రా జ్యుడీషియల్ కిల్లింగ్స్)ను తక్షణమే ఆపుచేయాలని ఐదు కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సిపిఎం, సిపిఐ, సిపిఐ (మార్క్సిస్ట్ లెనినిస్ట్) లిబరేషన్, ఆర్‌ఎస్‌పి, ఎఐఎఫ్‌బి నేతలు ప్రధాని నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. భద్రతా బలగాల కస్టడీలో ప్రస్తుతం అనేకమంది సీనియర్ మావోయిస్టు నేతలు వున్నట్లు వార్తలు వస్తున్నాయి. వారందరినీ తక్షణమే కోర్టులో ప్రవేశపరచాలని, చట్టానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో కోరారు.

ఈ ప్రాంతమంతా సైనిక చర్యలు ఎక్కువై పోయాయని, దీనివల్ల సాధారణ జన జీవనానికి పూర్తిగా అంతరాయం కలుగుతోందని స్థానిక ఆదివాసీలు దీర్ఘకాలంగా ఆందోళన చేస్తూనే వున్నారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆదివాసీ హక్కులు ఒక పద్ధతి ప్రకారం ఉల్లంఘించబడతున్నాయని, చత్తీస్‌గఢ్ అడవులు, ఖనిజాలు విచక్షణాపూరితమైన కార్పొరేట్ దోపిడీకి గురవుతున్నాయని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల పర్యావరణ సుస్థిరతకు తీవ్ర పర్యవసానాలు ఎదురవుతాయని, స్థానికుల జీవనోపాధి దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఆదివాసీలను అపరిమితమైన శతృత్వంతో చూసే ఈ సైనికీకరణ వైఖరిని తక్షణమే విరమించాలని కమ్యూనిస్టు పార్టీల నేతలు ప్రధానిని కోరారు.

మరణించిన తర్వాత కూడా ఈ శతృత్వపు వైఖరి కనిపిస్తోందని, వారి మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించడానికి ప్రభుత్వం నిరాకరిస్తోందని పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులకు సముచితమైన రీతిలో తుది వీడ్కోలు పలికే హక్కును ఆ కుటుంబాలకు దూరం చేస్తున్నారన్నారు. చర్చలు జరపాల్సిందిగా మావోయిస్టులు పదే పదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కానీ దురదృష్టవశాత్తూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, చత్తీస్‌ఘడ్‌లోని బిజెపి ప్రభుత్వం చర్చలు ద్వారా మిగతా 7లో

స్వర్ణాంధ్ర సాధనకు 10 రంగాలు 10 సూత్రాలు

విజన్ 2047 యాక్షన్ ప్లాన్ యూనిట్లు ప్రారంభంలో సిఎం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్పు చేసేందుకు పది రంగాలు, పది సూత్రాలతో ముందుకు సాగనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. దీనికోసం నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందించినట్లు ఆయన చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 యాక్షన్ ప్లాన్ యూనిట్లను సోమవారం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గాల వారీగా యూనిట్ల కార్యాలయాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటివరకు నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలకు ప్రభుత్వ కార్యాలయాలు లేవని, ఇప్పుడు యూనిట్ కార్యాలయాల ద్వారా ఆ లోటు కూడా తీరుతున్నట్లు వెల్లడించారు. విజన్‌ను ముందుకు తీసుకువెళ్లేందుకు పది రంగాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. ఇప్పటికే ఐదేళ్ల కాలానికి అన్ని జిల్లాలకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 400 వరకు సేవలు అందిస్తున్నామని, వచ్చే రెండు నెలల్లో మొత్తం ప్రభుత్వ సేవలను మనమిత్ర ద్వారా పొందవచ్చునని చంద్రబాబు చెప్పారు.

నియోజకవర్గ యాక్షన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షునిగా ఉంటారని, స్థానిక సంస్థలకు, కూడా అధ్యక్షులను నియమించామని పేర్కొన్నారు. ఈ యూనిట్ల ద్వారా అభివృద్ధి సాధించేందుకు ఎమ్మెల్యేలకు ఇది మంచి అవకాశమ న్నారు. అలాగే వచ్చే రెండేళ్లలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని వ్యాఖ్యానించారు.

అధికారులకు అవార్డులు

వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు చంద్రబాబు తెలిపారు. రిఫరల్ విధానం ద్వారా మరింతమంది మార్గదర్శకులను పరిచయం చేసే అధికారులకు అవార్డులు కూడా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలాగే అమరావతిలో రతన్ టాటా హబ్‌లు ఏర్పాటు చేసేందుకు, ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఇ పార్కులు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదాయం పెరిగితే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు చేయగలమని, దీనికోసం టెక్నాలజీని కూడా అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు, అధికారులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

10సూత్రాలు ఇవే

1. పేదరికం లేని సమాజం 2. ఉద్యోగాల కల్పన 3. మానవ వనరుల అభివృద్ధి, 4. నీటి భద్రత 5., వ్యవసాయ సాంకేతికత 6. అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్ 7. ఇంధన వనరుల వినియోగం 8. నాణ్యమైన ఉత్పత్తుల తయారీ 9. స్వచ్ఛాంధ్ర 10. డీప్ టెక్

10రంగాలు

1. వ్యవసాయం
2. పాడిపరిశ్రమ
3. పరిశ్రమలు
4. సేవలు
5. వైద్య ఆరోగ్య సౌకర్యాలు,
6. విద్య, నైపుణ్యాభివృద్ధి,
7. పర్యావరణం
8. మౌళిక వసతుల కల్పన
9, పట్టణ, గ్రామీణాభివృద్ధి,
10 పాలనా సామర్థ్యం

ఏ స్థాయికి ఎదిగినా వ్యక్తిత్వాన్ని కాపాడుకోండి

- ప్రభుత్వ విద్య బలోపేతానికే సంస్కరణలు
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి లోకేష్

3

క్యాంటమ్ వ్యాలీ ప్రత్యేక గుర్తింపు పొందాలి

- సమీక్షలో సిఎం చంద్రబాబు

2

సుక్మాలో ఐఇడి పేలుడు

- ఎఎస్‌పి మృతి, పలువురు పోలీసులకు గాయాలు

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో మావోయిస్టులు అమర్చిన శక్తివంతమైన పేలుడు పదార్థం (ఐఇడి) పేలడంతో ఎఎస్‌పి మరణించగా, పలువురు పోలీసులు గాయపడ్డారు. ఈ నెల 10న మావోయిస్టులు బంద్‌కు పిలుపునివ్వడంతో సుక్మా జిల్లా కొంటా డివిజన్ అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎఎస్‌పి) ఆకాష్ రావు గిరిపుంజే జవాన్లతో కలిసి పెట్రోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. కొంటా-ఎర్రబోర రహదారిపై దొండ్ర సమీపంలో మావోయిస్టులు అమర్చారని భావిస్తున్న ఐఇడిపై అనుకోకుండా ఆకాష్ కాలువేయడంతో పేలుడు సంభవించిందని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఆకాష్‌ను కొంటా ఆసుపత్రికి తరలించగా, అక్కడ ఆయన మరణించినట్లు చెప్పారు. ఆయనతోపాటు గాయపడిన జవాన్లు ప్రాణాపాయం నుంచి బయటపడినట్టు తెలిపారు. ఎఎస్‌పి ఆకాష్ మృతికి ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సిఎం విజయ్ శర్మ విచారం వ్యక్తం చేశారు.

సర్కారు క్రౌర్యం

- ఉక్కు కార్మికుల దీక్షా శిబిరాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు
- నేలపైనే నిరసనల కొనసాగింపు

ప్రజాశక్తి- ఉక్కునగరం (విశాఖపట్నం)

పోలీసులు దీక్షా శిబిరంలోని కుర్చీలను ఆక్రమించి కూర్చోవడంతో నేలపైనే నిరసన కొనసాగిస్తున్న ఉక్కు కార్మికులు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ దిశా నిర్దేశం మేరకు కార్మికులపై ఇప్పటికే పెద్దఎత్తున కక్ష సాధింపు చర్యలు అమలౌతున్న సంగతి తెలిసిందే. మరోవైపు భయోత్పాతం సృష్టించడానికి పోలీసులు రంగంలోకి దిగుతున్నారు. తాజాగా, ఏళ్ల తరబడి కూర్మనపాలెం కూడలిలో కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలోకి పోలీసులు ప్రవేశించారు. దీక్షా శిబిరాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీక్షను నిర్వహించుకునేందుకు కార్మికులు వేసుకున్న కుర్చీల్లో కూర్చుని కదలడానికి నిరాకరించారు. పైగా కార్మికులనే అక్కడి నుండి వెళ్లిపోవాలని పదేపదే హెచ్చరించారు. సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఈ సంఘటన కలకలం రేపింది. దీక్షా శిబిరాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్న వార్తలతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కార్మికులు ఎక్కడికక్కడ నిరసన తెలిపారు. సోమవారం ఉదయం రోజుమాదిరే దీక్షలను కొనసాగించడానికి కార్మికులు శిబిరం వద్దకు వచ్చారు. అప్పటికే 70 మందికిపైగా పోలీసులు దీక్షా శిబిరాన్ని స్వాధీనం చేసుకుని కార్మికులను లోనికి రాకుండా అడ్డుకున్నారు. అక్కడ ఆందోళనలు, దీక్షలు చేయడానికి వీలులేదని హెచ్చరించారు. ఈ చర్యను కార్మికులు తీవ్రంగా ప్రతిఘటించారు. శాంతియు తంగా ఏళ్లతరబడి నిర్వహిస్తున్న శిబిరాన్ని ఎలా స్వాధీ. నంచేసుకుంటారని ప్రశ్నించారు.అయినా, పోలీసులు స్పందించకపోవడం తో శిబిరం వద్దే నేలపై కూర్చుని మిగతా 7లో

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2025కు

ఎంట్రీల ఆహ్వానం...

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెలుగు జర్నలిజంలో ప్రతిష్టాత్మకమైన మోటూరు హనుమంతరావు (ఎంహెచ్) స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంట్రీల కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ప్రకటన విడుదలైంది. ప్రజాశక్తి సాహితీ సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ శర్మ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో 'మోటూరు హనుమంతరావు (ఎంహెచ్) స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2025'కు ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఉత్తమ వార్తా కథనాలు, ఫీచర్లు రాసిన వారిని గుర్తించి అభినందించడానికి సీనియర్ సంపాదకులు తెలకపల్లి రవి నేతృత్వంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసరు జి అనిత, సీనియర్ జర్నలిస్ట్, కవి నల్లి ధర్మారావుతో కూడిన ఎంహెచ్ అవార్డు కమిటీ నిర్ణయించిందని తెలిపారు. గత కొన్నేళ్లుగా అప్రతిహతంగా సాగుతున్న ఈ బృహత్తర ప్రయత్నంలో భాగంగా ఈ ఏడాది కూడా ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు ఎంవిఎస్ శర్మ తెలిపారు. 2025 జూన్ 30లోగా ఎంట్రీలు తమకు చేరేలా పంపాలన్నారు.

బాధాసర్పదష్టుల కథనాలే....

'మహిళలు, పిల్లలు, దళితులు, వికలాంగులు, బడుగు, బలహీనవర్గాలు, అల్పసంఖ్యాక వర్గాలు, సమాజంలో వీరి సమస్యలు, సవాళ్లు ప్రత్యేకమైనవి. వీరి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రకటిస్తున్నా ప్రగతి పరిమితంగానే ఉంటోంది. ఆయా వర్గాలు అత్యధికంగా అసమానతలు, అత్యాచారాలకు, ఆధిపత్యాలకు బలయ్యే ఘటనలు వింటూనే ఉన్నాం. పత్రికల్లో వీరి సమస్యలపై ఎప్పుడూ ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో విలేకరుల పాత్ర కీలకం. సమాజంలో ఇతరులతో పాటు వారికీ సమానస్థాయి కల్పించడానికి జర్నలిస్టులు కృషి చేస్తూనే ఉన్నారు. అయినా బయటకు రాని వాస్తవాలు ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా తరగతులకు సంబంధించిన ఉత్తమ వార్త కథనాలు, ఫీచర్లు రాసిన వారిని ఈ ఏడాది గుర్తించి అభినందించనున్నాం' ' అని ఎంవిఎస్ శర్మ తెలిపారు.

ఎంట్రీలు ఎలా పంపాలి?

ఎంట్రీలు పంపదలచిన వారు కార్యదర్శి, ప్రజాశక్తి సాహితీ సంస్థ, ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి, గుంటూరు జిల్లా, పిన్‌కోడ్ 522501 నెంబరుకు కానీ, లేక psmhaward@gmail.com మెయిల్‌కు పంపాలన్నారు. కథనాలు 2024 జూన్ ఒకటి నుంచి 2025 మే 31 మధ్యలో తెలుగు పత్రికల్లో ప్రచురితమై ఉండాలన్నారు. న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని, ఎంపికైన వారికి ప్రజాశక్తి సాహితీ సంస్థ ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతి అందజేస్తామన్నారు.

కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్

కృష్ణంరాజు ఆచూకీ కోసం అన్వేషణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సాక్షి టివి ఛానల్ డిబేట్‌లో రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును సోమవారం తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీనివాసరావుతో పాటు అనుచిత వ్యాఖ్యలు చేసిన మరో జర్నలిస్టు కృష్ణంరాజును అరెస్టు చేసేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టుల కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాసరావుకు ఎఫ్ఐఆర్ కాపీని ఇచ్చి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తొలుత విజయవాడకు ఆ తర్వాత గుంటూరుకు తరలించారు.తుళ్లూరుకు తీసుకువెళితే మహిళలు, రాజధాని రైతుల నుంచి తీవ్ర ఆగహావేశాలు వ్యక్తం అయ్యే అవకాశం ఉన్నందున గుంటూరు రూరల్ నల్లపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంగళవారం మంగళగిరి కోర్టులో హాజరు పరిచే అవకాశం ఉన్నట్టు తెలిసింది. రాజధాని రైతు నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు శ్రీనివాసరావు, కృష్ణంరాజుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కృష్ణంరాజు ఆచూకీ తెలియరాలేదని, ఆయన పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

సాక్షి కార్యాలయాల ఎదుట నిరసనలు

విజయవాడ, కర్నూలు, కడప, అనంతపురం, తిరుపతి, శ్రీకాకుళంలోని సాక్షి కార్యాలయాల ఎదుట తెలుగు మహిళలు నిరసన తెలిపారు. నేమ్ బోర్డును తొలగించారు. ఆఫీసుల్లోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

నేడు పలు జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పలు జిల్లాల్లో మంగళవారం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాల్లో మంగళవారం ఉక్కపోతతోపాటు గరిష్టంగా 41 నుంచి 42.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో బుధవారం ఉక్కపోతతోపాటు గరిష్టంగా 40 నుంచి 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది.

డిఎస్‌సికి 93 శాతం హాజరు

ప్రజాశక్తి- అమరావతిబ్యూరో

ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించిన డిఎస్‌సి పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 93 శాతం మంది హాజరయ్యారు. మూడో రోజైన సోమవారం పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఎస్‌సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 95 పరీక్షా కేంద్రాల్లో వ్యాయామ ఉపాధ్యాయ పరీక్ష జరిగిందన్నారు. దరఖాస్తు చేసిన 17,888 మంది అభ్యర్థులకు 16,889 (94 శాతం) మంది హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు 28 పరీక్ష కేంద్రాల్లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ పరీక్షకు 18,276 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 16,780 (92 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు.

'మానవత' బోటు స్వాధీనం

- గ్రెటా థన్‌బెర్గ్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్న ఇజ్రాయిల్
- ఐరాస ఆందోళన

7

ముంబయిలో ఘోరం

- కిక్కిరిసిన రైలు నుంచి జారిపడి నలుగురు మృతి
- మరో తొమ్మిది మందికి గాయాలు

5

రేపు కౌలు రైతుల సమస్యలపై చలో కమిషనరేట్

ప్రజాశక్తి-గుంటూరు :కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 11న ఛలో వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు తెలిపారు. గుంటూరులోని పిఎల్‌రావు భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నదాతా సుఖీభవ కింద ప్రతి కౌలు రైతుకూ రూ.20 వేలు ఇవ్వాలని, భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కౌల్దార్ల రక్షణ చట్టానికి సవరణ చేసి, కౌలు రైతు గుర్తింపు కార్డు కోసం భూ యజమాని సంతకాన్ని తప్పనిసరి చేసిన ఫలితంగా కౌలు రైతుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలోకి పడినట్లు అయ్యిందన్నారు. ఆ చట్ట సవరణను వ్యతిరేకించిన అప్పటి ప్రతిపక్ష టిడిపి.. తాము అధికారంలోకి వస్తే నూతన చట్టాన్ని తెస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ టిడిపి కూటమి అధికారం చేపట్టి ఏడాది అవుతున్నా పాత చట్టానే కొనసాగిస్తోందన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడంతో బ్యాంకు రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పంట నష్టపరిహాలూ కౌలు రైతులకు దక్కట్లేదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 70 శాతంపైగా భూమిని సాగు చేస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి మద్దతూ దక్కట్లేదన్నారు. సీజన్ ప్రారంభమవుతున్నా ఇంత వరకూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త కౌలు చట్టం చేయలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చలో వ్యవసాయ కమిషనరేట్ కార్యక్రమంలో కౌలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి రామకృష్ణ, సహాయ కార్యదర్శి పాశం రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో స్వల్ప భూప్రకంపనలు

ప్రజాశక్తి-అద్దంకి (బాపట్ల జిల్లా)

అద్దంకి పరిసర ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి స్వల్ప భూకంపం సంభవించింది. 12 గంటల 47 నిమిషాల సమయంలో దాదాపు నాలుగు సెకండ్ల పాటు భూమి కంపించడంతో బహుళ అంతస్తులలో వంట పాత్రలు వంటివి కిందపడిపోయాయి. దీంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. గత ఏడాది కాలంలో రెండు సార్లు భూకంపాలు సంభవించాయి. చీమకుర్తి క్వారీల సమీపం నుండి ఈ స్వల్ప భూకంపం వచ్చిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ముండ్లమూరులో ఏడోసారి..

ముండ్లమూరు: ఆదివారం అర్ధ రాత్రి 12 గంటలకు ముండ్లమూరు మండలంలోని వేముల, కేల్లంపల్లి, ఉలగల్లు, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు, పోలవరం, శంకరాపురం, సింగనపాలెం గ్రామాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. గత ఐదు, ఆరు సంవత్సరాల కాలంలో ఏడు సార్లు భూ ప్రకంపనలు రావడంతో మండల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

పని గంటలు పెంపును ఉపసంహరించాలి : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పని గంటల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఎం చంద్రబాబు నాయుడుకు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సోమవారం లేఖ రాశారు. లేబర్ కోడ్స్‌ను, దాని అనుబంధ రూల్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. గత 11 ఏళ్లుగా కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కార్మికుల హక్కులను ఉల్లంఘించే చర్యలకు పాల్పడుతోందని, ఇప్పుడు ఆ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధమవడం విచారకరమని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి తిలోదకాలిస్తూ ఎపిలో పని గంటలు పెంచుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళల రాత్రి షిఫ్ట్ నియమాలను సడలించారని, ఆధునిక శాస్త్ర సాంకేతికత దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో పని గంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దుర్మార్గమని తెలిపారు. ధరలు పెరగడంతో కార్మికులకు కనీస వేతనాలు పెంచేందుకు సుముఖత చూపకుండా, కేవలం పని గంటలు పెంచడం పాలకుల కార్మిక వ్యతిరేక ధోరణిని బహిర్గతం చేస్తోందన్నారు.

ప్రజా చర్చలో బాధ్యతతో వ్యవహరించాలి

- ఎపి, టిజి ఎంఎస్ఒ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజా చర్చలో బాధ్యతతో, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలని మీడియా వేదికలను ఎపి అండ్ టిజి ఎంఎస్ఒ ఫెడరేషన్ కోరింది. సాక్షి టెలివిజన్ వేదికగా అమరావతి మహిళలపై ఇటీవల సీనియర్ జర్నలిస్టు కృష్ణంరాజు, సాక్షి ఛానెల్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి కృష్ణ మోహన్‌రావు, కె శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సాక్షి ఛానెల్ ప్రసారాలను తమ నెట్‌వర్క్‌లలో నిలిపేస్తున్నట్లు పరోక్షంగా వెల్లడించారు.

విజయవంతంగా ఆందోళనలు

- ఎపిడబ్ల్యూజెఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కార్మిక చట్టాల రద్దులో భాగంగా వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతనాల చెల్లింపు చట్టం 1958లను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు విజయవంతమయ్యాయని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

విద్యార్థిని హత్య కేసు నిందితులను శిక్షించాలి

- సిపిఎం నిరసన

అనంతపురం టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుతున్న గిరిజన విద్యార్థిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని టవర్‌క్లాక్ సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై సిపిఎం నాయకులు, కార్యకర్తలు బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం అనంతపురం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ... పోలీసులు విచారించకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే విద్యార్థిని హత్యకు గురైందన్నారు. నిందితులను శిక్షించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులను పట్టుకుని శిక్షిస్తామని సిఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఎస్‌పి కార్యాలయం ఎదుట వైసిపి నిరసన

విద్యార్థిని కుటుంబ సభ్యులతో కలిసి అనంతపురం ఎస్‌పి కార్యాలయం ఎదుట వైసిపి నాయకులు ఆందోళన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎస్‌పి కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన తెలిపారు. అనంతపురం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. మృతురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పోలీసుల స్పందన లేదు : అరుణ, తన్మయి తల్లి

తమ కూతురు కనిపించడం లేదని ఈ నెల నాల్గవ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఆ రోజు నుంచి అనంతపురం పాతూరు స్టేషన్‌కు ప్రతి రోజూ తాము వెళ్తున్నామని తన్మయి తల్లి అరుణ తెలిపారు. అయినా పోలీసులు కేసుపై దృష్టి పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమానంతో నిందితుడి పేరు, ఫోన్ నంబరు ఇచ్చినా పట్టించుకోలేదని తెలిపారు. తన కూతురును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఆ రోజే మిస్సింగ్ కేసు నమోదు చేశాం : సిఐ

మూడవ తేదీన అమ్మాయి మిస్సింగ్ అయ్యిందని, నాల్గవ తేదీన ఆమె తల్లిదండ్రులు వచ్చి ఫిర్యాదు చేయగా అదే రోజే కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. అనుమానితులను విచారించామన్నారు. అయినా అచూకీ లభించలేదని తెలిపారు. కేసుకు సంబంధించిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు.

కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న కేంద్ర కార్మిక సంఘాలు

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయండి

- తొలగించిన కార్మికులకు విధుల్లోకి తీసుకోవాలి
- కార్మిక సంఘాల నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖ ఉక్కు పరిశ్రమలో అన్యాయంగా తొలగించిన 5,400 కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, ప్రయివేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. ప్లాంట్‌కు స్వంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరామమ్మ, ఐఎఫ్‌టియు నాయకులు అప్పలసూరి, ఎఐఎఫ్‌టియు నాయకులు అప్పలరాజు మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేసి దోపిడీదారులకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట, ఆదోని డివిజన్ కేంద్రంలో రాస్తారోకో చేశారు. నంద్యాల గాంధీచౌక్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఉమ్మడి కడప, నెల్లూరులో ఆందోళన చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి ఆర్‌డిఒ దాసిరాజుకు వినతిపత్రం అందజేశారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శ్యామలా సెంటర్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని గడియారస్తంభం సెంటర్‌లో, రామచంద్రపురంలో ధర్నాలు జరిగాయి. తొలగించిన కార్మికులను చేర్చుకోవాలని, ప్రయివేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని నినదించారు.

మాన్యువల్ పద్ధతిలో బదిలీలు చేపట్టాలి

కృష్ణా జిల్లా కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద నిరాహార దీక్షలో కూర్చున్న ఉపాధ్యాయులు

- డిఇఒ, కలెక్టరేట్ల వద్ద ఉపాధ్యాయుల నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉపాధ్యాయుల బదిలీల్లో సెకండరీ గ్రేడ్ బదిలీలను ఆన్‌లైన్‌లో కాకుండా, మాన్యువల్ పద్ధతిలో జరపాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా డిఇఒ కార్యాలయాల ఎదుట, కలెక్టరేట్ల వద్ద ఉపాధ్యాయులు నిరాహార దీక్షలు చేపట్టారు. బదిలీలు ప్రత్యక్ష పద్ధతిలో జరపాలని నినాదాలు చేశారు. మూడు రోజులుగా ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఉద్యోగి వ్యతిరేక ప్రభుత్వంగా మారొద్దని హితవు పలికారు. కృష్ణా జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరావు మాట్లాడుతూ.. వెబ్ కౌన్సిలింగ్ రద్దు చేయకపోతే మరో బిఆర్‌టిఎస్ రోడ్ ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. 1998, 2017లో కూడా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుంటే యుటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేశామని, దీంతో దిగొచ్చిన ప్రభుత్వం మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించిందని, అప్పుడు కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తు చేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. చిత్తూరు ఎన్‌జిఒ హోంలో ఉపాధ్యాయులు దీక్ష చేపట్టారు. విజయనగరం జిల్లా కలెక్టరేట్ వద్ద, నెల్లూరులో విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష నిర్వహించారు.ఉపాధ్యాయుల ఇబ్బందులు పరిగణనలోకి తీసుకోకుండా మానసిక ఒత్తిడికి గురిచేసి బదిలీలకు సంబంధించిన ఆప్షన్స్ పెట్టించడం సరైన విధానం కాదని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. కడప డిఇఒ కార్యాలయం ఎదుట, గుంటూరు కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్‌జిటి ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్‌కు ఒప్పుకునే వరకూ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఉపాధ్యాయులు తెలిపారు.

క్యాంటమ్ వ్యాలీ ప్రత్యేక గుర్తింపు పొందాలి

- సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిలికాన్ వ్యాలీలా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎపి స్టేట్ క్వాంటమ్ మిషన్‌పై సచివాలయంలో ఐటి రంగ నిపుణులతో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఎకో సిస్టం ఏర్పాటుపై అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ నెల 30న క్వాంటమ్ మిషన్‌పై రాజధానిలో వర్కుషాప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యాలీ నిర్మాణం నుంచి ప్రతి అంశంపై అత్యంత శ్రద్ధ తీసుకోవాలని, ఐకానిక్‌గా బిల్డింగ్ నిర్మాణం జరగాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి నిర్మించిన బిల్డింగ్ ఐకానిక్‌గా ఎలా నిలిచిందో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ కూడా ప్రత్యేకంగా నిలవాలని అన్నారు. మిషన్ అజెండాను, కార్యాచరణను అధికారులు ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ మిషన్‌కు ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తే, ఐబిఎం సారథ్యం వహిస్తుందని పేర్కొన్నారు. 2025-27 మొదటి దశగా, 2027-30 రెండో దశగా పూర్తి చేస్తారని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో రూ.4 వేల కోట్లు ఖర్చు కానుందని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ మిషన్‌కు డైరెక్టర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

మహిళలను కించపరచడం హేయమైన చర్య

- మహిళా కమిషన్ ఛైర్మన్ శైలజ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో నివశించే మహిళలను కించపరుస్తూ సాగిన మీడియా విశ్లేషణ హేయమైన చర్యగా రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి శైలజ అభివర్ణించారు. విజయవాడలోని ఒక హోటల్‌లో సోమవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో రాజధాని ప్రాంత మహిళలను అవమానించడమే కాకుండా, అవహేళన చేయడం వారిని మరింత వేదనకు గురి చేసిందన్నారు. ఒక మీడియా ఛానెల్‌లో మహిళల పట్ల సంకుచిత భావాలు వ్యక్తం చేయడమే కాకుండా విద్వేషాలు రెచ్చగొట్టేలా సంభాషణలు సాగడం, ఈ విషయంపై సంస్థ యాజమాన్యం తగిన రీతిలో స్పందించకపోవడం విచారించదగ్గ విషయమన్నారు. ఇటువంటి విశ్లేషకులపై, పాత్రికేయులపై, ఛానెళ్లపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని కోరతామని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు వినతులు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని సుమోటోగా తీసుకున్నామని, న్యాయం తమ పరిధిలో ఉన్నంత వరకూ కృషి చేస్తామన్నారు.

మహిళలను అవమానపరిస్తే మద్దతిస్తారా?

- జగన్‌ను ప్రశ్నించిన వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళలను విమర్శించిన వ్యక్తులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మద్దతు ఇస్తూ రెండు పేజీల ట్వీట్ పెట్టారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొమ్మినేని శ్రీనివాస్, కృష్ణంరాజులు సభ్యత్వం తీసుకోని వైసిపి కార్యకర్తలని, ప్రణాళిక ప్రకారమే రాజధానిపై విషం చిమ్ముతూ మహిళలపై విమర్శలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేని అరెస్టు అయితే రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని జగన్ ట్వీట్ చేయడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో పోలీస్ వ్యవస్థకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, శాంతి భద్రతలకు ఇబ్బంది లేదని పేర్కొన్నారు.

తెనాలి ఘటనపై జ్యుడీషియల్ విచారణ

- ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్
- 20న తెనాలిలో ధర్నాకు సంఘాలు పిలుపు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణరావు, పక్కన నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా తెనాలిలో దళిత, మైనార్టీ యువకులను దారుణంగా కొట్టిన పోలీసుల చర్యలపై జ్యుడీషియల్ విచారణ జరపాలని, సంబంధిత పోలీసులను సస్పెండ్ చేయాలని కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, డిబిఎఫ్, డిబిఎస్‌యు సహా పలు దళిత, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆయా సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పోలీసుల చర్యను నిరసిస్తూ ఈనెల 20 తెనాలిలో ధర్నా నిర్వహించాలని తీర్మానించారు. అప్పటికీ స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, సుప్రీంకోర్టు న్యాయవాది పొత్తూరి సురేష్, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావు, వివిధ దళిత, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. చట్టాన్ని పోలీసులు చేతుల్లోకి తీసుకుంటే తప్పేంటి అని హోం మంత్రి మాట్లాడడం సరికాదన్నారు. హైకోర్టు జడ్జితో జ్యుడీషియల్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నల్లూరి మాధవరావు మాట్లాడుతూ.. పోలీసులు వందల ఏళ్లనాటి ఆటవిక రాజ్యాంగానికి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పొత్తూరి సురేష్ మాట్లాడుతూ.. థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఇటీవల రాష్ట్రంలో కొందరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకున్న ప్రభుత్వం తెనాలి ఘటనను ఎందుకు సమర్ధిస్తున్నారని ప్రశ్నించారు. మాల్యాద్రి మాట్లాడుతూ.. థర్డ్ డిగ్రీ ప్రయోగించకూడదని చట్టాలు చెబుతుంటే పోలీసులు దానిని బహిరంగంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. వారిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు, పాలకులు పోలీసులను సమర్ధించడం దారుణమన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ, ఐలా రాష్ట్ర నాయకులు జి.శాంతకుమార్, ప్రముఖ న్యాయవాది వై.కోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

రాజమహేంద్రవరంలో వామపక్షాల నిరసన

తెనాలిలో దళిత, మైనారిటీ యువకులపై పోలీసుల దాడిని నిరసిస్తూ సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి టి. మధు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా దళితులకు రక్షణ కరువైందన్నారు. దళిత సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి, జంగం సుబ్బారావు ఎస్.విజయ్‌కుమార్, న్యూ డెమొక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురై కంటైనర్ లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - కొత్తపేట (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా)

మృతి చెందిన కంటైనర్ డ్రైవర్ కమల్‌కిశోర్‌సాహు

విద్యుదాఘాతానికి గురై కంటైనర్ లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం పలివెల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కొత్తపేట ఎస్ఐ జి సురేంద్ర తెలిపిన వివరాల మేరకు.. బీహార్ రాష్ట్రానికి చెందిన కమల్ కిశోర్‌సాహు కంటైనర్ (48) డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. బీహార్ నుంచి విజయవాడ వైపు కంటైనర్‌ను తీసుకెళ్తున్నారు. సోమవారం కొత్తపేట మండలం పలివెల గ్రామ సమీపానికి వచ్చేసరికి పార్కింగ్ కోసం పలివెల-కండ్రిగ రోడ్డులో కంటైనర్‌ను నిలిపేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో విద్యుత్ తీగలు కంటైనర్‌ను తాకాయి. దీంతో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ అయ్యి కంటైనర్ నుంచి నిప్పులు చెలరేగాయి. విద్యుదాఘాతానికి కంటైనర్ బ్యాక్ టైర్లు దగ్ధమయ్యాయి. వెంటనే స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి పోలీసులు, ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. విద్యుత్ సరఫరాను నిలిపేసి డ్రైవర్‌ను బయటకు తీశారు. అప్పటికే ఆయన మృతి చెందారు. పలివెల విఆర్‌ఒ కె నరసింహమూర్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డ్రైవర్ సెల్ ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని పోలీసులు తెలిపారు.

సుధాకర్ అంతిమయాత్ర

ముగిసిన సుధాకర్ అంత్యక్రియలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యులు తెంటు సుధాకర్ మృతదేహానికి అంత్యక్రియలు సోమవారం ఆయన స్వగ్రామం ఏలూరు జిల్లా పెదపాడు మండలం సత్యవోలులో జరిగాయి. చత్తీస్‌గఢ్‌లో ఈ నెల ఐదో తేదీన జరిగిన ఎన్‌కౌంటర్లో సుధాకర్ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతదేహాన్ని తమకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కుటుంబ సభ్యులు కోరారు. ఈ మేరకు ప్రభుత్వం అంగీకరించి సుధాకర్ మృతదేహాన్ని ఆదివారం కుటుంబ సభ్యులకు అప్పగించింది. సుధాకర్ అన్నయ్య తెంటు ఆనందరావు ఛత్తీస్‌గఢ్ నుంచి ఆదివారం రాత్రి సుధాకర్ మృతదేహాన్ని సత్యవోలు తీసుకువచ్చారు. ఆయన మృతదేహాన్ని ప్రజల సందర్శనార్థం సోమవారం కొంత సమయం ఉంచారు. అనంతరం పెద్దఎత్తున ర్యాలీగా అంతిమయాత్ర నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు.

మావోయిస్టు నేత ఆర్‌కె సతీమణి శిరీష, మావోయిస్టు సానుభూతిపరులు, కమ్యూనిస్టు నేతలు ఈ అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

టిడిపి కూటమి ఏడాది పాలనలో.. గిరిజన ప్రాంత అభివృద్ధి ఏదీ ?

- జిఒ నెంబర్ 3పై కపట నాటకాలు ఆపాలి
- పోలవరం నిర్వాసితులకు తక్షణం పరిహారం చెల్లించాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం

ప్రజాశక్తి- రంపచోడవరం (అల్లూరి జిల్లా)

టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయినప్పటికీ రంపచోడవరం నియోజకవర్గంలోని గిరిజనులకు చేసిందేమీ లేదని, ముఖ్యంగా ఈ ప్రాంతంలోని పోలవరం నిర్వాసితులకు పరిహారం అందించడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం అన్నారు. సోమవారం ఆయన రంపచోడవరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావులతో కలిసి మాట్లాడారు. ఏజెన్సీలో నేటికీ ఆదివాసీలకు మౌలిక సదుపాయాలు కొరవడ్డాయన్నారు. పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారాన్ని రెండు దఫాలుగా చెల్లిస్తామని, 41.15 కాంటూరులో ఉన్న నిర్వాసితులకు పరిహారం ఇస్తామని చెప్పి గ్రామ సభలతోనే కాలాన్ని నెట్టుకొస్తున్నారన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం నిర్వాసితులకు అన్యాయం చేసిందని ఎన్నికల సభల్లో చెబుతూ, తాము అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని టిడిపి కూటమి నేతలు చెప్పిన మాటలను లోకనాథం గుర్తుచేశారు. గత ప్రభుత్వంలానే చంద్రబాబూ నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. రంపచోడవరం నియోజకవర్గం ప్రత్యేకమైనదని, దాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి గెలిచిన తర్వాత కనీస సదుపాయాలనూ సమకూర్చలేదన్నారు. రంపచోడవరంలో 350 పడకల ఆసుపత్రి నిర్మించాలని, వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివాసీలకు షెడ్యూల్ ప్రాంతంలో శత శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించే జిఒ నెంబర్ 3పై కపట నాటకాలు ఆపాలని డిమాండ్ చేశారు. తక్షణం ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేసి, చర్చించి దానిపై స్పష్టత తీసుకురావాల్సి ఉన్నా ఆ పనిచేయలేదన్నారు. దీంతో, మెగా డిఎస్‌సిలో ఆదివాసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకుని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎ.అశోక్, పల్లపు వెంకట్, మట్ల వాణిశ్రీ పాల్గొన్నారు.

కాలుష్యం నుంచి కొల్లేరును కాపాడాలి: పిసిబి ఛైర్మన్ కృష్ణయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో: కొల్లేరు సరస్సును కాలుష్యం నుంచి కాపాడాలని ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి కృష్ణయ్య తెలిపారు. విజయవాడలోని పిసిబి ప్రధాన కార్యాలయంలో అటవీశాఖ, పంచాయతీ, మున్సిపల్‌శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. కొల్లేరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వ్యర్థాలను సరస్సులో వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థపు నీటిని సరస్సులోకి విడుదల చేయకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. కొల్లేరు పరివాహక ప్రాంతాన్ని మ్యాపింగ్ చేయించడంతోపాటు, అధికారుల బృందాలతో అధ్యయనం చేయించాలని సూచించారు. కొల్లేరులో కలిసే డ్రెయిన్లు గుర్తించి తక్షణమే వాటిని శుద్ధి చేయించాల్సిన అవసరం ఉందన్నారు. కొల్లేరు పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూనే, అందుకు సంబంధించిన మెకానిజంతో కాలుష్య వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు.

విశాఖ మెట్రో కారిడార్ల పరిశీలన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ మెట్రో ప్రాజెక్టులో కాసింత కదలిక కనిపించింది. ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఎఐఐబి) ప్రతినిధులు సోమవారం విశాఖలో ఈ మేరకు మెట్రో అధికారులతో కలిసి పర్యటించారు. వారి వెంట ఎపి మెట్రో రైలు కార్పొరేషన్ ఎండి రామకృష్ణారెడ్డితో పాటు విశాఖ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండి యుజెఎం రావు ఉన్నారు. మొదటి దశలో 46.23 కిలోమీటర్లలో నిర్మించనున్న మూడు కారిడార్లను వారు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా మార్గాల్లో వచ్చే 43 మెట్రో స్టేషన్ స్థలాలను నేరుగా వెళ్లి చూశారు. ఆ స్టేషన్ల ప్రాధాన్యతను ఎఐఐబి బీజింగ్ ప్రతినిధులైన పాస్కాల్ రాయల్, కె సంతోష్ కుమార్‌లకు మెట్రో అధికారులు వివరించారు.

విశాఖ ఎయిర్ పోర్టు నుంచి మెట్రో రైలు ప్రారంభ స్టేషన్ కొమ్మాది కూడలికి వారంతా నేరుగా చేరుకుని చర్చలు జరిపారు. అనంతరం హనుమంతవాక కూడలికి చేరుకుని అక్కడి స్థలాలను పరిశీలించారు. గురుద్వారా కూడలి వద్ద ఆగి అక్కడి నుంచి పాత పోస్టాపీసుకు వెళ్లే కారిడార్‌ను పరిశీలించి వాహనాల రద్దీని గమనించారు. మెట్రో పనుల నిమిత్తం రూ.ఆరు వేల కోట్లను రుణంగాఎఐఐబి ప్రతినిధులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది.

ఏ స్థాయికి ఎదిగినా వ్యక్తిత్వాన్ని కాపాడుకోండి

- ప్రభుత్వ విద్య బలోపేతానికే సంస్కరణలు
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి నారా లోకేష్

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు అందజేస్తున్న మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్, పార్వతీపురం

ఏ స్థాయికి ఎదిగినా వ్యక్తిత్వాన్ని కాపాడుకోండని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రయివేటు రంగానికి మించి తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యారంగంలో తీసుకొచ్చిన సంస్కరణల ద్వారా రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తామన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్స్ అవార్డు ప్రదానోత్సవం సోమవారం పార్వతీపురంలోని రాయల్ కన్వెన్షన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన లోకేష్ ఈ సందర్భంగా మన్యం జిల్లాలో టెన్త్‌లో ప్రతిభ కనబర్చిన 95 మందికి, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన 26 మందికి అవార్డులు అందజేశారు. ఫలితాల్లో హ్యాట్రిక్ సాధించిన మన్యం జిల్లా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మెరుగైన ఫలితాల సాధనకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. క్రమశిక్షణ లేకపోతే జీవితంలో ఏదీ సాధించలేమన్నారు. విద్యార్థుల ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మరువవద్దని, విద్యార్థులంతా బాధ్యత కలిగిన పౌరులుగా మెలగాలని సూచించారు.

నూరు శాతం అక్షరాస్యతకు మిషన్ అ.. ఆ..

లిటరసీ రేటుపై ఇటీవల వచ్చిన నివేదిక చూసి ఆశ్చర్య పోయానని, మన రాష్ట్రం దేశంలో అత్యంత దిగువన ఉందని, రాబోయే నాలుగేళ్లలో నూరు శాతం అక్షరాస్యత లక్ష్యంగా మిషన్ అక్షర ఆంధ్రను ప్రకటించామని లోకేష్ తెలిపారు.

డిఎస్‌సిని అడ్డుకోవాలని 23 కేసులు వేశారు

ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో లోకేష్ మాట్లాడించారు. డిఎస్‌సి పరీక్షకు సమయం ఇస్తే బాగుండేదని హరికీర్తన అనే అభ్యర్థి అనగా, లోకేష్ సమాధానమిస్తూ... డిసెంబర్ నుంచి ఇప్పటివరకు డిఎస్‌సికి ఏడు నెలలు సమయం ఇచ్చామని, డిఎస్‌సి ప్రకటించాక 23 కేసులు వేశారని తెలిపారు. కావాలనే కొంతమంది స్వార్థపరులు అడ్డుకోవాలని చూశారని, నిర్ణీత సిలబస్‌లో ప్రిపేర్ అయ్యేందుకు చాలా సమయం ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, కళాశాల విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్త, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఐటిడిఎ పిఒ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధం !

- 10 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- 22 నుంచి బదిలీలు ?

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన జిఓ నేడో రేపో వెలువడే అవకాశాలున్నట్లు సమాచారం. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుండం పట్ల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఈ నెల 10 నుంచి హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించనుంది. బదిలీల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 చివరి తేదీగా ఉంటుందని, ఈ నెల 22 నుంచి రెగ్యులేషన్ ఆధారంగా బదిలీల ప్రక్రియ ఉంటుందని ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. యూజర్ మాన్యువల్ ప్రకారం బదిలీల్లో పలు అంశాలను ప్రాధాన్యతగా ప్రభుత్వం తీసుకుంటున్నట్లు తెలిసింది. మ్యూచువల్, స్పౌజ్, మెడికల్ గ్రౌండ్స్, వికలాంగత్వం, తల్లిదండ్రులు ఆరోగ్య పరంగా పిల్లలపై ఆధారపడి ఉన్నవారు, ఉద్యోగి వికలాంగత్వం కలిగి ఉండటం, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకంటే ఎక్కువ కాలం విధులు నిర్వహించి ఉండటం, కారుణ్య నియామకాల కింద రిక్రూట్ అయిన మహిళలు (భర్త చనిపోయిన వారు)కు బదిలీల్లో ప్రాధాన్యతగా తీసుకోనున్నట్లు తెలిసింది.

నీటి సంపులో పడి ముగ్గురు చిన్నారులు మృతి

ప్రజాశక్తి- చక్రాయపేట (వైఎస్ఆర్ కడప): వేర్వేరు చోట్ల సంపులో పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందిన విషాదకర సంఘటనలు అన్నమయ్య జిల్లా, వైఎస్ఆర్ కడప జిల్లాలో చోటు చేసుకున్నాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో సోమవారం ఒక చిన్నారి మృతి చెందాడు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఆదివారం రాత్రి ఇద్దరు బాలులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బీహార్ రాష్ట్రం, పాట్నాకు చెందిన సోహాదేవి తన భర్త బోలాసాయి వదిలేయడంతో రెండేళ్ల క్రితం తన కుమారుడు జబీర్ కుమార్ (5)తో బతుకుదెరువు కోసం మదనపల్లెకు వలస వచ్చారు. స్థానిక బాలాజీ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటూ.. ఎస్టేట్ సమీపంలోని డీమార్ట్‌లో పనిచేస్తున్నారు. ప్రతిరోజు తన కుమారున్ని ఇంటి వద్దే వదిలి పనికి వెళ్లేవారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం సమయంలో తోటి పిల్లలతో కలిసి జబీర్ కుమార్ ఆడుకుంటూ స్థానికంగా ఉన్న మసీదు సమీపంలోని నీటి సంపులో పడిపోయాడు. స్థానికులు తల్లికి సమాచారం అందించారు. ఆమె స్థానికుల సాయంతో సంపులోంచి బిడ్డను వెలికితీసి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్ఆర్ కడప జిల్లా చక్రాయపేట మండల పరిధిలోని బాలతిమ్మయ్యగారిపల్లెలో ఆదివారం రాత్రి విషాదం చోటు చేసుకుంది. నీటి సంపులో పడి ఇద్దరు చిన్నారులు రామ (10), లక్ష్మణులు (10) మృతి చెందారు. చిన్నారుల తండ్రి ఏడేళ్ల క్రితం మరణించడంతో మేనమామ కొండయ్య వద్ద ఉంటున్నారు. చక్రాయపేట మండలం బాలతిమ్మయ్యగారిపల్లెలో మామిడి తోటకు కాపలాదారుడిగా కొండయ్య పనిచేస్తు న్నారు. తోటలో ఆడుకుంటూ నీటి సంపులో పడి ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మరణించారు. మృతదేహాలను మేనమామ సొంత గ్రామమైన ఖాజీపేట మండలం నాగసానిపల్లెకు తరలించారు. సామాజిక మాధ్యమాల ద్వారా పోలీసులకు సమాచారం అందడంతో వారి ఆదేశాల మేరకు పోస్టుమార్ట నిమిత్తం మృతదేహాలను తిరిగి వేంపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలిచారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో కడప రిమ్స్‌కు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

పిఎస్ఆర్‌కు బెయిల్ నిరాకరణ

ప్రజాశక్తి-అమరావతి: ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయనే కేసులో బెయిల్ ఇవ్వాలంటూ సీనియర్ ఐపిఎస్ అధికారి, ఎపిపిఎస్‌సి అదనపు కార్యదర్శి పిఎస్ఆర్ ఆంజనేయులు, క్యామ్సన్ మీడియా అధినేత పమిడికాల్వ మధుసూదన్ (ధాత్రి మధు) దాఖలు చేసిన వ్యాజ్యాలను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు జస్టిస్ మండవ కిరణ్మయి సోమవారం తీర్పు చెప్పారు. అనారోగ్య సమస్య ఉన్నందున మెడికల్ బెయిల్ కోసం కింది కోర్టును ఆశ్రయించేందుకు ఆంజనేయులుకు వెసులుబాటు కల్పించారు. ఈ తరహా పిటిషన్ దాఖలు చేస్తే దానిని 2 వారాల్లోగా పరిష్కరించాలని కింది కోర్టును ఆదేశించారు. మూల్యాంకనంలో పిటిషనర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే పోలీసుల వాదనతో హైకోర్టు ఏకీభవించింది.

'కొమ్మినేని' అరెస్టు కక్ష సాధింపే..

- మాజీ సిఎం వైఎస్ జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

70 ఏళ్ల వృద్ధుడైన సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు కక్ష సాధింపేనని మాజీ సిఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అవుతున్నాయని ఆరోపించారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, జర్నలిస్టులను ఏడాది కాలంగా చంద్రబాబు పాలనలో భయకంపితుల్ని చేస్తున్నారన్నారు. చంద్రబాబు మోసాలు, అవినీతి, వైఫల్యాల గురించి ఎవరి స్వరం వినిపించకుండా తీవ్ర అధికార దుర్వినియోగానికి యత్నిస్తున్నారని విమర్శించారు. ఒక డిబేట్ జరిగేటప్పుడు వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? అని ప్రశ్నించారు. కొన్ని టివి ఛానెల్స్‌లో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలా మంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కొమ్మినేని అరెస్టును ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

కొమ్మినేని అరెస్టు దారుణం : సజ్జల, రజిని

కొమ్మినేనిఅరెస్టు దారుణమని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సాక్షి టివి డిబేట్‌లో జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను తప్పుగా ఆపాదించారని, ఒక పథకం ప్రకారం ఆర్గనైజ్‌డ్ ఆందోళనలు చేయిస్తున్నారన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఈ వివాదమన్నారు. తన వ్యాఖ్యల పట్ల కృష్ణంరాజు క్షమాపణలు చెప్పారని, సాక్షి టివి, వైసిపి ఈ వ్యాఖ్యలను ఖండించింద న్నారు. ఇదే అంశంపై మాజీ మంత్రి విడదల రజిని కూడా స్పందించారు.

విలువలతో కూడిన జర్నలిజంపై చర్చ జరగాలి : ఆలపాటి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విలువలతో కూడిన జర్నలిజంపై దేశ వ్యాప్తంగా చర్చ జరగాలని సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ పేర్కొన్నారు. మీడియాలో నైతిక విలువలు చాలా ముఖ్యమని, ఎవరికి వారు విలువలను పాటిస్తే సమస్యలు రావన్నారు. సాక్షి ఛానెల్‌లో యాంకర్‌గా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు నేపథ్యంలో సోమవారం విజయవాడలోని ఆయన ఛాంబర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. విలువలతో కూడిన జర్నలిజంపై చర్చకు ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ ఉత్ప్రేరకంగా వ్యవహరించడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే ఇలాంటి ఆరోగ్యకరమైన చర్చలు అవసరమన్నారు. అమరావతిని దేవతల రాజధానిగా సిఎం చంద్రబాబు అన్న మాటలను విశ్లేషకుడు కృష్ణంరాజు కించపరుస్తూ అమరావతిని వేశ్యల రాజధాని అని మాట్లాడటం సమంజసం కాదన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన వార్తలో ఎక్కడా అమరావతి పేరు లేదన్నారు. ప్రజలకు నిర్భయంగా, నిష్పక్షపాతంగా సమాచారం అందించే మీడియా అవసరమని, ప్రజాహితమే గీటురాయిగా మీడియా వార్తలను అందించాలని సూచించారు. సాక్షి ఛానెల్‌లో అమరావతి గురించి విశ్లేషకుడు మాట్లాడిన మాటలు, యాంకర్‌గా కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా, రాజకీయంగా అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగానూ, మహిళల వ్యక్తిత్వ హననం జరిగే విధంగానూ ఉందని అన్నారు. తక్షణమే వివాదాస్పదమైన చర్చకు సంబంధించిన కంటెంట్‌ను డిలీట్ చేసి, వెబ్‌సైట్ నుంచి తొలగించినట్లు ఆ సంస్థ బహిరంగ ప్రకటన ఇవ్వాలని ఆలపాటి సూచించారు.

బాలికపై అత్యాచారం కేసులో ఆరుగురు అరెస్టు

- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌పి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్: సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో బాలికపై జరిగిన అత్యాచారం కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి రత్న, డిఎస్‌పి హేమంత్ కుమార్ వెల్లడించారు. నిందితులు అచ్చంపల్లి వర్ధన్, తలారి మురళి, బడగోర్ల నందవర్ధన్ రాజ్ అలియాస్ నందా, నాగరాజు, బోయ సంజీవ, రాజన్నలను అరెస్టు చేశారు.

వీరంతా వేరువేరుగా వివిధ సమయాల్లో బాలికపై శారీరక దాడులు చేసి అత్యాచారం చేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులు వర్ధన్, గిరి, రాజేష్, అంజి, మురళి, హేమంత్, కార్తీక్‌తో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరికొందరు నిందితులను త్వరలో అరెస్టు చేస్తామని ఎస్‌పి తెలిపారు.

-కొపనాతి వీర్రాజు
కరెంట్ ఎఫైర్స్ ఫ్యాకల్టీ,
పాతూరుగ్రామం, నిజాంపట్నం
మండలం, బాపట్ల జిల్లా, సెల్ :
8106525320

డిఎస్సీ ప్రత్యేకం -ఎస్ఎ/ఎస్‌జిటి

జనరల్ నాలెడ్జ్ : కరెంట్ ఎఫైర్స్

1.ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్-2025 ఏకైక తెలుగు రాష్ట్రాల విజేత జెస్సిరాజ్ జ్ మాత్రపు ఏ విభాగంలో ఈ అవార్డు పొందారు?
(ఎ) కళలు (బి) క్రీడలు (సి) సామాజిక సేవ (డి) శౌర్యం
నోట్ : 2025 సంగనికి గాను 7 విభాగాల్లో 17మందికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్-26 (వీర్ బాల్ దివస్ జయంతి ఈ అవార్డు లను ప్రధానం చేశారు.
2.ఇద్దరు కంటే మించి పిల్లలు ఉంటే ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హులుగా ప్రకటించిన ఈ క్రింది రాష్ట్రప్రభుత్వాన్ని గుర్తించండి?
(ఎ) ఆంధ్రప్రదేశ్ (బి) మధ్యప్రదేశ్
(సి) రాజస్థాన్ (డి) హిమాచల్‌ప్రదేశ్.
3.పురుషుల ఖో-ఖో వరల్డ్ కప్-2025 విజేత ఎవరు?
(ఎ) భారత్ (బి) నేపాల్ (సి) ఇరాన్ (డి) చైనా
4. ఇటీవల ఏ దేశం బాలికల కనీస వివాహ వయస్సును 18 నుంచి 9 సంవత్సరాలకు తగ్గిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టింది?
(ఎ) ఆఫ్ఘనిస్తాన్ (బి) ఇరాన్ (సి) ఇరాక్ (డి) సోమాలియా
5.UNESCO ప్రపంచ పుస్తక రాజధాని- 2025 గుర్తించండి?
(ఎ) స్ట్రాస్‌బర్గ్ (ఫ్రాన్స్) (బి రియో డీ జనీరో (బ్రెజిల్)
(సి) రాబట్ (మొరాకో) (డి) బెర్లిన్ (జర్మనీ)
6. భారతదేశంలో మొదటి స్వదేశీ M=× (మాగ్నేటిక్ రెసోనెన్స్ ఇమేజింగ్) యంత్రం ఎక్కడ ఏర్పాటు చేయబడింది?
(ఎ) ముంబై (బి) ఢిల్లీ (సి) బెంగుళూరు (డి) చెన్నై
7.వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ రిపోర్ట్-2024 ప్రపంచ లింగ సమానత్వ సూచికలో భారత్ స్థానం ఎంత?
(ఎ) 118 (బి) 129 (సి) 127 (డి) 135
8.ఇటీవల కేంద్రప్రభుత్వం దేశంలోని రెండోదైన దివ్యాంగుల జాతీయ క్రీడా కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది?
(ఎ) రాజమండ్రి (బి) విశాఖపట్టణం
(సి) బాపట్ల (డి) నరసాపురం
నోట్ : బడ్జెట్ రూ.200 కోట్లు, మొత్తం కేంద్రమే నిర్వహణ, కృత్రిమ అవయవాలు తయారుచేసే అలిమ్ కోను కూడా అక్కడే ఏర్పాటు
9.దేశంలోని తొలి డార్క్ స్కై పార్క్ (కృత్రిమ కాంతి) కాలుష్యాన్ని నియంత్రించే అడవి)గా గుర్తించబడిన 'పెంచ్ టైగర్ రిజర్వ్' ఏ రాష్ట్రంలో కలదు?
(ఎ) మధ్యప్రదేశ్ (బి) రాజస్థాన్ (సి) మహారాష్ట్ర (డి) గుజరాత్
10.6వ BIMSTEC శిఖరాగ్ర సదస్సు -2025 వేదిక?
(ఎ) బంగ్లాదేశ్ (బి) శ్రీలంక (సి) నేపాల్ (డి) థాయ్‌లాండ్
11.ఇటీవల వార్తల్లో నిలిచిన సాంబోలి, మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం కింద ఏ దేశం ఉంది?
(ఎ) ఇండోనేషియా (బి) జపాన్ (సి) ఇటలీ (డి) పిలిప్పీన్స్
12.ఈ కింది ఏ సంగ కల్లా నక్సలిజాన్ని పూర్తిగా రూపు మాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది?
(ఎ) మార్చి 31, 2026 (బి) 31, 2027
(సి) 31, 2028 (డి) 31, 2029
13. ఇటీవల RBI నూతన డిప్యూటీ రివర్నర్‌గా ఎవరు నియమితులయ్యారు?
(ఎ) నిధి తివారి (బి) స్వామినాథన్ జానకీరామ్
(సి) పూనమ్ గుప్తా (డి) రాజేశ్వరరావు
14. అమెరికా దేశ చరిత్రలో అత్యధికంగా నాలుగు సార్లు అధ్యక్షుడిగా వ్యవహరించిన ఈ క్రింది అధ్యక్షుడిని గుర్తించండి?
(ఎ) జార్జ్ వాషింగ్టన్ (బి) థామస్ జెఫర్సన్
(సి) ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ (డి) జేమ్స్ మాడిసన్
15.అంతర్జాతీయ నేర న్యాయస్థానం నుండి వైదులుగుతున్నాం అని ఇటీవల ఏ దేశం ప్రకటించింది?
(ఎ) ఇజ్రాయిల్ (బి) బెల్జియం (సి) హంగేరి (డి) నెదర్లాండ్స్
16.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2025 థీమ్ ఏమిటి?
(ఎ) My health my right
(బి) Healthy Beginings hopefull futures
(సి) Health for All
(డి) Our Planet, Our Health
17. ఈ క్రింది ఏ రాష్ట్రానికి చెందిన సైతిక శిల్పి సుదర్శన్ పట్నాయక్ డారింగ్టన్ శాండ్ ఆర్ట్ మాస్టర్ అవార్డ్ -2025ను గెలుచుకున్నారు?
(ఎ) గుజరాత్ (బి) మహారాష్ట్ర (సి) కర్నాటక (డి)ఒడిశా
18.UNESCO (యునెస్కో) గుర్తించిన భారత్‌లోని తాలి వారసత్వ నగరం ఏది?
(ఎ) తిరుపతి (బి) మధురై (సి) అహ్మదాబాద్ (డి) ఉదయ్
19.ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏ దేశ పర్యటనకు వెళ్లారు?
(ఎ) ఉగాండా (బి) రువాండా (సి) జర్మనీ (డి) స్లోవేకియా
20.72వ మిస్ వరల్డ్ పోటీ-2025 వేదిక?
(ఎ) శ్రీలంక (బి) ఫ్రాన్స్ (సి) భారతదేశం (డి) ఆస్ట్రేలియా
21.క్రికెట్ క్రీడను ఈ క్రింది ఏ సమ్మర్ ఒలింపిక్స్‌లో ప్రవేశపెట్టనున్నారు?
(ఎ) 2028 (బి) 2032 (సి) 2036 (డి) 2040
22. ప్రపంచ బాక్సింగ్ కప్‌లో స్వర్ణం గెలిచిన తొలి భారతీయుడుగా హితేశ్‌గులియా ఇటీవల రికార్డు సృష్టించాడు. అయితే ఎన్ని కేజీల విభాగంలో ఈ రికార్డు సృష్టించాడు?
(ఎ) 65 (బి) 70 (సి) 47 (డి) 64
23. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) పరిమితి ఎంతకు పెరిగింది?
(ఎ) 2 లక్షలు (బి) 3 లక్షలు (సి) 5 లక్షలు (డి) 7 లక్షలు
24.7వ ఖేలో ఇండియా గేమ్స్ యూత్‌గేమ్స్ 2025 మే 4-15 వరకు ఎక్కడ జరిగాయి?
(ఎ) మధ్యప్రదేశ్ (బి) బీహార్
(సి) ఉత్తరాంచల్ (డి) మేఘాలయ
25. శ్రీలంక దేశ అత్యున్నత పౌర పురస్కారం 'శ్రీలంక విభూషణ'ను ఇటీవల ఎవరికి ప్రధానం చేశారు?
(ఎ) ద్రౌపది ముర్ము (బి) రాహుల్‌గాంధీ
(సి) సచిన్ (డి) నరేంద్రమోదీ
26.వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్- 2024 నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధిక కాలుష్య పూరిత దేశాలుగా నిలిచిన మొదటి మూడు దేశాలు ఏవి?
(ఎ) చాద్, పాకిస్తాన్, బంగ్లాదేశ్
(బి) చాద్, బంగ్లాదేశ్, పాకిస్తాన్
(సి) చాద్, బంగ్లాదేశ్, భారత్
(డి)చాద్, బంగ్లాదేశ్, సోమాలియా
27.బాంగోసాగర్-2025 నావికాదళ విన్యాసాలు ఏ రెండు దేశాల మధ్య నిర్వహించబడ్డాయి?
(ఎ) భారత్-శ్రీలంక (బి) శ్రీలంక-బంగ్లా
(సి) భారత్-బంగ్లాదేశ్(డి) భారత్-నేపాల్
28. ఇటీవల తొలగించబడిన 'యూన్ సుక్ యోల్' ఏ దేశ అధ్యక్షుడు?
(ఎ) థాయ్‌లాండ్ (బి) మయన్మార్
(సి)దక్షిణ కొరియా (డి) హైతి
29. ఈ క్రింది ఏ వేదికగా టైగర్ ట్రయింప్ -2025 విన్యాసాలు భారత్ - అమెరికా దేశాల మధ్య జరగ్గా వేదిక ఏది?
(ఎ) అమెరికా (బి) విశాఖపట్టణం (సి) రాజమండ్రి (డి) చెన్నై
30.ప్రపంచ సంతోషకర సూచీ-2025 భారత్ ర్యాంక్ ఎంత?
(ఎ) 126 (బి) 133 (సి) 118 (డి) 111
31.కెనడా నూతన ప్రధానమంత్రిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
(ఎ) జస్టిస్ ట్రూడో (బి) మార్క్ కార్నీ
(సి) మార్క్ రుట్టే (డి) గాబ్రియెల్
32.ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన 'వందన కటారియా' ఏ ఆటకు చెందిన క్రీడాకారిణి?
(ఎ) క్రికెట్ (బి)చెస్ (సి) బాక్సింగ్ (డి) హాకీ
33.రాఫెల్ యుద్ధ విమానాలను భారత్ ఏ దేశం నుంచి దిగుమతి చేసుకుంది?
(ఎ) రష్యా (బి) పిలిఫ్పీన్స్ (సి)అమెరికా (డి) ఫ్రాన్స్
34.ఐక్యరాజ్య సమితి శాంతిస్థాపన కమిషన్‌కు 2025-26 కాలానికి మళ్లీ తిరిగి ఎన్నికైన ఈ క్రింది దేశాన్ని గుర్తించాలి?
(ఎ) పాకిస్తాన్ (బి) భారత్ (సి) బంగ్లాదేశ్ (డి) నేపాల్
35.ఉత్తర భారత దేశంలో మొదటి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
(ఎ) రాజస్థాన్ (బి) ఉత్తరాఖండ్
(సి) హిమాచల్‌ప్రదేశ్ (డి) ఉత్తరప్రదేశ్
36. గణిత నోబెల్ అబెల్ ప్రైజ్ - 2025 విజేత ఎవరు?
(ఎ) మసాటోకాండా (బి షిర్లే బోబ్‌వే
(సి) మసాకా కాశీవారా (డి) మిచెల్ తలాగ్రాండ్ (ఫ్రాన్స్)
37.మయన్మార్ భూకంప బాధితుల కోసం భారత్ ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్య పేరు?
(ఎ) ఆపరేషన్ సహాయ్ (బి) ఆపరేషన్ ధర్మ (సి) ఆపరేషన్ బ్రహ్మ (డి) ఆపరేషన్ సంకల్ప్
38.ప్రపంచంలోనే పాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో ప్రథమస్థానంలో ఉన్న దేశం?
(ఎ) నెదర్లాండ్స్ (బి) చైనా (సి) భారత్ (డి) నేపాల్
39.దేశంలో బాల్య వివాహాలను అరికట్టడానికి, బాల్య వివాహాలతో సంబంధం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవటానికి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్ప్‌లైన్ నంబరు ఎంత?
(ఎ) 112 (బి) 1096 (సి) 1098 (డి) 1089
40. ఆసియా మహిళల కబడ్డీ చాంపియన్‌షిప్ -2025 విజేత ఎవరు?
(ఎ) భారత్ (బి) ఇరాన్ (సి)నేపాల్ (డి) దక్షిణికొరియా

ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్-2025

క్రగస	విభాగం	విజేత	రన్నర్	విజయం తేదా
1.	మెన్‌సింగిల్స్ టైటిల్	కార్లోస్ అల్కరాస్ (స్పెయిన్)	యానిక్ సిన్నర్ (ఇటలీ)	4-6, 6-7, 6-4,7-6
2.	ఉమెన్ సింగిల్స్ టైటిల్	కొకోగాఫ్ (యుఎస్ఎ)	అరీనా సబాలెంక (జలారస్)	6-7, 6-2, 6-4
3.	మెన్ డబుల్స్ టైటిల్	మార్సెల్ గ్రానోల్లెర్స్ (స్పెయిన్)	జోసాలిస్‌బరీనీల్ (అర్జెంటీనా), స్కూప్స్కీ	6-0, 6-7, 7-5
4.	ఉమెన్ డబుల్స్‌టైటిల్	సారా ఎర్రానీ, జాస్మిన్ పావోలిని (ఇటలీ)	అన్నాడానిలినా (కజికిస్తాన్) అలెగ్జాంద్రా క్రూనిక్ (సెర్బియా)	6-4, 2-6, 6-1
5.	మిక్సిడ్ డబుల్స్‌టైటిల్	సారా ఎర్రానీ ఆంద్రియావావా, సోరి (ఇటలీ)	టేలర్ టౌన్సెండ్, ఇవాన్ కింగ్ (యుఎస్ఎ)	6-4, 6-2

నోట్ : కార్లోస్ అల్కరాస్‌కు ఇది రెండో ఫ్రెంచి టైటిల్ (2024-2025). మొత్తంగా అల్కరాస్‌కు ఐదోగ్రాండ్‌చాంఫ్ టైటిల్. 2023-24 వింబుల్డన్, 2022 యుఎస్ ఓపెన్. ప్రైజ్ మనీగా రూ.24.91 కోట్లు, రన్నర్‌కు రూ.12.45 కోట్లు. కొకోగాఫ్‌కు మొదటి ఫ్రెంచి ఓపెన్ టైటిల్. ఆమె తన కెరీర్‌లో ఇప్పటివరకూ రెండు గ్రాండ్‌ఛాంఫ్ టైటిళ్లను సాధించారు. ఫ్రెంచ్ ఓపెన్ 2025, యూఎస్ ఓపెన్ 2023.

జవాబులు

(1) బి (2) సి (3) ఎ (4) సి (5) బి (6) బి (7) బి (8) బి (9) సి (10) బి
(11) సి (12) ఎ (13) సి (14) సి (15)సి (16) పి (17) డి (18) సి
(19) డి (20) సి (21) బి (22) బి (23) సి (24) బి (25) డి (26) బి
(27) సి (28) సి (29) బి (30) సి (31) బి (32) డి (33) డి (34) బి
(35) సి (36) సి (37) సి (38) బి (39) సి (40) ఎ

సంపాదకీయం

ప్రజాస్వామ్యానికి ప్రమాదం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పదకొండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అట్టహాసపు సంబరాలు, ప్రచారార్భాటం సాగిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జమ్మూకాశ్మీర్ రియాసిలో చినాబ్ రైల్వే వంతెనను ప్రారంభిస్తూ దేశ అభివృద్ధికి ప్రతీకగా జాతీయ జెండా పట్టుకొని మరీ వక్కాణించారు. బిజెపి శ్రేణులు ఊరూ వాడా వికసిత భారత్ పొలి కేకలు లంకించుకున్నాయి. బిజెపి 2014లో అధికారపీఠమెక్కగా ఈ పదకొండేళ్లల్లో దేశ సగటు మనిషి బతుకు ఎంత మెరుగ్గా ఉందనే ప్రశ్న తలెత్తుతుంది. మోడీ పాలనలోకొచ్చినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదవ స్థానంలో ఉండగా మూడవ స్థానానికి చేరేందుకు దూసుకెళుతున్నామంటోంది బిజెపి. వాస్తవంగా ఆ పరిస్థితి ఉందా? వార్షిక వృద్ధి రేటు కొన్నేళ్లపాటు పది శాతం ఉండాలి. గతేడాది 6.5 శాతం కూడా లేదు. ఇంకా తక్కువేనని రేటింగ్ సంస్థలు చెబుతున్నాయి. కోవిడ్ అనంతరం పుంజుకోవాల్సిన వృద్ధి అప్పటికంటే దిగజారింది. అలాంటప్పుడు మూడవ ఆర్థిక వ్యవస్థ ఎలా సాధ్యం? జనాభాలో చైనాను భారత్ దాటిపోయింది. ప్రపంచబ్యాంక్ తన పేదరిక కొలమానాలను సర్దుబాటు చేసుకున్నాక కూడా మన దేశంలో 40 కోట్ల మంది పేద, మధ్యస్త ఆదాయం కలిగిన వారున్నారని అంచనా వేసింది. ఇప్పటికీ ప్రభుత్వం 80 కోట్ల మందికి ఆహార భద్రతా చట్టం కింద సబ్సిడీపై ఆహార ధాన్యాలు అందిస్తోంది. అయినా ఆకలి సూచిలో మన దేశం చిట్టచివరన కునారిల్లుతోంది. ప్రజల తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు మెరుగు కాకుండా నిజమైన వికసిత భారత్ అసాధ్యం.

మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను భుజానికెత్తుకున్న ఫలితంగా ఆర్థిక అసమానతలు ఆందోళనకర స్థాయికి చేరాయని ఈ కాలంలో శతకోటీశ్వరుల సంఖ్య, వారి చేతుల్లో పోగుపడిన సంపదే తెలుపుతుంది. 2022-23 ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం దేశంలో ఒక శాతం సంపన్నుల వద్ద 22.6 శాతం ఆదాయాలు, 40.1 శాతం జాతి సంపద కేంద్రీకృతమైంది. ఫోర్బ్స్ జాబితాలో 2014 నాటికి భారతీయ శతకోటీశ్వర్లు వంద మంది ఉంటే, 2024 నాటికి ఆ సంఖ్య 200కి చేరుకుంది. ప్రపంచంలోనే తీవ్ర ఆర్థిక అసమానతలు కలిగిన దేశంగా మోడీ జమానాలో ఖ్యాతికెక్కింది! కార్పొరేట్ల దోపిడీకి ప్రభుత్వం అన్ని విధాలా పని చేస్తున్నందునే వారి సంపద పోగుబడుతోంది. కార్మిక చట్టాల రద్దు, దొడ్డిదారిన నల్ల వ్యవసాయ చట్టాలు, భూములు, అటవీ, సహజవనరుల ధారాదత్తం, బ్యాంకు రుణాల రద్దు, పన్ను రాయితీలు, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు దోచిపెడతాయి. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి తదితరాలు ప్రజలపై మోడీ ప్రభుత్వం సాగించిన దుర్మార్గపు దాడులు. నిత్యావసరాలు సహా అన్నింటి ధరలూ పెరిగాయి. పారిశ్రామిక, తయారీ రంగాలు కుదేలయ్యాయి. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. నిరుద్యోగం కొత్త రికార్డులు బద్దలు కొడుతోంది. వ్యవసాయ సంక్షోభానికి సంకేతం లక్ష మంది రైతుల, వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు. ఇదీ బిజెపి పాలన సాధించిన ఘనత!

ఈ కాలంలో హిందూ మతోన్మాద చర్యలకు కొదవే లేదు. జమ్మూకాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370 ఆర్టికల్ రద్దు, సిఎఎ, బిజెపి రాష్ట్రాల్లో ఏకరూప పౌరస్మృతి, అయోధ్యలో రామాలయ నిర్మాణం, గోరక్షణ పేరిట మూకదాడులు, మసీదుల కింద ఆలయల అన్వేషణకు సర్వేలు, మత క్రతువుల పేరిట అల్లర్లు... చెప్పుకుంటూ పోతే సంఘ్ పరివార్ ఆధ్వర్యంలో బిజెపి మద్దతుతో ముస్లిం మైనార్టీలు, క్రైస్తవుల లక్ష్యంగానే ఇవన్నీ సాగాయి. తెగల మధ్య ఘర్షణలతో మణిపూర్ రగులుతూనే ఉంది. సనాతనధర్మం పేరిట దళితులు, ఆదివాసీలు, మహిళలు, ఇతర అణగారిన తరగతులపై దాడులు ఉండనే ఉన్నాయి. రాష్ట్రాల హక్కులను హరించే, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే కుట్రలు, ప్రణాళికా సంఘం రద్దు, ఎన్నికైన ప్రభుత్వాలపై గవర్నర్ల వేధింపులు నిత్యం చూస్తున్నాం. ప్రతిపక్షాలపై సిబిఐ, ఇడి ప్రయోగం, అక్రమ కేసులు, అరెస్టులకు హద్దుపద్దు లేదు. న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమిషన్‌లను బలహీనపర్చే చర్యలు, చివరికి పార్లమెంట్‌ను సైతం హైజాక్ చేస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా పరిణమించాయి. బిజెపి పాలనలో రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, పునాదులపై ఉద్దేశపూర్వక దాడి ఎక్కుపెట్టబడింది. దేశంలో నయా ఫాసిస్టు ధోరణులు వ్యక్తమవుతున్నాయి. లౌకిక, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు అప్రమత్తం కావాల్సిన సమయం.

మహనీయుల మాట

సాంస్కృతిక రంగంపై పెట్టుబడిదారీ గుత్తాధిపత్యాన్ని బద్దలుగొట్టడానికి కార్మిక వర్గం ప్రజా పోరాటం నడపాలి. మేధావుల్లో అత్యుత్తములు, నిజాయితీపరులను తమ వైపు ఆకర్షించి ఇతరులను తటస్థంగా వుంచేందుకు జరగాల్సిన పోరాటం అది.

- రాల్ఫ్ ఫాక్స్,

రచయిత, పాత్రికేయుడు, కార్మిక వర్గానికి మార్క్సిజం పాఠాలు బోధించిన గురువు.

పెట్టుబడిదారీ వ్యవస్థ-కొనసాగుతున్న అభూత కల్పనలు



ప్రభాత్ పట్నాయక్

ఆర్థికవేత్తలు పెట్టుబడిదారీ వ్యవస్థ గురించి అభూత కల్పనలు చాలానే అల్లారు. అటువంటి కల్పనలలో డేవిడ్ రికార్డో అల్లినది రెండు శతాబ్దాలకు పైనే కొనసాగింది. యంత్రాలను ప్రవేశ పెట్టడాన్ని మొదట్లో చాలా ఉత్సాహంగా ఆహ్వానించినవాడు రికార్డో. అతని కాలంలో కార్మిక సంఘాలు...యంత్రాల ప్రవేశం వల్ల నిరుద్యోగం పెరుగుతుందని చేసిన వాదనలన్నింటినీ అతడు తోసిపుచ్చాడు. "ఆర్థిక సూత్రాలు" అన్న అతడి గ్రంథం మూడవ ప్రచురణలో మాత్రం ఒక అధ్యాయాన్ని ప్రత్యేకంగా యంత్రాల గురించి అదనంగా చేర్చాడు. అందులో యంత్రాల ప్రవేశం వల్ల నిరుద్యోగం పెరుగుతుందని రికార్డో అంగీకరించాడు. ఐతే, అది తాత్కాలికమేనని, యంత్రాల వల్ల లాభాల రేటు పెరుగుతుంది కనుక సంపద పోగు పడడానికి, వృద్ధి వేగవంతం కావడానికి అది తోడ్పడుతుందని, దీర్ఘకాలంలో దాని వలన మరిన్ని ఎక్కువ ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని వాదించాడు.

రికార్డో వాదనను కార్ల్‌మార్క్స్ తన "అదనపు విలువ సిద్ధాంతం"లో చాలా నిశితంగా విమర్శించాడు. రికార్డో వాదన పలు కారణాల రీత్యా తప్పు అని స్పష్టం చేశాడు.

మొదటిది: రికార్డో యంత్రాలను ప్రవేశ పెట్టడం అనేది ఏదో ఒకసారి మాత్రమే జరిగే ప్రక్రియగా పరిగణించాడు. కాని పెట్టుబడిదారీ సమాజంలో సాంకేతిక మార్పులు అనేవి నిరంతరం జరిగే ప్రక్రియ. ఒక స్థాయి యంత్రాలకు బదులు మరొక స్థాయి యంత్రాలను తరచూ ప్రవేశ పెడుతూనే వుంటారు. అటువంటి సాంకేతిక పురోగతి ఫలితంగా లాభాల రేటు, సంపద పోగుబడడం అనేది పెరుగుతూనే వుంటుంది. అందుచేత అటువంటి యాంత్రీకరణ ఫలితంగా అందరికీ ఉపాధి కల్పించే పరిస్థితి అంతకంతకూ దూరమైపోతూ వుంటుంది.

రెండవది: సే సూత్రం చెల్లుబాటు అవుతుందని రికార్డో భావించి దాని ప్రాతిపదికన తన వాదనను రూపొందించాడు. ఆ సూత్రం ప్రకారం "స్థూల డిమాండ్‌కు ఏనాడూ కొరత ఉండదు. పెట్టుబడిదారుల వద్ద పోగుబడిన సంపదనంతటినీ మళ్ళీ పెట్టుబడుల రూపంలో పెడతారు గనుక పోగుబడే సంపద పెరిగిన మేరకు పెట్టుబడులూ పెరుగుతూ పోతాయి, దాని వలన అదనపు ఉపాధి అవకాశాలూ పెరుగుతూ పోతాయి. మార్కెట్ పెరుగుదలను అనుసరించి పెట్టుబడులు ఉండవు. ఎందుకంటే సంపదను డబ్బు రూపంలో దాచుకునేందుకు ఎవరూ సిద్ధంగా ఉండరు. అందువలన ఆ సంపద యావత్తూ పెట్టుబడులుగా మార్కెట్ లోకి ప్రవేశిస్తుంది. దాని వలన ఉపాధీ పెరుగుతుంది. డిమాండ్ కూడా పెరుగుతుంది." ఐతే ఈ వాదన అవాస్తవికమేగాక, తార్కికంగా కూడా చెల్లదు.

రికార్డో చిత్రించిన ఈ పెట్టుబడిదారీ రూపం పెట్టుబడిదారీ విధానానికి ప్రమాణంగా నేటికీ ఆమోదించబడుతోంది. మొదట్లో ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా, అంతిమంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అందరికీ సౌభాగ్యాన్ని అందిస్తుంది అని నమ్ముతూంటారు. ఐతే ఇది ఏమాత్రమూ వాస్తవం కాదు. పెట్టుబడిదారీ విధానం ప్రవేశ పెట్టినప్పుడు తలెత్తే ఇబ్బందులను, కష్టాలను తర్వాత కాలంలో లేకుండా చేయగల ఏర్పాటు ఏదీ పెట్టుబడిదారీ విధానంలో లేనే లేదు.

పెట్టుబడి ఎప్పుడూ మార్కెట్ పెరుగుదలను బట్టి ఉంటుంది అన్న వాస్తవాన్ని మనం గుర్తించినప్పుడు యంత్రాల ప్రవేశం కారణంగా కార్మికుల వేతనాల కోసం అంతవరకూ వెచ్చించిన సొమ్ము తగ్గి లాభాలు పెరుగుతాయి. అదే సమయంలో లాభాలు పెరిగే రేటు తగ్గుతుంది. ఎలాగో చూద్దాం. యంత్రాల ప్రవేశం ఫలితంగా వెంటనే నిరుద్యోగం పెరుగుతుంది. శ్రామిక ఉత్పాదకత పెరుగుతుంది కాని వేతనాల ఖర్చు మాత్రం పెరగదు. అందువలన వేతనాలకు చేసే ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయి. కార్మికుల వేతనాలను వారు దాదాపు పూర్తిగా ఖర్చు చేస్తారు. కాని లాభాల్లో ఒక చిన్న భాగాన్ని మాత్రమే యజమానులు ఖర్చు చేస్తారు. అందువలన మొత్తం ఆదాయంతో పోల్చినప్పుడు మొత్తం వినిమయం తగ్గుతుంది. దాని వలన సరుకులు చెల్లుబాటు కాకుండా మిగిలిపోతాయి. అధికోత్పత్తి స్థితి ఏర్పడుతుంది. దాని ఫలితంగా వాస్తవంగా సంపద పోగుబడే రేటు తగ్గిపోతుంది.

యంత్రాలను ప్రవేశ పెట్టడం వలన అంతిమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న రికార్డో వాదనకు భిన్నంగా, వాస్తవానికి ఆ యాంత్రీకరణ ఉపాధి అవకాశాల పెరుగుదలను దెబ్బ తీస్తుంది. ఏదైనా ప్రత్యేక కాలాల్లో కొత్త యంత్రాలను వేటినీ ప్రవేశ పెట్టకుండా పాత స్థాయి యంత్రాలనే కొనసాగించినప్పుడు నిరుద్యోగం తగ్గవచ్చు. కాని అందుకు తొలుత చేపట్టిన యాంత్రీకరణ ఎంతమాత్రమూ కారణం కాదు. యాంత్రీకరణ కారణంగా ఎన్ని ఉద్యోగాలు పోయాయో వాటివరకూ అయినా తిరిగి కల్పించడం అనేది కొంతకాలం దాటిన తర్వాత కూడా జరగదు.

రికార్డో చిత్రించిన ఈ పెట్టుబడిదారీ రూపం పెట్టుబడిదారీ విధానానికి ప్రమాణంగా నేటికీ ఆమోదించబడుతోంది. మొదట్లో ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా, అంతిమంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అందరికీ సౌభాగ్యాన్ని అందిస్తుంది అని నమ్ముతూంటారు. ఐతే ఇది ఏమాత్రమూ వాస్తవం కాదు. పెట్టుబడిదారీ విధానం ప్రవేశపెట్టినప్పుడు తలెత్తే ఇబ్బందులను, కష్టాలను తర్వాత కాలంలో లేకుండా చేయగల ఏర్పాటు ఏదీ పెట్టుబడిదారీ విధానంలో లేనే లేదు.

ఇక్కడ ఒక ప్రశ్న రావొచ్చు. ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానం మొదట ప్రారంభం అయిన పశ్చిమ యూరప్ దేశాలలో ప్రజల జీవన పరిస్థితులు ప్రారంభం నాటికన్నా తర్వాత కాలంలో వాస్తవంగా చాలా మెరుగుపడ్డాయి కదా? ఇదెలా జరిగింది?

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి జరిగిన చారిత్రిక సందర్భాలు రెండు ఉన్నాయి. వాటిని పరిశీలిస్తే ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది. **మొదటిది:** యూరప్ నుంచి చాలా భారీ సంఖ్యలో కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి ఉష్ణ, సమశీతోష్ణ మండలాలకు వలసలు పోయారు. ఈ దేశాలన్నీ వారి ఆక్రమణకు గురయ్యాయి. వారంతా అక్కడే స్థిరపడ్డారు. ఆ తర్వాత కాలంలో యూరప్ నుంచి ఇండియా, చైనా, ఇండోనేషియా, ఇండో-చైనా వంటి దేశాలకు పోయినవారు వాటిని తమ వలసలుగా మార్చుకున్నారు. మొదటి దశలో వలసలు పోయిన ప్రదేశాల్లో భూములను ఆక్రమించుకున్నారు. వాటిని సాగు చేయసాగారు. అప్పుడు యూరప్‌లో ఉండిపోయిన కార్మికుల కనీస వేతనాల స్థాయి పెరిగింది. నిరుద్యోగమూ తగ్గింది. ఆ విధంగా ఈ వలసలు యూరప్‌లో యాంత్రీకరణ దుష్ఫలితాలైన నిరుద్యోగం వంటివి కొనసాగకుండా చేయగలిగాయి.

యూరప్ జనాభాతో పోల్చితే అక్కడి నుండి జరిగిన వలసల స్థాయి చాలా ఎక్కువ. దాదాపు 19వ శతాబ్దం అంతా, మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యే దాకా, యూరప్ నుండి వలసలు పోతూనే వున్నారు. వారు దాదాపు 5 కోట్ల మంది! బ్రిటన్ వంటి దేశంలోనైతే దేశ జనాభా వృద్ధి ఏటేటా ఎంత ఉండేదో, దాదాపు అందులో సగం మేరకు వలసలు ఉండేవి. ఇటువంటి స్థాయిలో వలసలు పోవడం, అది కూడా దీర్ఘకాలం పాటు కొనసాగడం వలన యూరప్ దేశాల్లో కార్మికులకు చాలా డిమాండ్ ఉండేది. ఆ దేశాలు యాంత్రీకరణ కారణంగా ఏర్పడిన నిరుద్యోగాన్నంతటినీ వలసల రూపంలో ఎగుమతి చేసేశాయని చెప్పవచ్చు. ఇది తమ తమ దేశాల హద్దులను దాటిపోయి ఇతర ప్రదేశాలను ఆక్రమించుకోవడం కారణంగా జరిగిన పరిణామమే తప్ప అంతర్గతంగా ఆ యా దేశాల్లోని పెట్టుబడిదారీ వ్యవస్థ పరిష్కరించినది కాదు.

ఇక రెండవ కారణం: తాము జయించి వలసలుగా మార్చుకున్న ఇండియా వంటి దేశాలలో స్థానికంగా ఉన్న పరిశ్రమలను నాశనం చేసి సామ్రాజ్యవాద దేశాలు తమ ఉత్పత్తులను ఆ వలస దేశాల మార్కెట్లలో ప్రవేశ పెట్టడం జరిగింది. అందువలన తమ స్వంత దేశాల్లో యాంత్రీకరణ కారణంగా తలెత్తే నిరుద్యోగాన్ని దేశీయ ఆర్థిక వ్యవస్థ ద్వారా గాక, ఇతర దేశాల్లో మార్కెట్లను ఆక్రమించడం ద్వారా పరిష్కరించుకున్నారు. ఇప్పటికీ మూడవ ప్రపంచ దేశాలలోని భారీ నిరుద్యోగాన్ని తమ స్వంత లాభాలను పెంచుకోడానికి వాడుకుంటూనే వున్నారు.

ఈ విధంగా పశ్చిమ దేశాల్లో యాంత్రీకరణ ఫలితంగా తలెత్తిన నిరుద్యోగాన్ని వలసలకు పోవడం ద్వారా, కొన్ని దేశాలను వలసలుగా మార్చి దోపిడీ చేయడం ద్వారా పరిష్కరించుకున్నారన్న చారిత్రిక కారణాలను పరిశీలించకుండా, ఆ పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థలలో యాంత్రీకరణ పర్యవసానాలను అక్కడి వరకే పరిశీలించడం వలన మనకు తప్పుడు నిర్ధారణలు వస్తాయి. ఆ దేశాల్లో యాంత్రీకరణ ఫలితంగా ఏర్పడిన నిరుద్యోగం తర్వాత కాలంలో అదృశ్యమైపోయినట్లే మన దేశంలో కూడా జరుగుతుందన్న భ్రమ కలుగుతుంది.

ప్రస్తుతం మూడవ ప్రపంచ దేశాలకు చాలా కీలకమైన సమస్య ఇది. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ అను నిత్యమూ సాగించే ప్రచారాన్ని దైవ వాక్కు లాగా స్వీకరిస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాలు పెట్టుబడిదారీ విధానాన్ని ఎటువంటి పరిమితులూ, నియంత్రణలూ లేకుండా అమలు జరిపితే కాలక్రమంలో మన దేశాలు కూడా పశ్చిమ యూరప్ దేశాల మాదిరిగా సంపన్న దేశాలు అయిపోతాయన్నదే ఆ ప్రచారం. పశ్చిమ యూరప్ అనుభవాన్ని ఉదాహరణగా చూపించడం వలన వాస్తవాన్ని సక్రమంగా అర్థం చేసుకోలేని స్థితి ఏర్పడుతోంది.

> **మన దేశంలో తొలి తరం ప్రణాళికావేత్తలు పి.సి.మహలనోబిస్ వంటి వారికి పశ్చిమ యూరప్ అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు పూర్తిగా తెలుసు. అందుకే వారు పెట్టుబడిదారీ విధానాన్ని దాని ఇష్టానికి వదిలి పెట్టలేదు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ నియంత్రణ తప్పనిసరిగా ఉండాలని వారు తలిచారు. అంతేకాక, చిన్న, కుటీర పరిశ్రమలను రక్షించడం ప్రభుత్వ విధానంలో భాగంగా ఉండాలని భావించారు. ఒకపక్క భారీ పరిశ్రమల స్థాపనను మహలనోబిస్ బలంగా సమర్థిస్తూనే, రెండవ పంచవర్ష ప్రణాళిక నాటికి ఆయన ఉపాధి కల్పనకు, వినిమయ వస్తువులు ఎక్కువగా అందుబాటులోకి రావడానికి వీలుగా చిన్న, కుటీర పరిశ్రమల విస్తరణ జరగాలని నిర్దేశించారు.**

మన దేశంలో తొలి తరం ప్రణాళికావేత్తలు పి.సి. మహలనోబిస్ వంటి వారికి పశ్చిమ యూరప్ అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు పూర్తిగా తెలుసు. అందుకే వారు పెట్టుబడిదారీ విధానాన్ని దాని ఇష్టానికి వదిలి పెట్టలేదు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ నియంత్రణ తప్పనిసరిగా ఉండాలని వారు తలిచారు. అంతేకాక, చిన్న, కుటీర పరిశ్రమలను రక్షించడం ప్రభుత్వ విధానంలో భాగంగా ఉండాలని భావించారు. ఒకపక్క భారీ పరిశ్రమల స్థాపనను మహలనోబిస్ బలంగా సమర్థిస్తూనే, రెండవ పంచవర్ష ప్రణాళిక నాటికి ఆయన ఉపాధి కల్పనకు, వినిమయ వస్తువులు ఎక్కువగా అందుబాటులోకి రావడానికి వీలుగా చిన్న, కుటీర పరిశ్రమల విస్తరణ జరగాలని నిర్దేశించారు. చైనాలో కూడా ఇదే కాలంలో ఇదే విధంగా ఆలోచనలు జరిగాయి. వలస విధానం నుండి విముక్తి పొందిన మూడవ ప్రపంచ దేశాలలో ఎక్కువ చోట్ల అమలు జరిగిందిదే.

ప్రస్తుతం దేశంలో ఆర్థిక విధానాల మీద చర్చ దయనీయంగా దిగజారింది. 200 సంవత్సరాల క్రితం పెట్టుబడిదారీ విధానం గురించి ప్రచారం చేసిన అభూత కల్పనలనే నేటికీ వాస్తవం అని భావిస్తూ ప్రచారం చేస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాల్లో, మన దేశంతో సహా, పేదరికం తగ్గిపోయిందంటూ అబద్ధాలను ప్రచారం చేస్తూ అభూత కల్పనలను సమర్థించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ అభూత కల్పనల నుండి ఎంత త్వరగా బైట పడితే దేశానికి అంత మంచిది.

(స్వేచ్ఛానుసరణ)

విశ్లేషణ

అసహ్య వ్యాఖ్యలతో అసలు సమస్య పక్కదోవ

- తె.ర

> **ఈ విధంగా ప్రధాన పార్టీల వివాదాలలో తరచూ కుటుంబాలను, మహిళలను చౌకబారు వ్యాఖ్యలకు గురి చేయడం, నిందారోపణలు గుప్పించటం జరుగుతూనే వుంది. ఫ్యూడల్ లక్షణాలుగల సమాజంలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ మహిళలను టార్గెట్‌గా చేసుకోవడం ఒక ఎత్తుగడ, ఒక దురహంకారం. పురుషాధిక్య సమాజంలో అసమానతలకు, అత్యాచారాలకు గురవుతున్న స్త్రీమూర్తులకు గౌరవప్రదమైన స్థానం కల్పించడం వాటి లక్ష్యం కాదు.**

రాజకీయ అవసరాల కోసం మహిళలను ఒక కవచంగా వాడుకోవటం రాజకీయాల్లో ఒక చౌకబారు ఎత్తుగడ. ప్రధాన పాలక పార్టీలు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఇదే ఎత్తుగడకు పాల్పడుతుంటాయి. అవాంతరాలతో పదేళ్ల ఆలస్యంగా అడుగులేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేశ్యల రాజధానిగా మారిపోయిందని 'సాక్షి' లైవ్ షో లో ప్రచారం కావడం తీవ్ర నిరసనకు దారితీసింది. దీనిపై అనేక ఫిర్యాదులు అందుకున్న పోలీసులు ఆ షో నిర్వాహకుడైన కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేశారు. ఆ వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు అజ్ఞాతంలో ఉన్నారు. రాజధాని మీద రాజకీయ కక్షతో జగన్ ఆదేశాలతోనే ఇలా చేశారని టిడిపి నాయకులు, అనుకూల మీడియా ఆరోపణ చేస్తుంటే రెడ్‌బుక్ జాబితాలో భాగంగా కక్ష కట్టి అరెస్టు చేశారని వైసిపి నాయకులు ఎదురుదాడి చేస్తున్నారు.ఆ ఛానల్‌ని మూసివేయించాలని కొందరు ఎంపీలతో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ నూతన అధ్యక్షురాలు రాయపాటి శైలజ కూడా మాట్లాడారు. వీటన్నిటి మధ్య మరుగున పడిపోతున్నది, అన్యాయానికి గురవుతున్నది మహిళల నిజమైన సమస్యలు మాత్రమే.

ఆంధ్రప్రదేశ్ 12 శాతం సెక్స్ వర్కర్ల సంఖ్యతో రెండవ స్థానంలో ఉందని పి.ఎం.పి.ఎస్.ఇ.ఈ అనే ఒక సంస్థ ఇచ్చిన నివేదిక గతవారం చాలా పత్రికల్లో వచ్చింది. గత పాతిక ముప్పై ఏళ్లలో చాలాసార్లు ఈ నివేదికలు రావడం ప్రజాశక్తితో సహా నివేదించటం జరుగుతున్నది. 2017లో మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యు.ఎన్.వో.డి.సి) మహిళలు వ్యభిచార వృత్తికి నెట్టివేయబడుతున్న రాష్ట్రాల్లో ఎ.పి రెండవ స్థానంలో ఉందని చెప్పింది. 14.73 శాతం ఈ రాష్ట్రానికి చెందిన వారని ఐరాస అప్పుడు చెప్పింది. 2021లో 'నెట్‌వర్క్ ఆన్ వుమెన్ ట్రాఫికింగ్ అండ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేషన్' కూడా అంతకు ముందు ఏడాది కంటే 2019లో 8.7 శాతం సెక్స్ వర్కర్లను అదనంగా గుర్తించినట్టు చెప్పింది. రాష్ట్రంలోని అనేక జిల్లాలు ఈ సవాలును అధికంగా ఎదుర్కొంటున్నాయని ఆర్టీఐ సమాధానంలో కేంద్రం తెలిపింది. ఇప్పటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వం ఉండగా 2023లో రాష్ట్రంలో 30 వేల మందికి పైగా మహిళలు అదృశ్యం అయ్యారని ఆరోపించారు. వలంటీర్లపై ఆ నింద వేయడం తప్పయినా కీలక అంశం ఇదే. అప్పుడు పవన్ మాటలపై వైసిపి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది

మహిళలే రాజకీయ కవచాలా?

ఈ విధంగా ప్రధాన పార్టీల వివాదాలలో తరచూ కుటుంబాలను, మహిళలను చౌకబారు వ్యాఖ్యలకు గురి చేయడం, నిందారోపణలు గుప్పించటం జరుగుతూనే వుంది. ఫ్యూడల్ లక్షణాలుగల సమాజంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ మహిళలను టార్గెట్‌గా చేసుకోవడం ఒక ఎత్తుగడ, ఒక దురహంకారం. పురుషాధిక్య సమాజంలో అసమానతలకు, అత్యాచారాలకు గురవుతున్న స్త్రీమూర్తులకు గౌరవప్రదమైన స్థానం కల్పించడం వాటి లక్ష్యం కాదు. గత శాసన సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణిపై క్షుద్ర వ్యాఖ్యానాలు, ఇటీవల సోషల్ మీడియాలో మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్యపై నీచ వ్యాఖ్యలు తీవ్ర స్పందనలకు కారణమయ్యాయి. కానీ దిగువ స్థాయిలో మాత్రం అటు అత్యాచారాలు ఇటు బూతు దాడులు సాగిపోతూనే ఉన్నాయి. బాధాకరం ఏమంటే ఆ పెద్ద పార్టీలలోని మహిళా నాయకులు కూడా అవతలి వారిపై దాడి చేయడానికి, ఖండించడానికి తప్ప మొత్తం మహిళా సమస్యలు, స్థానం వంటి అంశాలపై మాట్లాడనివ్వరు. పైన చెప్పుకున్న ఈ నివేదికలపై వేరువేరు మహిళా కమిషన్ల చైర్మన్లు నిజంగా దృష్టి సారించారా? కాల్ మనీ రాకెట్ల వంటివి వచ్చినప్పుడు కదలిక చూపించరా? మహిళల ఉపాధి రిజర్వేషన్లు, పనిగంటలు, సమాన వేతనాలు, అత్యాచారాల వంటి అంశాలపై నిరంతర కృషి జరుగుతున్నదా? ఆయా పార్టీలకు సంబంధించిన నేతలు ఆరోపణలకు గురైనప్పుడు వీరు గట్టిగా నిలదీస్తున్నారా? అంటే లేదు. కేవలం వామపక్ష అభ్యుదయ మహిళా సంఘాలు, కార్యకర్తలు మాత్రమే నిరంతరం పట్టుదలతో అన్ని సమస్యలపై ముందుండి పోరాడుతున్నారు. గొంతెత్తి నిలదీస్తున్నారు. దోపిడీ పీడనలను ఎదుర్కోవటానికి ఐద్వా వంటి సంస్థలనే మహిళలు ఆశ్రయిస్తున్నారంటే కారణం అదే. పైగా యాభయ్యవ దశకంలోనే ఇలాంటి దురహంకార పోకడలను ఎదుర్కొని నిలబడిన ధీశాలుల వారసత్వం వారిది.

అరకొర క్షమాపణలా? తప్పు దిద్దుకోరా?

అసభ్య వ్యాఖ్యలు నిస్సందేహంగా ఖండించాల్సిందే. వాటికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాల్సిందే. పైగా విమర్శలు మొదలైన తర్వాత కూడా ఆ చర్చ నిర్వాహకుడు కానీ వ్యాఖ్యానకర్తగాని బేషరతుగా తప్పు ఒప్పుకోలేదు. క్షమాపణలు చెప్పలేదు. ఎవరో వ్యాఖ్యానిస్తే నాకు బాధ్యత ఏంటి అని చర్చ నిర్వాహకుడు అంటే, సంస్థ మాకు బాధ్యత ఏమిటంటోంది. యజమానిగా వైయస్ భారతి రెడ్డి, రాజకీయంగా జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలని టిడిపి కోరుతుంటే మీ ఛానళ్లలో ఇటువంటివి వచ్చినప్పుడు ఏం చేశారని వైసిపి ప్రశ్నిస్తున్నది. జగన్ హయాంలో కూడా పలు ఛానళ్లలో కీలక జర్నలిస్టులపైన మాత్రమే కాక వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో మాట్లాడిన వారిపై కూడా కేసులు, అరెస్టులు నడిచాయి. కనుక సంస్థకు సంబంధం లేదనే వాదన నిలబడేది కాదు. నిజంగా తప్పు అని గుర్తిస్తే ఒప్పుకోవటం దిద్దుకోవడం వారి బాధ్యత అవుతుంది. ఆ విధమైన వాదనతో న్యాయ స్థానాలలో కూడా ముందస్తు రక్షణ పొందే అవకాశం ఉండేది. మరోవైపున వ్యాఖ్యలను ఖండించే పేరుతో మళ్లీ ఇలాంటి భాషనే వాడుతున్న పోటీ సంస్థల చర్చల నిర్వాహకులుగా వచ్చినవారు కూడా మళ్లీ మహిళలను కించపర్చే భాషనే వాడుతున్నారు.

మీడియా స్వేచ్ఛ, మానవ హక్కులు వంటి కోణాలు ఎప్పుడూ ఎవరికైనా వర్తిస్తాయి. అరెస్టు తర్వాత కోర్టులో హాజరుపరిచినప్పుడు న్యాయమూర్తులు ఎలా స్పందిస్తారు అన్నది ఒకటైతే నిబంధనల ప్రకారం వ్యవహరించటం పోలీసులు, ప్రభుత్వాల బాధ్యత. మందులు కూడా తీసుకోనివ్వకుండా పట్టుకు రానవసరం లేదు. గతంలో మీరు ఇలాగే చేశారు అన్నది దానికి సమాధానం కాదు. ఇలాంటి సందర్భంలో ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ఎలా పెడతారు అన్న ప్రశ్న కూడా న్యాయస్థానాల్లోనే సమాధానం దొరుకుతుందని భావించవచ్చు. ఇవన్నీ అసలు సమస్య నుంచి దృష్టి మళ్లించే డైవర్షన్లే.

రాజధాని సమస్యలెక్కడ?

అమరావతిని రాజకీయ ఘర్షణకు, సెంటిమెంటల్ వాదనలకు కేంద్రంగా చేసుకోవడం రాష్ట్రానికి మంచిది కాదు. సరిగ్గా గతవారమే విజయవాడలో సీనియర్ నాయకులు, మేధావులతో రాజధాని నిర్మాణం సంబంధిత సమస్యలపై సమగ్ర చర్చ జరిగింది. అనేక విలువైన సూచనలున్నాయి. విమర్శలు ఉన్నాయి. కానీ వాటిపై కాస్తయినా చర్చ కేంద్రీకరించకుండా ఈ వివాదం చుట్టూనే మీడియా మొత్తం పరిభ్రమిస్తున్నది. అంటే అటు మహిళలకు, ఇటు రాజధాని చర్చకు కూడా అన్యాయం జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితి సృష్టించడంలో ప్రధాన పార్టీలకు తమవైన వ్యూహాలు ఉంటాయి కూడా. ఆ వ్యూహ ప్రతివ్యూహాలను పక్కన పెట్టి వాస్తవాలను అంగీకరించడం, తప్పులను దిద్దుకోవడం, చట్టబద్ధంగా వ్యవహరించటం జరగాలి.

వారిపై చులకనేంటి?

కందుకూరి వీరేశలింగం కాలం నుంచి సంస్కర్తలు... వేశ్య వృత్తి బారిన పడిన వారి సముద్ధరణ కోసం పోరాడుతూనే ఉన్నారు. ఆ వృత్తిని తప్ప వారిని అగౌరవ పరచరాదని చెప్పడానికే గురజాడ మధురవాణిని నాయికగా చేసుకొని కన్యాశుల్కం రచించారు. అనేక రకాల ఈసడించబడిన వారిని మనుషులుగా చెప్పడానికే ఆధునిక కాలంలో సెక్స్ వర్కర్లు అనే మాట పుట్టింది. ఈ నివేదికలో కూడా అదే ఉంది. రకరకాలుగా మాట్లాడే నాయకులకు, జర్నలిస్టులకు కూడా ఈ వాస్తవం దృష్టిలో లేకపోవడం విచారకరం. ఇప్పటికైనా పక్కదోవ పట్టిన చర్చ పట్టాలెక్కించడానికి ప్రయత్నిస్తే మంచిది. పురిటి నీళ్లతోపాటు బిడ్డను కూడా పారేసినట్టు ఏదో చర్చలో ఎవరో చేసిన తప్పువల్ల ఒక తీవ్ర సామాజిక సమస్య పక్కకు పోకూడదు. రెండుగా విడిపోయిన మీడియాలో ఎవరిని ఎవరూ రాజకీయ కక్షలకు గురిచేయటం సరైనది అనిపించుకోదు. అదేవిధంగా ప్రాంతాలను, వర్గాలను, రాష్ట్రాలను మరీ ముఖ్యంగా అసమానతలకు గురైన మహిళలను కించపరిచే పనులు ఎప్పటికీ అనుమతించరానివి. అలాంటివి జరిగినప్పుడు వాటిని ఖండించడం కనీసం విడగొట్టుకోవడం నాయకుల, పార్టీల బాధ్యత తప్ప పోటాపోటీలతో తప్పులు, తప్పు దోవలను కొనసాగించడం సరికాదు. ప్రెస్ అకాడమీలు, మహిళా కమిషన్లు కూడా చేయవలసింది అదే.

★

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

ఉపాధి హామీ పనికి వెళ్లి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గూడూరు

ఉపాధి హామీ పనికి వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం కృష్ణా జిల్లా గూడూరు మండలం కంకటావలో చోటుచేసుకుంది. కాంకటావ గ్రామానికి చెందిన కోప్పక సీతారామయ్య(58) ఉపాధి హామీ కూలీ గా పనిచేస్తున్నారు. ప్రతి రోజూ లాగే సోమవారం కూడా ఉపాధి పనికి వెళ్లి సోమ్మసిల్లి పడిపోవడంతో తోటి కార్మికులు ఆసుపత్రికి తరలిస్తుండడగా మార్గమధ్యలో మృతి చెందారు.

IDBI BANK

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ బ్రాంచి, గుడివాడ.

(రూల్ 8(1)) - స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు తేదీ: 13.01.2025 నాటి డిమాండు నోటీసు జారీచేసి, రుణగ్రహీత శ్రీమతి మహ్మద్ రజియా సుల్తానా & శ్రీ షేక్ సైఫుద్దీన్ ను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు రూ.4,06,780/- పై.లు (రూపాయలు నాలుగు లక్షల ఆరు వేల ఏడు వందల ఎనభై మాత్రమే)లను తిరిగి చెల్లించవసలిందిగా కోరబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని 06 జూన్ 2025న స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ కు 03.06.2025 నాటికిగల బకాయి మొత్తాలు రూ.4,22,336.30పైసలు (రూపాయలు నాలుగు లక్షల ఇరువై రెండు వేల మూడు వందల ముప్పై ఆరు మరియు ముప్పై పైసలు మాత్రమే) లను మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి వివరణ

తాకట్టు ఆస్తి (డాక్యుమెంట్ నం.5923/2023, ఆధారంగా మరియు 05.05.2023న రిజిస్టరైన డాక్యుమెంట్ నం. 12400/2022 రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ ఆధారంగా ఐడిబిఐ బ్యాంక్ పేరున టైటిల్ డీడ్స్ యొక్క రిజిస్టర్డు మెమోరండం ఆఫ్ డిపాజిట్ ప్రకారం శ్రీమతి మహ్మద్ రజియా సుల్తానా ద్వారా స్వంతమైన మరియు తాకట్టుపెట్టిన ఆస్తి)
షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్-రిజిస్ట్రేషన్, గుడివాడ మున్సిపాలిటీ పరిధుల్లో, పిఎంఎవై(యు)-వైఎస్ఆర్ జగనన్న నగర్, మల్లయ్యపాలెం, గుడివాడ యొక్క సర్వే నం.320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లో కి వచ్చు పూర్తి విస్తీర్ణం ఎక.77.46సెంట్ల ల్యాండ్.
షెడ్యూలు-బి: 704చ.గ.ల పూర్తి బ్లాక్ ఏరియానకుగాను 22చ.గ.ల విడదీయలేని ల్యాండ్ భాగంతోపాటు గుడివాడ, మల్లయ్యపాలెం, పిఎంఎవై(యు)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నం.320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349 లో 430చ.అ.ల విస్తీర్ణం (ఉమ్మడి ఏరియాల్లో సరాసరి వాటాతోసహా) మూడవ అంతస్తులో బ్లాక్ నం.సి80, ఫ్లాట్ నం.టి2లో ఒక ఫ్లాట్. సరిహద్దులు: బ్లాక్ సరిహద్దులు (సి80 బ్లాక్): ఉత్తరం: 9 మీ.ల రోడ్డు, దక్షిణం: బ్లాక్-ఎ12, తూర్పు: బ్లాక్-సి79, పడమర: 12మీ.ల రోడ్డు, మూడవ అంతస్తులో ఫ్లాట్ నం.టి2 సరిహద్దులు: ఉత్తరం: సి80-టి1 ఫ్లాట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.

తేదీ: 06.06.2025, ప్రదేశం: గుడివాడ.
సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

यूनियन बैंक Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏ.పి.-520001. Email: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం (స్థిరాస్తి పై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (25) యాక్ట్, 2002 (2002 యొక్క 54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ యొక్క అధీకృత అధికారి [illegible] రుణగ్రహీతలు: 1. శ్రీ బలుసూరి వేణుగోపాల రావు, [illegible] 2. శ్రీమతి బలుసూరి సునీత, [illegible] తేదీ.31-12-2024 నాటికి రూ.13,90,730.75 [illegible] ది.14-02-2025న డిమాండు నోటీసు జారీచేయడమైనది. [illegible]
[illegible] బకాయి మొత్తం ది.31-12-2024 నాటికి రూ.13,90,730.75 [illegible] ది.05-06-2025న [illegible]

స్థిరాస్తి వివరములు

[illegible] 'గంధర్వ అపార్ట్‌మెంట్స్' అను పేరు గల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ 3వ అంతస్తు బి-బ్లాక్‌లోని అవిభాజిత మరియు అనిర్దేశిత వాటా 52.90 చ॥గ॥లలోని 1025 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.405కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: శూన్యాకాశము, దక్షిణం: శూన్యాకాశము, పడమర: ఉమ్మడి వరండా మరియు శూన్యాకాశము, ఉత్తరం: శూన్యాకాశము.

తేది : 05-06-2025
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ.

यूनियन बैंक Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏ.పి.-520001,
Email: arb.vijayawada@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ మంజునాధ కాటన్స్, తరపున యజమాని : శ్రీ సోమేపల్లి సురేష్, డి.నెం.9-470, ఫ్లాట్ నెం.301, శ్రీ లక్ష్మి గణపతి రెసిడెన్సీ, సిఆర్ నగర్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616, 2) శ్రీ సోమేపల్లి సురేష్, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం.9-476, సిఆర్ నగర్, 1వ లైను, ఆర్‌టిసి బస్‌స్టాండ్ ప్రక్కన, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616, 3) శ్రీ సింగం పరబ్రహ్మయ్య, తండ్రి : వెంకటగిరి, డి.నెం.1-92, యనమదల పోస్ట్, యద్దనపూడి మండలం, ప్రకాశం జిల్లా - 523301, 4) శ్రీ కొల్లా శ్రీనివాసు, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం.2-94, ఐనగల్లు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523171, 5) శ్రీమతి కొల్లా వకుళాదేవి, భర్త : శ్రీనివాసులు, డి.నెం.2-94, ఐనగల్లు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523171.

అయ్యా / అమ్మా,

సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీలో నెం.1వ మరియు 2 వ చిరునామాదారు మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొంది యున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలతో, ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున మెస్సర్స్ మంజునాధ కాటన్స్, తరపున యజమాని : శ్రీ సోమేపల్లి సురేష్ వారి ఖాతాను 28-02-2017 న నిరర్ధక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. తేది.31-12-2024 నాటికి మీ ఒసిసియస్‌యస్ ఋణ ఖాతాల బకాయి మొత్తము రూ.1,87,38,022.78 పై॥ (అక్షరాల ఒక్క కోటి ఎనభైఏడు లక్షల ముప్పైఎనిమిది వేల ఇరవైరెండు రూపాయలు మరియు పైసలు డెబ్బైఎనిమిది మాత్రము). కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లించవలసిదిగా బ్యాంకు వారు అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.

సౌకర్యము	ఋణ మంజూరు మొత్తం(రూ.)	ఋణ బకాయి మొత్తం (రూ.)
ఒసిసియస్‌యస్	రూ.1,18,00,000/-	రూ.1,87,38,022.78 పై॥
మొత్తం	రూ.1,18,00,000/-	రూ.1,87,38,022.78 పై॥

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు ఋణగ్రహీత అయిన మీరు, సహ పూచీదారు/ హామీదారులతో కలిసి దస్తావేజులను సమర్పించి న్యాయసమ్మతంగా తనఖా/తనఖావుంచబడం ద్వారా సెక్యూరిటి వడ్డీని సృష్టించి ఉన్నారు.
తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు దిగువ పేర్కొనబడినవి : షెడ్యూలు 1: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట టౌన్, పురుషోత్తపట్నం గ్రామము, యస్. నెం.246/2, బ్లాక్ నెం.35, సమీప డి.నెం.35-119 నందు శ్రీ సింగం పరబ్రహ్మయ్య, తండ్రి : వెంకటగిరికి చెందిన 1597.2 చ॥గ॥ల విస్తీర్ణముగల అర్బన్ రెసిడెన్షియల్ ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : షేక్ గాలిబ్ ఖాన్ యొక్క భూమి; దక్షిణం : షేక్ అబ్దుల్ వహిద్ యొక్క భూమి; పడమర : సర్కారు డొంక; ఉత్తరం : సోమేపల్లి సురేష్ యొక్క భూమి.
కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం తేది.31-12-2024 నాటికి రూ.1,87,38,022.78 పై॥ (అక్షరాల ఒక్క కోటి ఎనభైఏడు లక్షల ముప్పైఎనిమిది వేల ఇరవైరెండు రూపాయలు మరియు పైసలు డెబ్బైఎనిమిది మాత్రము) మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి 60 దినముల లోపల పైన నుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
గమనిక : పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ది.01-01-2019 నాటి డిమాండ్ నోటీసును ఉపసంహరించుకున్నట్లు దయచేసి గమనించగలరు.

స్థలం : విజయవాడ
తేది : 12-03-2025
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ముంబయిలో ఘోరం

- కిక్కిరిసిన రైలు నుంచి జారిపడి నలుగురు మృతి
- మరో తొమ్మిది మందికి గాయాలు

ముంబయి : వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు, బుల్లెట్‌రైళ్లు పేరుతో హడావిడి చేయడం మినహా సాధారణ ప్రయాణికుల రద్దీకి తగినట్టుగా రెగ్యులర్ రైళ్లను నడపకపోవడం, పాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేయడం పలువురి ప్రాణాలను బలిగొంటోంది. ముంబయిలోని ముంబ్రా సమీపంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌కు వెళు న్న కిక్కిరిసిన రైలు నుంచి జారిపడి నలుగురు ప్రాణాలు కోల్పోయిన హృదయవిదారక ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తొమ్మిది మంది గాయపడగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. కిక్కిరిసిన జనం కారణంగా ప్రయాణికులు రైలు గేట్లకు వేలాడుతూ ఉండగా, తోపులాట జరిగి దాదాపు 13 మంది పట్టాలపై పడిపోయారు. వారిలో కేతన్ దిలీప్ సరోజ్, రాహుల్ సంతోష్ గుప్తా, మయూర్ షాగా మరణించినట్లు అధికారులు గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. రైల్వే యంత్రాంగం, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని కల్వాలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో జూపిటర్ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై విచారణ చేస్తున్నారు.సామాన్యుల బాధను ప్రభుత్వం ఎప్పుడు గుర్తిస్తుందని కాంగ్రెస్ నేత విజయ్ వడెట్టివార్ ప్రశ్నించారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యమని విమర్శించారు. డివిజనల్ రైల్వే మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని ముంబై రైల్వే ప్యాసింజర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. దివా నుండి కల్వా వరకు ప్రాణాంతకమైన మార్గం గురించి రైల్వే బోర్డుకు చాలాసార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలిపింది.

ఎన్నికల డేటాను ఎప్పుడు వెల్లడిస్తారు?

- ఇసిని ప్రశ్నించిన రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : హర్యానా, మహారాష్ట్రల ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికి అందిస్తారో చెప్పగలరా అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రశ్నించారు. హర్యానా, మహారాష్ట్ర ఓటర్ల జాబితా వివరాలను వెల్లడించాలన్న ఇసి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ.. ఈ నిర్ణయం "గొప్ప మొదటి అడుగు" అని అన్నారు. ఎన్నికల సమాచారాన్ని డిజిటల్, మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌లో అందించే కచ్చితమైన తేదీని ప్రకటించాలని ఇసిని కోరారు. కాంగ్రెస్ విజ్ఞప్తి మేరకు 2009 నుండి 2024 వరకు హర్యానా, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలను వెల్లడిస్తామన్న ఇసి ప్రకటనకు సం బంధించిన స్క్రీన్‌షాట్‌ను రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న రాహుల్ గాంధీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు ఆదివారం స్పందించిన సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్‌కు రాహుల్ ఇప్పటి వరకు లేఖ రాయలేదని, సమావేశం ఏర్పాటు చేయాలని కోరలేదని పేర్కొన్నాయి. ఆయన అధికారికంగా లేఖ రాసినప్పుడే ఇసి స్పందిస్తుందని తెలిపాయి.

'ఆక్సియోమ్-4' మరోసారి వాయిదా

న్యూఢిల్లీ : ఆక్సియోమ్-4 మిషన్ మరోసారి వాయిదా పడింది. ఈ మేరకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంషు శుక్లాను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపే ఈ మిషన్ వాయిదా పడటం ఇది మూడోసారి. ప్రయోగ ప్రాంతంలో వాతావరణం సరిగ్గా లేనందున ప్రయోగం వాయిదా పడిందని ఇస్రో తెలిపింది. భారత్, అమెరికా, పోలాండ్, హంగరీ వ్యోమగాములతో కూడిన ఆక్సియోమ్-4 మిషన్ జూన్ 10న కెన్నడీ స్పేస్ సెంటర్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వాయిదా పడింది. జూన్ 11న సాయంత్రం 5:30 గంటలకు నూతన ప్రయోగ సమయంగా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆలస్యాన్ని ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ ధ్రువీకరించారు.

ప్రభుత్వానికి ఎస్‌బిఐ డివిడెండ్ @8,077 కోట్లు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) కేంద్రానికి భారీ డివిడెండ్‌ను ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)కు గాను రూ.8,076.84 కోట్ల డివిడెండ్‌ను అందజేసింది. ఈ మొత్తం విలువ చేసే చెక్కును సోమవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అందజేశారు. ఫైనాన్సీయల్ సర్వీసెస్ సెక్రటరీ ఎం నాగరాజు, ఫైనాన్స్ సెక్రటరీ అజయ్ సేత్ సమక్షంలో ఈ మొత్తాన్ని అందజేశారు. 2023-24లో కేంద్రానికి మొత్తంగా రూ.6,959.29 కోట్ల డివిడెండ్‌ను అందించింది. 2024-25కు గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.15.90 డివిడెండ్‌ను ప్రకటించింది. ఇంతక్రితం ఏడాదిలోని రూ.13.70 డివిడెండ్‌తో పోల్చితే ఎక్కువ. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో ఎస్‌బిఐ రికార్డ్ స్థాయిలో రూ.70,901 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాదిలోని రూ.61,077 కోట్లతో పోల్చితే 16 శాతం ఎక్కువ లాభాలను ఆర్జించి.. మెరుగైన ప్రగతిని కనబర్చింది.

రాష్ట్రంలో రాపిడో భారీ విస్తరణ

- కొత్తగా 14 నగరాల్లో సేవలు

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రముఖ రైడ్‌హైలింగ్ వేదిక రాపిడో ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించినట్లు వెల్లడించింది. 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించినట్లు పేర్కొంది. ఇందులో ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం, తాడిపత్రి నగరాలున్నాయని పేర్కొంది. ఈ వ్యూహాత్మక విస్తరణతో రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తుందని పేర్కొంది. దేశ వ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో ముందుగడని రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి అన్నారు.

త్వరలోనే ఫుడ్ డెలివరీలోకి..!

ఫుడ్ డెలివరీలో ఇంతకాలం ఆధిపత్యం కొనసాగిస్తున్న స్విగ్గీ, జొమాటోకు పోటీని ఇవ్వడానికి రాపిడో సిద్ధం అవుతోందని తెలుస్తోంది. జులై నుంచి తొలుత బెంగళూరులో అందుబాటులోకి తేనున్న ఈ సేవలకు రాపిడో అనుసరించబోయే ఫిక్స్‌డ్ కమీషన్ దిగ్గజ ఫుడ్ డెలివరీ సంస్థలను ఆందోళనకు గురి చేస్తోన్నాయి. పలు రెస్టారంట్లతో రాపిడో ఒప్పందం కుదుర్చుకుందని రిపోర్టులు వస్తోన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ

ప్రకటన

ఆర్.సి.నెం.150/ఎస్.ఎ.ఎ/అడాప్షన్/ఐసిపిఎస్/2024, తేది : 04.06.2025
గీతు అనే ఆడశిశువు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి, బాపట్ల జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక దత్తత సంస్థ (శిశుగృహ), బాపట్ల, బాపట్ల జిల్లా నందు సంరక్షించడమైనది. ఈ ఆడ శిశువును రుజువు చేయడానికి తగిన సాక్ష్యాధారాలతో శిశువుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఈ పత్రిక ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా దిగువ సంతకముదారుని సంప్రదించవలెనని ఈ ప్రకటన ద్వారా తెలియచేయుచున్నాము. లేనిచో ఈ శిశువును "అనాథ" గా ప్రకటించి దత్తత నిబంధనలు ప్రకారం దత్తత ఇవ్వడం జరుగుతుంది.

శిశువు పేరు : గీతు
పుట్టిన తేదీ : 19.11.2024

సం/- జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి, బాపట్ల జిల్లా.
DIPRNo: 16652/CL/ADVT/1/1/2021-22

ICICI Bank ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ల్యాండ్ మార్క్, రేస్ కోర్స్ సర్కిల్, వడోదర-390007
కార్పొరేట్ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూ), ముంబై-400051
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసుర్ మెయిన్ రోడ్డు-560068.

బహిరంగ నోటీసు
అనుబంధం 54
మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసుల బహిర్గతం కొరకు నోటీసు

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ (ది బ్యాంక్) ద్వారా మాజేటి సాంబశివరావు తో పాటు మరణించిన మాజేటి ఉమాదేవికు హోమ్ లోన్ LBGTR00005907816/ LBGTR00005907815 (క్రెడిట్ సౌకర్యం) మంజూరు చేసినట్లు నోటీసు ఇవ్వడమైనది.
బ్యాంక్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక సందర్శనల ద్వారా మరియు నమోదిత కాంటాక్ట్ నంబర్లకు టెలిఫోనిక్ కమ్యూనికేషన్ల ద్వారా మాజేటి ఉమాదేవి మరణవార్త మాకు తెలిసిందని మేము మీకు తెలియజేస్తున్నాము. ఈ ప్రాంతంలో, తర్వాత తేది 21.04.2025, గతంలో రుణగ్రహీతల మరియు మరణించిన మాజేటి ఉమాదేవి యొక్క నమోదిత చిరునామాలకు, మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసుల గురించి సమాచారం అందించడానికి పంపబడింది.
ఆ తర్వాత, ఈ నోటీసు ప్రచురించబడిన 15 రోజులలోపు, బ్యాంక్ రికార్డులను నవీకరించడానికి సహాయక పత్రాలతో మరణించిన మాజేటి ఉమాదేవి యొక్క చట్టపరమైన వారసుల వివరాలను తెలుసుకోడానికి మీకు నోటీసు ఇవ్వడమైనది.
పైన పేర్కొన్న వివరాలను మీరు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 5-82-2, పిఎమ్‌జి కాంప్లెక్స్ లక్ష్మీపురం మెయిన్ రోడ్డు గుంటూరు-522002 వద్ద శ్రీ.గంట్ల కుమార్ ద్వారా సందర్శించి సమర్పించవచ్చు.

తేది : 10 జూన్, 2025
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

బహిరంగ ప్రకటన

ICICI Bank | నమోదిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ల్యాండ్ మార్క్, రేస్ కోర్స్ సర్కిల్ వడోదర-390007
కార్పొరేట్ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబై-400051
శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 40-1-127, 128 మరియు 129 రిబ్గ్, 3వ అంతస్తు, మురళీ ఛాంబర్స్ ఎమ్.జి.రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.

దిగువ రుణగ్రహీత/లు బ్యాంక్ నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటీజైషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుడు/ (లోను ఖాతా నంబర్) మరియు చిరునామా	అమలుచేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ	పంపబడిన నోటీసు తేది/ నోటీసు తేది నాటికి బకాయి	ఎన్‌పిఎ తేది
1.	LUVJW00044317152/ ఎమ్.వంశీ/ ఎఫ్3/1 49 2/ కళ్యాణి నర్సింగ్ హోమ్/ శ్రీ నగర్ కాలనీ,/ గన్నవరం-521101	HECTOR/ HECTOR 5 SEATER 1.5 HYBRID BSVI (P)/ AP39FK7777	29-02-2024 Rs. 11,96,102.00/-	08/10/ 2023
2.	LUVJW00045987740/ సయ్యద్ ఖలీల్/ ఎఫ్3/14-186, డో.నం.32-2-12/సి, అపురూప అపార్టుమెంట్, బ్లాక్ నం.7/ మొగల్‌రాజ్‌పురం/ విజయవాడ-520010.	HARRIER/ HARRIER/ TS09FH0770	26-08-2024 Rs. 13,79,739.46/-	08/01/ 2024
3.	SPVJW00048161502/ పువ్వాడ వెంకట మల్లికార్జున బాపిశెట్టి/ ఎఫ్3/ ఫ్లాట్ నం.204 బ్లాక్ నం.3, హెచ్ఆర్‌టి ఆకాష్/ అయోధ్యానగర్, లోటస్ ల్యాండ్ మార్క్/విజయవాడ-520003.	XUV 700/ XUV 700/ AP39QD0280	26-08-2024 Rs. 5,40,681.60/-	26/02/ 2024
4.	LAVJW00045870323/పువ్వాడ వెంకట మల్లికార్జున బాపిశెట్టి/ ఎఫ్3/ ఫ్లాట్ నం.204 బ్లాక్ నం.3, హెచ్ఆర్‌టి ఆకాష్/ అయోధ్యానగర్, లోటస్ ల్యాండ్ మార్క్/విజయవాడ-520003.	XUV 700 / XUV 700 / AP39QD0280	26-08-2024 Rs. 16,22,672.64/-	26/02/ 2024
5.	LAVJW00048462061/ పువ్వాడ వెంకట మల్లికార్జున బాపిశెట్టి/ ఎఫ్3/ ఫ్లాట్ నం.204 బ్లాక్ నం.3, హెచ్ఆర్‌టి ఆకాష్/ అయోధ్యానగర్, లోటస్ ల్యాండ్ మార్క్/విజయవాడ-520003.	SELTOS/ HTX 1.5 D AT/ AP40AY6421	26-08-2024 Rs. 19,02,137.22/-	26/02/ 2024

పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు (వర్తించబడతారు) నోటీసు సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపట బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నోటీసు సెక్షన్ 13(2) క్రింద తదుపరిగా మందడగు వేయడం జరుగుతుంది.

తేది : 10 జూన్, 2025 ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

homefirst We'll take you home

Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003000842
Email ID: loanfirst@homefirstindia.com

టు,

వ్యక్తిగత ఆస్తుల తొలగింపు కొరకు నోటీసు

1. మోటూరి అదృష్టం (ప్రధాన రుణగ్రహీత), 11-222, కొల్లిపర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522304, ఇండియా
2. మోటూరి శ్రీకాంత్ (సహ రుణగ్రహీత), 11-222, హరిజనవాడ, కొల్లిపర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522304, ఇండియా

డిమాండ్ నోటీసు తేది 03.10.2023 ప్రకారం, రుణగ్రహీతలు మోటూరి అదృష్టం, మోటూరి శ్రీకాంత్ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యారు, తిరిగి చెల్లించడానికి ఉన్న మొత్తం రూ.11,10,889/- (పదకొండు లక్షల పది వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అధీకృత అధికారి తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న ఆస్తిని 13.05.2025న స్వాధీనం చేసుకోవడమైనది.
పేర్కొన్న ఆస్తిలో వస్తువులు/కదిలే వస్తువులు/వ్యక్తిగత ఆస్తి ఉన్నాయని మరియు ఈ నోటీసు తేదీ నుండి 7 రోజులలోపు వాటిని తొలగించాలని తెలియజేయబడుతోంది. పేర్కొన్న వస్తువులను ఆస్తి నుండి తీసివేయకపోతే, వాటిని చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించి విక్రయించ/తొలగించ బడతాయి. చట్టానికి అనుగుణంగా ఆస్తిని నిల్వ చేయడం వల్ల కలిగే ఏదైనా నష్టానికి హోమ్ ఫస్ట్ బాధ్యత వహించదు, దాని ఖర్చు మరియు పర్యవసానానికి మీరు మాత్రమే బాధ్యత వహించాల్సి వస్తుంది.
ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు మీరు అధీకృత అధికారి (ఆంజనేయులు అవుల 9949927171) ని సంప్రదించి, క్రింద పేర్కొన్న ఆస్తి నుండి వ్యక్తిగత ఆస్తిని తొలగించడానికి ఏర్పాట్లు చేయాలని మీకు తెలియజేయబడుతోంది. మీ నుండి తాజాగా చెల్లించాల్సిన బకాయిలను తిరిగి పొందడానికి హోమ్ ఫస్ట్ హక్కులకు భంగం కలిగించకుండా ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

స్థిరాస్తి వివరణ

ఇంటి నం.824/57, డో.నం.11-371, మూల్యాంకనం నం.2148, బ్లాక్ నం.11, కొల్లిపర గ్రామ పంచాయతీ మరియు గ్రామం, కొల్లిపర మండలం, సబ్ డివిజన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-522304.
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

తేది : 10.06.2025
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్
సం.అధీకృత అధికారి
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లేరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోనిరూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 26-06-2025న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/ నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 26-06-2025న మ.2.00గం.లకు విక్రయించబడును. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లేరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 25-06-2025న సా.5.00 గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి. సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం	ఈ నాటికి బాకీపడిన మొత్తం
4.	TCHHL08 03000100 084260	శ్రీ అనిల్ కుమార్ ముప్పాల శ్రీమతి ముప్పాల వేణు మాధవ్	రూ.83,59,032/- (రూపాయలు ఎనభైమూడు లక్షల యాభైతొమ్మిది వేల ముప్పై రెండు మాత్రమే) & 15-11-2022	రూ. 72,00,000/- (రూపాయలు డెబ్బైరెండు లక్షలు మాత్రమే)	రూ.7,20,000/- (రూపాయలు ఏడు లక్షల ఇరవై వేలు మాత్రమే)	భౌతికం	రూ. 1,18,73,034/- (రూపాయలు ఒక కోటి పద్దెనిమిది లక్షల డెబ్బై మూడు వేల ముప్పై నాలుగు మాత్రమే) & 03-06-2025

స్థిరాస్తికి సంబంధించిన వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.20823/2018 ఆధారంగా శ్రీ ముప్పళ్ల అనిల్ కుమార్ పేరున గల యెర్రబాలెం గ్రామం, మంగళగిరి-522503, గుంటూరు జిల్లా, ఆం.ప్రలోని సర్వే నెం.768/ఏ, ప్లాట్ నెం.59లోని అందులో నిర్మాణలతో సైట్‌యొక్క ఎక 7.42 సెంట్లకుగాను 119 చ.గ.లు లేదా 98.050 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం మరియు సరిహద్దులు ఇలా ఉన్నాయి: సరిహద్దులు: తూర్పు: 24 అడుగుల వెడల్పు ఉమ్మడి రోడ్డు 45 అ.లు, దక్షిణం: ప్లాట్ నెం.58, శ్రీపతి ఆంజనేయశర్మ స్థలం 22 అ.లు, పడమర: పూర్ణ స్థలం 45 అ.లు, ఉత్తరం: ప్లాట్ నెం.60 తోట రామశాస్త్రి స్థలం 25.6 అ.లు
డిస్‌క్లోజర్: రుణగ్రహీత TCHFL (SA/125/2023) పై దాఖలుచేసిన SA అనునది DRT విశాఖపట్నం సమక్షంలో పెండింగ్‌లో ఉంది, ఈ కేసులో TCHFLపై ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు. బిడ్ సమర్పించే ముందు బిడ్డర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేలం వ్యాజ్యం ఫలితాన్ని బట్టి ఉంటుంది.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం	ఈ నాటికి బాకీపడిన మొత్తం
5.	TCHHL080300 0100201969 & TCHIN080300 0100204138 & TCHHF080300 0100218660 & TCHIN080300 0100219983	శ్రీ. మొహన్నాద్ అహ్మలక్ శ్రీమతి మొహన్నాద్ సకీనా బేగం	అగ్రిమెంట్ నెం.TCHHF0803000100218660 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.13,14,622/- మరియు అగ్రిమెంట్ నెం.TCHHL0803000100201969 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.25,21,740/- మరియు అగ్రిమెంట్ నెం.TCHIN08030001 00204138 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.1,24,816/-మరియు అగ్రిమెంట్ నెం.TCHIN08030 00100219983 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.89,344/- & మొత్తం సరాసరి బకాయిలు: రూ.40,50,512/- & 16-03-2024	రూ. 35,00,000/- (రూపాయలు ముప్పైఐదు లక్షలు మాత్రమే)	రూ. 3,50,000/- (రూపాయలు మూడు లక్షల యాభైవేలు మాత్రమే)	భౌతికం	అగ్రిమెంట్ నెం. TCHHF0803000100218660 క్రింద మీరుచెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.15,91,827/- మరియు అగ్రిమెంట్ నెం. TCHIN08030 00100219983 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.1,39,994/- మరియు అగ్రిమెంట్ నెం. TCHIN0803000100204138 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.1,82,347/- మరియు అగ్రిమెంట్ నెం. TCHHL0803000100201969 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.30, 34,215/- మరియు మొత్తం సరాసరి బకాయిలు: రూ.49,48,333/- & 03-06-2025

స్థిరాస్తి యొక్క వివరణ: రెవెన్యూ వార్డు నెం.8, బ్లాక్ నెం.11, ఎన్.టి.ఎస్.నెం.405, మున్సిపల్ వార్డ్ నెం.13 ఏ, అసిస్ట్ నెం.69649, న్యూ అసిస్ట్ నెం.1073028032, కొత్త వార్డులు నెం.40, డోర్ నెం.8-23-11/1, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు ఎస్ఆర్ఓ విజయవాడ పరిధిలో వించిపేటలో కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని 39.0 చ.గ.లు లేదా 32.60 చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులతో కలిగియున్న ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి మరియు పి/ఓ సుబ్రహ్మణ్యం మధ్య ఉమ్మడి గోడ, పడమర: షరీక్ రేష్మా ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: రహీన్ ఖాన్ ఆస్తి.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం	ఈ నాటికి బాకీపడిన మొత్తం
6.	10333437 & 10292671	శ్రీ ఎస్ శ్రీనివాస్ నోరి, శ్రీమతి రాంబిల్లి నాగ పల్లవి	రుణ ఖాతా నెం. 10333437 క్రింద మీరు చెల్లించాల్సిన మీ బకాయిలు రూ.20,45,825/- మరియు రుణ ఖాతా నెం. 10292671 క్రింద మీరు చెల్లించాల్సిన మీ బకాయిలు రూ.22,20,843/- మరియు మొత్తం బకాయి రూ. 42,66,668/- & 03-06-2023	రూ. 35,00,000/- (రూపాయలు ముప్పై ఐదు లక్షలు మాత్రమే)	రూ. 3,50,000/- (రూపాయలు మూడు లక్షల యాభైవేలు మాత్రమే)	భౌతికం	అగ్రిమెంట్ నెం. 10333437 క్రింద మీరు చెల్లించాల్సిన మీ బకాయిలు రూ.27,92,253/- మరియు రుణ ఖాతా నెం. 10292671 క్రింద మీరు చెల్లించాల్సిన మీ బకాయిలు రూ.30,34,623/- మరియు మొత్తం బకాయి రూ. 5826876/- & 03-06-2025

స్థిరాస్తికి సంబంధించిన వివరణ : రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3172/2014 ఆధారంగా శ్రీ నోరి సత్య శ్రీనివాస్ వారి పేరునగల పటమట (అశోక్ నగర్, మారీస్ స్టెల్లా కళాశాల ఎదురుగా), విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, పటమట సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-520010లోని ఆర్ఎస్ నెం.8, పాత అసిస్ట్ నెం.34644, న్యూ అసిస్ట్ నెం.263666, డోర్ నెం.603019, ఫ్లాట్ అసిస్ట్ నెం.605734లోని 400.7 చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 46.58 చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతో కలిపి 721 చ.అ.ల ఫ్లింత్ ఏరియా, 100 చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 125 చ.అ.ల కార్ పార్కింగ్‌తో "యాజ్ఞవల్క్య నివాస్ & మాధవ్ ఎన్‌క్లేవ్" లోని 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.టిఎన్-1 మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు, స్థలానికి సరిహద్దులు : తూర్పు : సుజనమ్మ ఆస్తి 114.0 లింకులు, దక్షిణం : ఇతరుల ఆస్తి 73.0 లింకులు, పడమర: గోగినేని ఉమా మహేశ్వర రావు ఆస్తి 113.0 లింకులు, ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ 73.0 లింకులు. [illegible]

గమనిక : TCHFL (SA/252/2024)కి వ్యతిరేకంగా రుణగ్రహీత దాఖలు చేసిన ఎస్ఏ [illegible]

[illegible]

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 10-06-2025
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్

తనుష్, కంబోజ్ అర్ధ సెంచరీలు

- ఇండియా-ఎ 417/7 డిక్లేర్డ్
- ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో అనధికారిక టెస్ట్ డ్రా

తనుష్ కోటియన్ (90నాటౌట్)

నార్తంప్టన్: ఇండియా-ఎ, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య జరిగిన రెండో అనధికారిక టెస్ట్ డ్రాగా ముగిసింది. భారత్-ఎ నిర్దేశించిన 439 భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ లయన్స్ 3 వికెట్ల నష్టానికి 32 పరుగులే చేసింది. దీంతో ఇరుజట్ల మధ్య జరిగిన రెండో, చివరి అనధికారిక టెస్ట్ డ్రా అయ్యింది. అంతకుముందు ఇండియా-ఎ బ్యాటర్ తనుష్ కోటియన్, కంబోజ్ అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో భారతజట్టు టీ విరామ సమయానికి 7వికెట్ల నష్టానికి 417 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత 21పరుగులతో కలుపుకొని ఇండియా-ఎ జట్టు అప్పటికే 438పరుగుల ఆధిక్యతను సంపాదించింది. ఆ తర్వాత కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేస్తున్నట్లు ప్రకటించాడు. దీంతో ఇంగ్లండ్ లయన్స్ జట్టు ముందు 439పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. నాలుగో రోజు తొలి సెషన్‌లో ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లను ఉతికేసిన ఈ ఇద్దరూ మంచి పునాది వేయగా నితీశ్ రెడ్డి (42) బ్యాట్ ఝులిపించాడు. అయితే.. మరికాసేపట్లో లంచ్ అనగా శార్దూల్ ఠాకూర్(34)ను జార్జ్ హిల్ బౌల్డ్ చేశాడు. దాంతో, భారత్ జట్టు 7 వికెట్ల నష్టానికి 268 పరుగులు చేసింది. అంతకుముందు టీమిండియా పేసర్ ఖలీల్ అహ్మద్ (4/70) విజృంభణతో ఇంగ్లండ్‌ను 327కే ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఓవర్ నైట్ స్కోర్ వికెట్ నష్టానికి 75 పరుగులతో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన భారతజట్టును కేఎల్ రాహుల్(51), అభిమన్యు ఈశ్వరన్(80)లు కీలక భాగస్వామ్యం నిర్మించారు. 88 పరుగులు జోడించిన ఈ ద్వయాన్ని ఎడ్డీ జాక్ విడదీశాడు. రాహుల్ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ (15) స్వల్ప స్కోర్‌కే పెవిలియన్ చేరాడు. అయినా ఈశ్వరన్ ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వకుండా ఆడాడు. ధ్రువ్ జురెల్(28)తో కలిసి స్కోర్‌బోర్డును ఉరికించాడు. సెంచరీ దిశగా వెళ్తున్న అతడిని క్రిస్ వోక్స్ ఔట్ చేసి ఇంగ్లండ్‌కు బ్రేకిచ్చాడు. నితీశ్ రెడ్డి(42), శార్దూల్ ఠాకూర్(34)లు ప్రత్యర్థి బౌలర్లను విసిగిస్తూ బౌండరీలతో చెలరేగారు. ఇద్దరూ ధనాధన్ ఆడి స్కోర్ బోర్డును 250 దాటించారు. ప్రమాదకరంగా మారిన వీళ్లను జార్జ్ హిల్(3-39) బౌల్డ్ చేయడంతో ఆతిథ్య జట్టు ఆటగాళ్లు ఊపిరిపీల్చుకున్నారు. లంచ్ సమయానికి భారత్ 289 పరుగుల ఆధిక్యతను సంపాదించింది. ఇంగ్లండ్ లయన్స్ బౌలర్ హిల్‌కు మూడు, వోక్స్, జాక్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

స్కోర్లు...

ఇండియా-ఎ తొలి ఇన్నింగ్స్ : 348

ఇంగ్లండ్ లయన్స్ తొలి ఇన్నింగ్స్: 327

ఇండియా-ఎ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) జేమీ (బి)జార్జి హిల్ 5, కెఎల్ రాహుల్ (సి)టోంగే (బి)జాక్ 51, అభిమన్యు ఈశ్వరన్ (సి)కిన్నే (బి)వోక్స్ 80, కరణ్ నాయర్ (సి)హైన్స్ (బి)వోక్స్ 15, జురెల్ (సి)జేమ్స్ రా (బి)జాక్ 28, నితీశ్ రెడ్డి (సి)మిల్ 42, శార్దూల్ (బి)హిల్ 34, తనుష్ (నాటౌట్) 90, కంబోజ్ (నాటౌట్) 51, అదనం 21. (92ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 417పరుగులు. **వికెట్ల పతనం:** 1/11, 2/99, 3/137, 4/160, 5/206, 6/253, 7/268 **బౌలింగ్:** వోక్స్ 12-0-43-2, టోంగే 9-1-37-0, హిల్ 20-5-64-3, జాక్ 14-0-71-2, ఫర్హాన్ 21-0-108-0, హైన్స్ 10-0-53-0, కిన్నె 4-0-18-0, ఎమిలో 2-0-9-0.

ఇంగ్లండ్ లయన్స్ రెండో ఇన్నింగ్స్: టామ్ హాక్రిస్ (సి)నితీశ్ రెడ్డి (బి)తుషార్ దేశ్‌పాండే 7, మెక్ కిన్నీ (నాటౌట్) 16, ఎమీలియో గే (సి)ధృవ్ జురెల్ (బి)కంబోజ్ 5, జోర్డాన్ కాక్స్ (బి)కంబోజ్ 0, జేమ్ రా (నాటౌట్) 0, అదనం 4. (11 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 32పరుగులు. **వికెట్ల పతనం:** 1/16, 2/25, 3/26 **బౌలింగ్:** ఖలీల్ అహ్మద్ 3-0-6-0, దేశ్‌పాండే 3-0-13-1, కంబోజ్ 3-1-6-2, తనుష్ కోటియన్ 2-0-2-0

వెస్టిండీస్, ఆస్ట్రేలియా సిరీస్

స్వదేశీ వేదికల్లో మార్పులు: బిసిసిఐ

ముంబయి: ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అనంతరం స్వదేశంలో వన్డే సిరీస్ ఆడనుంది. మహిళల జట్టు సైతం సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) సోమవారం మ్యాచ్ వేదికలను ఖరారు చేసింది. అయితే.. షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా కేటాయించిన మైదానాల్లో స్వల్ప మార్పులు చేసింది. వెస్టిండీస్ పురుషుల జట్టు అక్టోబర్‌లో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత పర్యటనకు రానుంది. ఇరుజట్ల మధ్య తొలి మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో జరుగనుంది. అనంతరం 10న రెండో టెస్టు కోల్‌కతాలో జరగాల్సింది. కానీ, ఈ మ్యాచ్‌ను వేదికను ఢిల్లీకి తరలించింది బిసిసిఐ. నవంబర్ 14న భారత్, దక్షిణాఫ్రికాలు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో తొలి టెస్టు ఆడాల్సింది. కానీ ఆ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. ఇక హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళలజట్టు స్వదేశంలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇంతకుముందు ఈ మూడు వన్డేల సిరీస్‌ను చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలనుకున్నారు. కానీ, కానీ, అక్కడ పిచ్, ఔట్‌ఫీల్డ్ మరమ్మతు పనులు జరుగుతున్నందున వేదికను మార్చాలని బిసిసిఐ భావించింది. అందుకే వీటిలో తొలి రెండు మ్యాచ్‌లను ఛండీగఢ్‌లో, చివరి వన్డేను ఢిల్లీలో జరపాలని నిర్ణయించింది. అలానే భారత 'ఏ' జట్టుతో దక్షిణాఫ్రికా 'ఏ' జట్టు మ్యాచ్‌ల వేదిక కూడా మారింది. నవంబర్ 13 నుంచి మూడు వన్డే మ్యాచులకు చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వాల్సింది. అయితే.. ఈ మైదానం బదులు రాజ్‌కోట్‌లో దక్షిణాఫ్రికా-ఎ జట్టుతో భారత యువజట్టు తలపడనుంది.

హాకీ జట్టుకు మళ్లీ నిరాశే..!

- నెదర్లాండ్స్ చేతిలో 3-2గోల్స్‌తో ఓటమి

న్యూఢిల్లీ: ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత పురుషుల జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓటమిపాలైంది. అలవోకగా గెలవాల్సిన మ్యాచ్‌లో అలసత్వం ప్రదర్శించిన టీమిండియా మరోసారి నెదర్లాండ్స్ చేతిలో చేజేతులా ఓడిపోయింది. యూరప్ పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్‌తో శనివారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో 1-2గోల్స్‌తో పరాజయంపాలైన భారత్.. ఈసారి ఆఖరి నిమిషంలో గోల్ సమర్పించుకొన్న హర్మన్‌ప్రీత్ సింగ్ సేన విజయాన్ని చేజార్చుకుంది. యూరప్ పర్యటనలో తొలి పోరులో నెదర్లాండ్స్‌పై ఓటమికి బదులు తీర్చుకోవాలనుకున్న భారత ఆటగాళ్లు రెండోమ్యాచ్‌లో దూకుడుగా ఆడారు. వందో మ్యాచ్ ఆడుతున్న అభిషేక్ 20వ నిమిషంలో గోల్ చేయగా ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత నెదర్లాండ్స్ తరపున తిజ్స్ వాన్ డామ్ (24వ నిమిషం) గోల్ సాధించగా స్కోర్లు సమం అయ్యాయి. తొలి గోల్‌తో పోటీలోకి వచ్చిన డచ్ జట్టుకు జెప్ హెుడెమేకర్స్(33వ నిమిషం) రెండో గోల్ అందించాడు. 2 గోల్స్‌తో నెదర్లాండ్స్ విజయం దిశగా సాగుతున్న వేళ జుగ్‌రాజ్ సింగ్ 54వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను ప్రత్యర్థి గోల్ పోస్ట్‌లోకి పంపాడు. దాంతో స్కోర్ 2-2తో సమమైంది. కానీ, డచ్ ప్లేయర్ జిప్ జన్‌సెన్(57వ నిమిషంలో) గోల్ చేయగా టీమిండియాకు ఓటమి తప్పలేదు.

తొలి క్వార్టర్‌లోనే భారత్‌కు 9 పెనాల్టీ కార్నర్లు లభించాయి. తదుపరి మ్యాచ్‌లో జూన్ 11న అర్జెంటీనాతో టీమిండియా తలపడనుంది.

జెఇఇ అడ్వాన్స్‌డ్ విజేతలతో నారాయణ విజయోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - హైదరాబాద్ : జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025లో విజేతలుగా నిలిచిన తమ విద్యార్థులతో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించినట్లు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. ఓపెన్ కేటగిరీలో 3,4,6,7,10 వంటి టాప్ 10లో 5 ర్యాంకుతో చరిత్ర సృష్టించిన నేపథ్యంలో వేడుక చేసుకున్నట్లు పేర్కొంది. దేశంలోని పలు ప్రతిష్టాత్మక ఐఐటి క్యాంపస్‌ల్లో అడ్మిషన్లు సాధించిన వారిని సన్మానించినట్లు వెల్లడించింది. నారాయణ క్యాంపస్‌లో అందించిన అద్భుతమైన శిక్షణ, ప్రోగ్రామ్స్, గైడెన్స్ కారణంగానే విజయం సాధించినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబిఐ మాజీ జెడి లక్ష్మీ నారాయణ, నారాయణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తత హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశానికి మరింత పేరు తీసుకురావాలని లక్ష్మీనారాయణ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు పి సింధూర నారాయణ, శరణి నారాయణ, గంటా రవితేజ, రమా నారాయణ, గ్రూప్ అకడమిక్ హెడ్ ప్రమీల పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభను నిరంతరం మెరుగుపర్చడంతో పాటు వారిని తమ లక్ష్యాల వైపు నడిపించడం కోసం నారాయణ నిరంతరం శ్రమిస్తోందని సింధూర నారాయణ అన్నారు. మరిన్ని గొప్ప విజయాలకు నారాయణ క్యాంపస్‌లు వేదిక కాబోతున్నాయని శరణి నారాయణ పేర్కొన్నారు.

ఓబులాపురం మైనింగ్ కేసు...

బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఓబుళాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ దోషులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై సోమవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిపింది. సిబిఐ కోర్టు తీర్పు యాంత్రికంగా ఉందని, తమకు బెయిల్ మంజూరు చేయాలని దోషులు గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే సిబిఐ కోర్టు తీర్పు వెలువరించిందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసు విచారణ సందర్భంలోనే గాలి జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మూడున్నరేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించినట్లు వారి తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. నేరాలకు పాల్పడినందుకే సిబిఐ కోర్టు శిక్ష విధించిందని సిబిఐ తరపు న్యాయవాది చెప్పారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

IN THE COURT OF THE M.A.C.T - CUM- XII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT :: SECUNDERABAD
M.V.O.P. No. 733 of 2022

Between:
Mr.P.Atchaiah ...Petitioner
And
Mr.Muthazhagan and others ...Respondents

1) Mr.Muthazhagan. S, S/o. Shanmugam, Age: 55 years, Occ: Driver of Lorry No.AP 16TJ 1827, H.No.61-15-4, Ramalingeswara Nagar, Vijayawada Urban, Krishna Dist, A.P-520013 Respondent No.1
2) Mr.Mylagam Sridhar, S/o.M.Narasimhulu, Age: Major, Occ: Owner of Lorry No.AP 16TJ 1827, H.No.61-15-4, Ramalingeswara Nagar, Vijayawada Urban, Krishna Dist, A.P-520013 .....Respondent No.2

Whereas the above named Petitioner filed compensation petition against you, driver and United India Insurance Company Ltd for a sum of Rs.10,00,000/- for the accident caused by your vehicle Lorry bearing No.TP 16TJ 1827 on 23-03-2022 at Prathipadu ps limits. The above case is posted to 12-06-2025. You are hereby summon to appear either in person or through pleader with your defence if any at 10.30 A.M on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined expate.

(By Order of the Hon'ble court)
C.Venu Gopal Reddy
C.Divya
Advocates
Off: 2-4-120/18, Swaroop Nagar, Uppal, Hyderabad. Ph: 9440431541

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చీరాల బ్రాంచ్-01009, దర్బార్ రోడ్డు, చీరాల, బాపట్ల జిల్లా-523155
స్వాధీనత ప్రకటన
(రూల్ 8(1) ననుసరించి (చరాస్తుల కొరకు)
NPA: EB-MSME-TL A/c No: 41795723020
తేది : 04.06.2025 సం/- అధీకృత అధికారి, ప్రదేశం : చీరాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీరాల బ్రాంచ్, బాపట్ల జిల్లా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
అస్సెట్ రికవరీ మేనేజిమెంట్ బ్రాంచ్, # 48-14-111, శ్రీ నిత్య కాంప్లెక్స్, విశాఖపట్నం - 530013. ఫోన్: 0891-2567546, Email id: iob2579@iob.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన
రిజర్వుధర: రూ.6,96,95,000/- ధరావత్తు ధర: రూ.69,69,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-
రిజర్వుధర: రూ.21,88,55,000/- ధరావత్తు ధర: రూ.2,18,88,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-
వేలం తేదీ మరియు సమయం: తేది.27-06-2025, ఉ 10.30 గంటల నుండి మ 12.30 గంటల వరకు
తేది : 06-06-2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
కెన్‌ఫిన్ హెూమ్స్ లిమిటెడ్
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201. ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (నెం.54 యొక్క 2002)
వీరికి,
1) శ్రీ బామనపల్లి దేవ్ ఆనంద్ (ఋణగ్రహీత), తండ్రి: బి వెంకటప్ప, డోర్ నెం. 20-1333/5, 1వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, గ్రీన్ పార్క్ అవెన్యూ రోడ్, బల్లెంవారి వీధి, విజయవాడ ఎన్టీఆర్ జిల్లా., ఆంధ్రప్రదేశ్-520007.
2) శ్రీ దర్సనపు అలెగ్జాండర్ (హామీదారు), తండ్రి: రాంబాబు, డోర్ నెం.32-22-8, కమిలిబాబా ఆశ్రమం దగ్గర, CSI స్కూల్ రోడ్, మొఘల్‌రాజపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా. ఆంధ్రప్రదేశ్-522202..
నెం.1 వారు అయిన మీరు మా శాఖ నుండి లోన్ ను, దిగువ ఆస్తుల తనఖా ఉంచి పొందినారు. కెన్‌ఫిన్ హెూమ్స్ లిమిటెడ్ వారికి మీరు రూ.23,99,668/- (అక్షరాల ఇరవై లక్షల తొంబై తొమ్మిది వేల ఆరు వందల ఒకటి మాత్రమే)లు బకాయి అయినారు మరియు తేది. 02-06-2025 నుండి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.
స్థిరాస్థి వివరములు
ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, పాయకపురం, సుందరయ్య నగర్, ప్లాట్ నం. 681, ఆర్.యస్ నం. 42పి, 43పి, 47పి, 159వ బ్లాక్ సమీపంలో 72 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ భూమి. దీని సరిహద్దులు :తూర్పు: రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.680, పడమర: బండ్ ఉత్తరం: ప్లాట్ నెం.682.
SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 (2) ప్రకారం రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు మీకు పంపబడింది, కానీ అది ధృవీకరించబడకుండా/తగ్గించకుండా తిరిగి వచ్చినది. కావున దిగువ సంతకందారు పేర్కొన్న చట్టం ప్రకారం ఋణగ్రహీత/ల యొక్క చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించారు. అందుకే ఈ పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగినది. మీరు మంజూరు నిబంధనలను పాటించడంలో విఫలమైనందున, ఖాతా ది.29-05-2025న NHB మార్గదర్శకా ప్రకారం అకౌంట్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు ది. 02-06-2025 నుండి కాంట్రాక్ట్ వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నారు, లేని పక్షంలో పైన పేర్కొన్న వాటిని అమలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకం చేయవలసి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై ఋణగ్రహీతలు / హామీదారుల దృష్టిసారించవలసినదిగా కోరడమైనది.
తేది : 09-06-2025 సం/- అధీకృత అధికారి
స్థలము : తెనాలి కెన్‌ఫిన్ హెూమ్స్ లిమిటెడ్.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923KL2010PTC039179, యూనిట్ నం.301 నుండి 315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్లా రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093.
డిమాండ్ నోటీసు
1 జక్కి మల్లేశ్వరి, జక్కి శ్రీనివాసరావు/ MLAP0031 002779/విజయవాడ 16-05-2025 21-05-2025 & Rs.501265/-
తేది: 10.06.2025, ప్రదేశం: కృష్ణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Finance
పిరామల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్)
CIN: L65910MH1984PLC032639, వెబ్‌సైట్: www.piramalfinance.com
డిమాండ్ నోటీసు
HLSA00008A0D 22.05.2024/ రూ.24,13,848/-
BLSA00029F3F 22.05.2024/ రూ.31,21,999/-
HLSA00003592B 22.05.2024/ రూ.26,32,185/-
సదరు రుణగ్రహీతలు పిఎఫ్ఎల్‌కు మొత్తాన్ని చెల్లించలేకపోతే, పిఎఫ్ఎల్ వారు సెక్షన్ 13(4) చట్టం క్రింద పై సెక్యూర్డ్ ఎసెట్స్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకొనబడుతాయి మరియు వర్తింపబడు నియమాలు, సంబంధిత పేర్కొన్న రుణగ్రహీతలు ఖర్చులు మరియు పర్యావసనాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. సదరు రుణగ్రహీతలు చట్టం క్రింద సదరు ఆస్తులను, అమ్మడంగాని, లీజుకు గాని లేదా పిఎఫ్ఎల్‌కు ముందుగా తెలియకుండా బదిలీ చేయుట నుండి నిషేధించబడ్డారు. ఎవరైన వ్యక్తి చెప్పిన తయారు చేయబడిన చట్టం లేదా నియామాలు క్రింద నేరానికి పాల్పడిన లేదా ఉల్లంఘించిన వారికి చట్టబద్ధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.
తేది : 10.06.2025 సం/- (అధీకృత అధికారి)
ప్రదేశం : కృష్ణ-గుంటూరు- ఆంధ్రప్రదేశ్ పిరామల్ ఫైనాన్స్ లిమిటెడ్

homefirst We'll take you home
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

టు,
వ్యక్తిగత ఆస్తుల తొలగింపు కొరకు నోటీసు
1. కగ్గ శ్రీనివాసరావు (ప్రధాన రుణగ్రహీత), 2-113, పొట్టూరు, గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005, ఇండియా
2. కగ్గ నాగమణి (సహ రుణగ్రహీత), 2-113, పొట్టూరు, గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005, ఇండియా
డిమాండ్ నోటీసు తేది 03.08.2024 ప్రకారం, రుణగ్రహీతలు కగ్గా శ్రీనివాసరావు, కగ్గా నాగమణి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యారు, తిరిగి చెల్లించడానికి ఉన్న మొత్తం రూ.12,44,650/- (పన్నెండు లక్షల నలభై నాలుగు వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రమే) సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అధీకృత అధికారి తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న ఆస్తిని 15.05.2025న స్వాధీనం చేసుకోవడమైనది.
పేర్కొన్న ఆస్తిలో వస్తువులు/కదిలే వస్తువులు/వ్యక్తిగత ఆస్తి ఉన్నాయని మరియు ఈ నోటీసు తేదీ నుండి 7 రోజులలోపు వాటిని తొలగించాలని తెలియజేయబడుతోంది. పేర్కొన్న వస్తువులను ఆస్తి నుండి తీసివేయకపోతే, వాటిని చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించి విక్రయించు/తొలగించ బడతాయి. చట్టానికి అనుగుణంగా ఆస్తిని నిల్వ చేయడం వల్ల కలిగే ఏదైనా నష్టానికి హోమ్ ఫస్ట్ బాధ్యత వహించదు, దాని ఖర్చు మరియు పర్యవసానానికి మీరు మాత్రమే బాధ్యత వహించాల్సి వస్తుంది.
ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు మీరు అధీకృత అధికారి (ఆంజనేయులు అవుల 9949927171) ని సంప్రదించి, క్రింద పేర్కొన్న ఆస్తి నుండి వ్యక్తిగత ఆస్తిని తొలగించడానికి ఏర్పాట్లు చేయాలని మీకు తెలియజేయబడుతోంది.
మీ నుండి తాజాగా చెల్లించాల్సిన బకాయిలను తిరిగి పొందడానికి హోమ్ ఫస్ట్ హక్కులకు భంగం కలిగించకుండా ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.
స్థిరాస్తి వివరణ
డో.నం.273, పడమర వైపు, పొత్తూరు, పొత్తూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గుంటూరు జిల్లా, నలాడు సబ్ డివిజన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005. హద్దులు : కె.నాగమ్మ ఆస్తి, దక్షిణం : వేల్పూరి పోలయ్య ఆస్తి, తూర్పు : కగ్గా శ్రీను ఆస్తి మరియు పాత్ వే, పడమర: వై.వీరయ్య ఆస్తి (1వ అంశం సైట్)
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్
తేది : 10.06.2025 సం.అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్ హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

భగ్గుమన్న లాస్‌ఏంజెల్స్

- ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానాలపై ప్రజాగ్రహం
- కాల్పులు, బాష్పవాయు గోళాలతో విరుచుకుపడిన పోలీసులు, నేషనల్ గార్డ్స్
- నాలుగు రోజులుగా మారని పరిస్థితులు

లాస్‌ఏంజెల్స్ : వర్కింగ్ క్లాస్ కమ్యూనిటీలను లక్ష్యంగా చేసుకుని అమెరికాలో కొనసాగుతున్న ఇమ్మిగ్రేషన్ దాడులు, తరలింపు చర్యలకు నిరసనగా మూడు రోజుల నుండి లాస్‌ఏంజెల్స్ కౌంటీవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి. శుక్ర, శనివారాలతో పోల్చుకుంటే ఆదివారం ఆందోళనలు ఉధృతమయ్యాయి. హింస పెద్ద ఎత్తున చోటు చేసుకుంది. సోమవారం అదే పరిస్థితి నెలకొంది. లాస్‌ఏంజెల్స్ వీధుల్లో చోటు చేసుకున్న దృశ్యాలు యుద్ధరంగాన్ని తలపిస్తున్నాయి. 2020లో పోలీసులు జార్జి ఫ్లాయిడ్‌ను హత్య చేసినపుడు చెలరేగిన నిరసనల తీరును తలపించేలా ఈ దృశ్యాలు వున్నాయి. ఎక్కడ చూసినా విరిగిపడిన బారికేడ్లు, నీళ్ళ బాటిళ్ళు, తగలబడుతున్న కార్లు, తిరగబడిన ట్రాఫిక్ కోన్‌లతో ఆ ఏరియా అంతా అస్తవ్యస్థంగా, గందరగోళంగా వుంది. శుక్రవారం నుండి ఇప్పటివరకు లాస్‌ఏంజెల్స్‌లో 150మందికి పైగా అరెస్టవగా, శాన్‌ఫ్రాన్సిస్కోలో మరో 60మంది అరెస్టయ్యారు. ఆందోళనలు, నిరసనలు చేస్తున్న వారిపై అత్యంత సమీపం నుండి పోలీసులు, కాలిఫోర్నియా నేషనల్ గార్డ్ సైనికులు కాల్పులు జరపడం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోల్లో కనిపిస్తోంది. తక్షణమే ఫెడరల్ ఏజెంట్లు, నేషనల్‌గార్డ్ బలగాలు ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లాలని డిమాండ్ చేస్తూ వేలాదిమంది నిరసనకారులు వీధుల్లోకి వచ్చారు. మెక్సికో, హోండూరస్, ఎల్ సాల్వడార్ దేశాల పతాకాలను చేబూని పలువురు ప్రదర్శనల్లో పాల్గొనడం కనిపించింది. ఇమ్మిగ్రేషన్ విధానాలను, పోలీసుల అణచివేత చర్యలను నిరసిస్తూ వారు పెద్దపెట్టున నినాదాలు చేశారు. పోలీసుల పాశవిక చర్యలకు తట్టుకోలేక కొన్నిచోట్ల ఆందోళనకారులు రాళ్లను, గాజు సీసాలను విసరడం కనిపించింది.

ఆదివారం నాటి ఆందోళనల్లో ప్రదర్శకులు పెద్ద సంఖ్యలో కార్లను తగలబెట్టారు. భద్రతా బలగాలను నిలదీశారు. అక్రమ వలసదారులు, గ్యాంగ్ మెంబర్లనే పేరుతో అధికారులు డజన్ల సంఖ్యలో అరెస్టులు చేశారు. ఇమ్మిగ్రేషన్ అధికారుల చర్యలతో ప్రజల నుండి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. రాష్ట్ర గవర్నర్ నియంత్రణలో వుండాల్సిన సైనిక బలగాలను అధ్యక్షుడు ట్రంప్ రంగంలోకి దించడాన్ని పలువురు వ్యతిరేకిస్తున్నారు. ఇది రాష్ట్ర సార్వభౌమాధికార ఉల్లంఘన కిందకే వస్తుందని కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ వ్యాఖ్యానించారు. దళాల మోహరింపు చట్టవిరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నావికాదళాలను కూడా మోహరిస్తామన్న ట్రంప్ బెదిరింపుల వల్లే లాస్‌ఏంజెల్స్‌లో పరిస్థితి తీవ్రతరమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నేషనల్ గార్డ్ బలగాలను వెనక్కి పిలిపించి, కాలిఫోర్నియాలో పరిస్థితులను అదుపులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రస్తుతం లాస్‌ఏంజెల్స్‌లో వేలాదిమంది పోలీసులు, వందలాదిమంది సైనికులకు తోడు వీధుల్లో గుర్రపు స్వారీ గస్తీ దళాలు, డ్రోన్‌లు, స్నిపర్లు పెద్ద ఎత్తున రంగంలోకి దిగాయి.

లాస్‌ఏంజెల్స్ నట్టనడిబొడ్డున గల ప్రాంతంలో హింస, వాహనాల దగ్ధం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. కీలకమైన ఆ ప్రాంతంలో దాదాపు గంట పాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసుల దమనకాండలో అనేకమంది గాయాల పాలయ్యారు. ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోవాలంటూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఇమ్మిగ్రేషన్ విధానాలను నిరసిస్తూ వందలు వేల సంఖ్యలో ప్రజలు రావడంతో వారిని చెదరగొట్టేందుకు స్థానిక అధికారులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. వీధుల్లో ఘర్షణలు, అల్లర్లు రాన్రాను పెరిగిపోతున్నాయని, పరిస్థితులు అధ్వానంగా మారుతున్నాయని, మరింత హింసాత్మకంగా తయారైందని లాస్ ఏంజెల్స్ పోలీసు చీఫ్ జిమ్ మెక్‌డానెల్ పేర్కొన్నారు.

అమెరికాలో అత్యంత జనసాంద్రత కలిగిన లాస్‌ఏంజెల్స్ కౌంటీలో దాదాపు కోటి మంది జనాభా వుంటారు. వీరిలో దాదాపు సగం మంది లాటిన్ అమెరికన్లే. దాదాపు 35శాతం మంది అమెరికాలో కాకుండా ఇతర దేశాల్లో పుట్టినవారే. 2022 నాటి ఒక నివేదిక ప్రకారం దాదాపు 18శాతం మంది ప్రజలు మిక్స్‌డ్ స్టేటస్‌ను కలిగివున్న కుటుంబాలే అని తేలింది. అంటే వారు గానీ లేదా వారి తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేకుండా జీవిస్తున్నవారే. లాస్‌ఏంజెల్స్‌లో ఫాసిస్ట్ పోలీసుల అత్యుత్సాహం, సాగించిన దమనకాండ అమెరికావ్యాప్తంగా ఆగ్రహావేశాలను రెచ్చగొట్టాయి.

సమర్ధించుకున్న ట్రంప్

తన చర్యలను, వైఖరిని సమర్ధించుకుంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా పలు సోషల్ మీడియా పోస్టులు పెట్టారు. లాస్‌ఏంజెల్స్‌లో పరిస్థితులేమాత్రం బాగాలేవని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం ట్రంప్ ఈ రీతిన పరిస్థితులను ఉద్రిక్తపరుస్తున్నారని కాలిఫోర్నియా నేతలు విమర్శిస్తున్నారు. ఎఫ్‌బిఐ డైరెక్టర్ కూడా ట్రంప్‌నే సమర్ధించారు. 1965 తర్వాత ఇలా బలగాలను రంగంలోకి దించడం ఇదే ప్రథమం.

ఫేస్ మాస్క్‌లు ధరిస్తే అరెస్ట్ చేయండి : ట్రంప్ తాజా ఉత్తర్వులు

లాస్‌ఏంజెల్స్‌లో నిరసనలపై ట్రంప్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. ఫేస్ మాస్క్‌లు ధరించిన నిరసనకారులను అరెస్ట్ చేయాలని ప్రభుత్వ ఏజెంట్లను ఆదేశించింది. సాధారణంగా భద్రతా దళాలు గుర్తించకుండా ఉండేందుకు, బాణాసంచా, పోలీసులు వినియోగించే పెప్పర్ స్ప్రే, బాష్పగోళాలు వంటి వాటి నుండి వెలువడే పొగ నుండి రక్షించుకునేందుకు నిరసనకారులు మాస్క్‌లు వినియోగిస్తుంటారు.

2 రోజుల కాశ్మీర్ పర్యటనకు సిపిఎం బృందం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పహల్గామ్ ఉగ్రవాద దాడి, తదనంతరం భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి నేతృత్వంలోని సిపిఎం ప్రతినిధి బృందం మంగళ, బుధవారాల్లో కాశ్మీర్‌లో పర్యటించనుంది. ఈ ప్రతినిధి బృందంలో పొలిట్‌బ్యూరో సభ్యులు, లోక్‌సభ ఎంపి అమ్రా రామ్, కేంద్ర కమిటీ సభ్యులు, లోక్‌సభ పక్షనేత కె రాధాకృష్ణన్, రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్, ఎంపిలు బికాష్ రంజన్ భట్టాచార్య, ఎస్ వెంకటేశన్, ఎఎ రహీమ్ ఉన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తరువాత, మే 10, 11 తేదీల్లో కాశ్మీర్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలని సిపిఎం నిర్ణయించింది. అయితే, భారత్-పాక్ ఉద్రిక్తతలు పెరగడంతో పర్యటన వాయిదా పడింది. ఈ బృందం శ్రీనగర్‌లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పౌర నాయకులను కలవనుంది. బుధవారం శ్రీనగర్‌లోని ఠాగూర్ హాల్‌లో సిపిఎం నాయకులు పాల్గొనే బహిరంగ సమావేశం కూడా జరగనుంది.

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate

స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ శాఖ
స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ శాఖ, సికింద్రాబాద్, టిఎస్‌ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్డు, సికింద్రాబాద్-500003, ఇ మెయిల్ : cb6298@canarabank.com

Ref: 7619/LITL/SALE NOTICE/01/2025-26
తేది : 09.06.2025

అమ్మకం నోటీసు

రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తులు కెనరా బ్యాంక్ యొక్క ఎస్ఎఎమ్ శాఖకు తర్వాత బదిలీ చేయబడిన లార్జ్ కార్పొరేట్ శాఖ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేయడమైనది. "ఏది ఎక్కడ ఉన్నదో " "అది అక్కడ అలాగే " మరియు "ఏమైనా ఉన్నది" ప్రాతిపదికన 18.07.2025న విక్రయించబడును. రికవరీ కొరకు రూ.12,48,55,25,964.11/- (పన్నెండు వందల నలభై ఎనిమిది కోట్ల యాభై ఐదు లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయలు పదకొండు పైసలు మాత్రమే) (30.04.2025 నాటికి కాంట్రాక్టువల్ బకాయిలు ప్లస్ వర్తించని వడ్డీ డబ్ల్యు.ఇ.ఎఫ్ 01.05.2025 మరియు బ్యాంక్ ఛార్జీలు) యొక్క స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ శాఖ నుండి మెసెర్స్. లాన్కో ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ దీని డైరెక్టర్లు మరియు హామీదారులు ద్వారా (ప్రాతినిధ్యం, ఎ) శ్రీ. ఎల్.మధుసూధన్ రావు, తండ్రి.ఎల్.వి.రామా నాయుడు, బి) శ్రీమతి. రామ లక్ష్మమ్మ, తండ్రి. మాల్‌కొండయ్య వేమన చెల్లించాల్సిన బ్యాంక్ ఛార్జీలు.

స్థిరాస్తుల పూర్తి వివరణ మరియు వివరాలు

లాట్ నం.1 : ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం, కాన్‌పూర్ దేహత్ జిల్లా, భోగింగ్‌పూర్ తెహ్సిల్, చపర్ఘాటలో క్రింద పేర్కొన్న ఎస్‌వై.నం./గాట నం. స్థలం మొత్తం ఆ ఖాళీ వ్యవసాయేతర స్థలం "స్పెసిఫికల్లీ అక్వైర్డ్ ఫర్ సెట్టింగ్ అప్ టెర్మల్ పవర్ ప్లాంట్" కొలత 126.9694 హెక్టార్లు/313.6144 ఎ.లు.

జిల్లా 1 రామాబాయి నగర్ తెహ్సిల్ 2 భోగ్నిపూర్ పర్గన 3 భోగ్నిపూర్ గ్రామం 4 చపర్ఘాట

గాట నం.	హెక్టార్లలో అనుమతించబడిన ఏరియా	గాట నం.	హెక్టార్లలో అనుమతించబడిన ఏరియా	గాట నం.	హెక్టార్లలో అనుమతించబడిన ఏరియా
637	1.239	674 min	0.819	756min.	0.666
638	0.184	674 min	0.461	757min.	0.307
639	0.102	674 min	0.676	757min.	0.410
640	0.082	674 min	0.410	757min.	0.2689
658/1	0.307	676 min.	0.410	757min.	0.102
658/2	0.410	676 min.	0.287	759 min.	0.2050
658 min.	0.512	676 min.	0.563	759 min.	0.3075
659	0.522	676 min.	0.205	759 min.	0.225
659	0.522	676 min.	0.205	759 min.	0.225
662 min.	0.3263	677 min.	0.512	759 min.	0.410
662 min.	0.154	677 min.	0.717	759 min.	0.2870
662 min.	0.0510	677 min.	0.410	759 min.	0.410
663/1	0.116	677 min.	0.410	764 min.	1.229
663/2	0.116	677 min.	0.205	765 min.	0.819
663/3	0.116	748 min.	2.049	765 min.	0.164
663/4	0.116	748 min.	0.082	765 min.	0.819
665	1.454	749	0.799	766 min.	1.434
666 min.	0.410	750 min.	0.164	766 min.	0.922
667	0.369	750 min.	0.502	766 min.	0.410
669	0.051	751	0.051	766 min.	0.297
670	0.051	752 min.	0.256	767 min.	1.536
671 min.	0.410	752 min.	0.328	767 min.	0.615
671 min.	0.819	752 min.	0.307	768 min.	1.526
672	1.024	753	0.738	769	1.536
672 min.	1.454	754	0.400	770 min.	1.536
673 min.	0.205	755 min.	0.461	770 min.	0.297
673 min.	1.413	755 min.	0.133	770 min.	0.205
673 min.	0.256	756 min.	0.041	771 min.	0.205
771 min.	0.102	785 min.	0.819	808 min.	0.215
771 min.	0.451	786/2	1.126	808 min.	0.328
771 min.	0.410	786/1	0.727	808 min.	0.307
771 min.	0.717	791	1.424	808 min.	0.410
772 min.	0.594	792 min.	0.2050	809 min.	0.615
772 min.	0.7680	792 min.	0.5630	809 min.	0.758
773 min.	1.536	797 min.	0.051	810 min.	0.717
773 min.	0.481	797 min.	1.536	810 min.	0.205
774 min.	0.307	797 min.	0.348	810 min.	0.205
774 min.	0.758	798 min.	0.164	811 min.	0.502
774 min.	0.205	798 min.	1.536	811 min.	1.331
775 min.	0.615	799 min.	0.717	811 min.	0.205
775 min.	0.615	799 min.	1.024	812 min.	0.102
776 min.	0.922	800 min.	1.536	812 min.	0.819
776 min.	0.645	800 min.	0.348	812 min.	0.082
777 min.	0.686	801 min.	0.615	813 min.	0.184
777 min.	1.536	801 min.	0.819	813 min.	1.434
778 min.	0.512	801 min.	0.717	813 min.	0.819
778 min.	0.307	802 min.	0.307	814 min.	0.287
778 min.	0.451	802 min.	1.536	814 min.	0.410
778 min.	0.410	803 min.	0.707	814 min.	1.229
778 min.	0.819	804 min.	0.819	815 min.	0.205
780 min.	0.615	804 min.	0.819	815 min.	0.130
780 min.	0.410	804 min.	0.451	815 min.	0.410
780 min.	0.758	805 min.	0.153	818 min.	0.512
780 min.	0.205	805 min.	0.307	818 min.	0.615
781 min.	0.400	805 min.	0.205	819	1.147
781 min.	1.024	805 min.	0.615	820 min.	0.307
781 min.	0.615	805 min.	1.085	820 min.	0.717
781 min.	0.164	806 min.	0.615	820 min.	0.205
781 min.	0.615	806 min.	0.205	820 min.	0.512
781 min.	0.819	806 min.	0.574	821 min.	0.113
781 min.	0.307	806 min.	0.410	821 min.	0.307
782 min.	0.563	807 min.	0.748	821 min.	1.536
785 min.	0.410	807 min.	0.410	822 min.	0.256
785 min.	1.065	807 min.	0.410	822 min.	0.205
785 min.	0.615			822 min.	0.307

జిల్లా 1 కాన్పూర్ దేహత్ తెహ్సిల్ 2 భోగ్నిపూర్ ఫర్గాన 3 భోగ్నిపూర్ గ్రామం 4 చపర్ఘాట

గాట నం.	హెక్టార్లలో అనుమతించబడిన ఏరియా	గాట నం.	హెక్టార్లలో అనుమతించబడిన ఏరియా
774	0.2050	757 min.	0.5540
776	0.2050	660	0.7480
808	0.4100	748	0.1440
759 min.	1.0240	755	0.5120
772 min.	0.3840	767 min.	0.5630
782/1	1.4340	810 min.	0.4200
782/1	0.3590	662 min.	0.0510
820	0.4100	809 min.	1.0240
822	0.4100	782/1 min.	0.0510
792 min.	0.2050	808 min.	0.4100
763	0.3790	788	0.1040
782 min.	0.1020	780	0.2050
812	1.5360	768	0.9730
657 min.	1.4340		
658/3	0.4100		
657	0.1020		
661	0.8400		
788 min.	1.5360		
662	0.1957		
759 min.	0.1025		
757 min.	0.3075		
764	0.5630		
759 min.	0.0547		
757 min.	0.0969		
757 min.	0.0384		

1320 ఎమ్‌డబ్ల్యూ సామర్థ్యం గల బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించడానికి మరియు నడపడానికి నిర్దిష్ట ప్రయోజనం కోసం ప్రభుత్వం నుండి ఆస్తిని సేకరించారు, దీనిని నిర్దిష్ట అవసరాలకు ఉపయోగించవచ్చు.

రిజర్వు ధర : రూ.25,39,00,000/- మరియు బయానా మొత్తం : రూ.2,53,90,000/-, బయానా మొత్తం డిపాజిట్ 17.07.2025న సా.5.00 గం. వరకు లేదా అంతుకు ముందు

బ్యాంకుకు తెలిసినంత వరకు ఎటువంటి తెలియని భారాలు లేవు. ఏది ఏమైనప్పటికీ బిడ్డర్లు బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తుల టైటిల్, ఆస్తిపై ప్రభావం చూపే క్లయిమ్స్/హక్కులు/బకాయిల గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు తెలియజేయవలసి ఉంటుంది.
అమ్మకం షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో అందించిన "ఇ వేలం" లింక్‌ను సందర్శించగలరు. లేదా ఎస్ఎఎమ్ శాఖ, కెనరా బ్యాంక్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారి, ఫోన్ నం. 9885660606/9963737045 ఏదైనా పని రోజున కార్యాలయ వేళల్లో సంప్రదించగలరు.

ఇతర షరతులు మరియు నిబంధనలు : ఎ) వేలం/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://banknet.com/ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే ఉంటుంది. బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కొరకు వెబ్‌సైట్ ద్వారా వెళ్లాలని సూచించారు. బి) బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తి మరియు స్పెసిఫికేషన్‌ను పరిశీలించడం మరియు సంతృప్తి చెందడం బిడ్డరుదారుల బాధ్యత. 15.07.2025న ఉ.11:00 గం. మరియు సా.4:00 గం. మధ్య అధీకృత అధికారితో ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తిని తనిఖీ చేయవచ్చు. సి) ఆస్తి రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించబడుతుంది మరియు వేలం ప్రక్రియలో పాల్గొనే బిడ్డర్లు తమ ఆఫర్‌ను మరింత మెరుగుపరుచుకోవచ్చు. డి) కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ శాఖ యొక్క ఆధీకృత అధికారికి అనుకూలంగా డ్రాఫ్ట్ చేయబడిన రిజర్వ్ ధరలో 10 శాతం ఇఎమ్‌డి కొరకు మెసెర్స్.పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బ్యాంక్ నెట్) పోర్టల్ ఇ-వాలెట్ లో నేరుగా లేదా అందులోని చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫన్డ్ ద్వారా 17.07.2025న, సా.5.00 గం.బదిలీ చేయవచ్చు. ఆ చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో జమ చేయాలి. మరిన్ని వివరాలు/రిజిస్ట్రేషన్ కోసం ఉద్దేశించిన బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్.పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బ్యాంక్ నెట్) వెబ్‌సైట్ : https://baanknet.com/ సంప్రదించాల్సిన నం.: 8291220220 మరియు ఇ-మెయిల్ : support.baanknet@psballiance.com ని సంప్రదించాలి. ఇ) విఫలమైన బిడ్డర్ ద్వారా డిపాజిట్ చేయబడిన ఇఎమ్‌డి వారికి తిరిగి చెల్లించబడుతుంది. ఇఎమ్‌డి ఎటువంటి వడ్డీని కలిగి ఉండదు. ఎఫ్) పైన పేర్కొన్న విధంగా రిజర్వు ధర వద్ద వేలం ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ వివిధ ఆఫర్లను రూ.1,00,000/- మెరుగుపరుస్తారు. "ఆన్‌లైన్" వేలం ముగింపు వరకు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్లు విజయవంతమైన బిడ్డర్లుగా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ధృవీకరణకు లోబడి, విజయవంతమైన బిడ్డర్ యొక్క ఫేవర్‌లో అమ్మకం నిర్ధారించబడుతుంది. జి) విజయవంతమైన బిడ్డర్ అతను/ఆమెను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించిన వెంటనే, సేల్ ధరలో 25 శాతం (ఇప్పటికే చెల్లించిన ఇఎమ్‌డితో సహా) జమ చేయాలి మరియు సెక్యూర్ క్రెడిటార్ ద్వారా విక్రయం ధృవీకరించబడిన తేది నుండి 15 రోజులలోపు బ్యాలెన్స్ ఉంటుంది. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరను చెల్లించడంలో విఫలమైతే, అతను చేసిన డిపాజిట్ ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారి ద్వారా జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి వెంటనే మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. హెచ్) రూ. 50.00 లక్షలు (యాభై లక్షల రూపాయలు మాత్రమే) మరియు అంతకంటే ఎక్కువ అమ్మకానికి వచ్చిన సొమ్ము కొరకు, విజయవంతమైన బిడ్డర్ అమ్మకానికి వచ్చిన ఆదాయంపై 1 శాతం చొప్పున టిడిఎస్‌ని తీసివేయాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్ యొక్క అసలు రసీదును బ్యాంక్‌కి సమర్పించాలి. ఐ) అన్నీ రవాణా ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ/జిఎస్‌టి రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైనవి, వర్తించే విధంగా విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి. విజయవంతమైన బిడ్డర్ అన్నీ చట్టబద్ధమైన/చట్టబద్దంకాని బకాయిలు, పన్నులు, రేట్లు మొదలైనవి ఏవైనా ఉంటే వాటిని భరించాలి. జె) అధీకృత అధికారికి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి హక్కు ఉంది.

ప్రత్యేక సూచన/జాగ్రత్త: బిడ్డింగ్‌ను చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. బిడ్డర్ లేదా విక్రేత నుండి ఏవైనా లోపాలు/వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, పవర్ వైఫల్యం మొదలైనవి) జరిగినప్పుడు కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ గాని బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలు చేయాలని అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

ప్రదేశం: సికింద్రాబాద్, తేది: 09.06.2025
అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

తమిళనాడు పిటిషన్ అత్యవసర విచారణకు
సుప్రీంకోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ : సమగ్ర శిక్షా పథకం కింద తమ వాటా నిధులను కేంద్రం నిలిపివేయడంపై పిటిషన్‌ను అత్యవసర జాబితా చేయాలన్న తమిళనాడు అభ్యర్ధనను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. సమగ్ర శిక్ష పథకం కింద రాష్ట్రానికి అందాల్సిన రూ.2000 కోట్లకు పైగా నిధులను నిలిపివేసినట్లు స్టాలిన్ ప్రభుత్వం పిటిషన్‌లో పేర్కొంది. ఈ కేసులో అత్యవసర పరిస్థితి లేదంటూ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని వెకేషన్ బెంచ్ పేర్కొంది. జూన్ 3న విద్యా సంవత్సరం ప్రారంభమైందని, నిధుల కొరత రాష్ట్రంలోని సుమారు 48 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తమిళనాడు తరపు సీనియర్ న్యాయవాది పి.విల్సన్ కోర్టుకు తెలిపారు. ఎప్పటి నుండి నిధులు నిలిచిపోయాయని జస్టిస్ మిశ్రా ప్రశ్నించగా.. గతేడాది నిధులు అందలేదని, ఈ ఏడాది మే 20న పిటిషన్ దాఖలు చేశామని విల్సన్ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితి లేదంటూ జస్టిస్ మిశ్రా పిటిషన్‌ను జాబితా చేసేందుకు తిరస్కరించారు.

పిఎం శ్రీ పాఠశాలల పథకం రాష్ట్రంలో పూర్తిగా ఎన్ఇపి 2020 అమలును తప్పనిసరి చేస్తుందని తెలిపింది. సమగ్రశిక్షా పథకం కింద నిధులు పొందే రాష్ట్ర హక్కును కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. సహకార సమాఖ్య సిద్ధాంతం గురించి తెలియకపోవడమే కారణమని పిటిషన్ వాదించింది. విద్యానిధులను నిలిపివేయడం అంటే ఎంట్రీ 25, జాబితా 3 కింద చట్టం చేయడానికి రాష్ట్రానికి ఉన్న రాజ్యాంగ అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని, రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఇపి-2020ని పూర్తిగా అమలు చేయాలని మరియు రాష్ట్రంలో అనుసరిస్తున్న విద్యా విధానం నుండి వైదొలగాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు యత్నిస్తోందని పిటిషన్ పేర్కొంది.

సిట్ విచారణకు హాజరైన ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు

- 11న మరోసారి విచారణకు రావాలని ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సోమవారం సిట్ విచారణకు హాజరయ్యారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లోని కార్యాలయంలో సిట్ అధికారులు ఆయన్ను దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఆయనపై డిసిపి విజయ్, ఎసిపి వెంకటగిరి ప్రశ్నల వర్షం కురిపించారు. తిరుపతన్న, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, భుజంగరావు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు పలు విధాలుగా ప్రశ్నలు అడిగారు. అలాగే, ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ఆయన ముందు ఉంచి ప్రశ్నించినట్లు సమాచారం. ఈ నెల 11న మరోసారి విచారణకు రావాలని ప్రభాకర్‌రావుకు పోలీసులు సూచించారు. విచారణ మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ప్రధ్యాన నిందితుడిగా ఉన్నారు. ప్రభాకర్‌రావు నుంచి కీలక సమాచారం రాబట్టడమే లక్ష్యంగా సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటికే ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో పోలీసులు ఆయన పాస్‌పోర్టు రద్దు చేయించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో ఆదివారం రాత్రి ఆయన హైదరాబాద్ చేరుకున్నారు. ఐజి స్థాయిలో పదవీ విరమణ చేసిన అధికారి పోలీసు విచారణకు హాజరు కావడం రెండు తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే ప్రథమం అని సీనియర్ అధికారులు తెలిపారు.

'మానవత' బోటు స్వాధీనం

- గ్రెటా థన్‌బెర్గ్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్న ఇజ్రాయిల్
- ఐరాస ఆందోళన

జెరూసలేం : ప్రముఖ పర్యావరణ కార్యకర్త గ్రెటా థన్‌బర్గ్ నేతృత్వంలో గాజాకు మానవతా సాయం తీసుకెళ్తున్న బోటును ఇజ్రాయిల్ బలగాలు సోమవారం స్వాధీనం చేసుకున్నాయి. అందులో ప్రయాణిస్తున్న గ్రెటా, పాలస్తీనా సంతతికి చెందిన యురోపియన్ పార్లమెంట్‌లో ఫ్రెంచి సభ్యురాలు రిమా హసన్‌తోపాటు 12 మంది కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నాయి. రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యంత వినాశకర దాడులను చవిచూస్తున్న గాజాలో సాగుతున్న సైనిక ఆపరేషన్‌పై నిరసన తెలిపేందుకు వీరు అక్కడికి వెళ్లిన సంగతి తెలిసిందే. గాజా ప్రజలకు ఎంతగానో అవసరమైన ఆహారాన్ని తీసుకెళుతుండగా, ఇజ్రాయిల్ బలగాలు, బోటులోని కార్యకర్తలను కిడ్నాప్ చేశాయని ఈ యాత్రను నిర్వహించిన ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కొయిలేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. "ఆ నౌకలోకి అక్రమంగా ఎక్కి లోపల వున్న నిరాయుధులైన పౌరులను కిడ్నాప్ చేశారని, ప్రాణాధారమైన సహాయాన్ని, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారని ఆ సంస్థ తెలిపింది. ఆ నౌకలో బేబీ ఫార్ములా, ఆహారం, వైద్య సరఫరాలు వున్నాయని పేర్కొంది. గాజాకు దాదాపు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లో ఆ నౌకను స్వాధీనం చేసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. నిర్బంధించిన నౌకలోని కార్యకర్తలకు ఖైదీ యూనిఫారాలు ఇవ్వాలని ఇజ్రాయిల్ ఆదేశించినట్లు తెలిసింది. ఖైదీలు కాని వారికి ఖైదీ యూనిఫారాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించడం అత్యంత అసాధారణమైన చర్య అని మానవ హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇదొక పబ్లిక్ రిలేషన్స్ స్టంట్ అని, ఆ బోటును ఇజ్రాయిల్ ఓడరేవు అష్‌డాడ్‌కు తరలించామని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అందులోని కార్యకర్తలందరినీ వారిదేశాలకు పంపిస్తామని, అందులోని సహాయాన్ని గాజాకు పంపిస్తామని తెలిపింది. వారం రోజుల క్రితం సిసిలీ నుండి బయలుదేరిన ఈ మాడ్‌లీన్ ఓడలోని కార్యకర్తల బృందానికి వాతావరణ మార్పులపై పోరుడుతున్న కార్యకర్త గ్రెటా థన్‌బెర్గ్ నాయకత్వం వహిస్తున్నారు. గతనెలలో సముద్ర మార్గాన గాజా చేరుకోవడానికి ఫ్రీడమ్ ఫ్లోటిల్లా విఫలయత్నం చేసింది. మాల్టా సముద్ర తీర ప్రాంతంలో అంతర్జాతీయ జలాల్లో వుండగా డ్రోన్లతో దాడులు చేశారు.

తక్షణమే ఆహార ఆంక్షలు ఎత్తివేయాలి : ఐరాస

దుర్భిక్షం అంచున వున్న గాజాకు అత్యవసర ఆహార సరఫరాలను తీసుకెళుతున్న నౌకను ఇజ్రాయిల్ సైన్యం అడ్డగించడంపై ఐక్యరాజ్య సమితి ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే ఈ ఆహార ఆంక్షలను ఎత్తివేయాల్సిన అవసరం వుందని ఐక్యరాజ్య సమితి మానవతా వ్యవహారాల సమన్వయ కార్యాలయ ప్రతినిధి (ఒసిహెచ్ఎ) ఓల్గా చెరెవ్కో వ్యాఖ్యానించారు. ప్రజల అవసరాలతో పోల్చుకుంటే అందుతున్న సాయం ఏమాత్రమూ సరిపోదని ఆమె మీడియాతో వ్యాఖ్యానించారు.

వారు ఖైదీలు కాదు

మాడ్‌లీన్ కార్యకర్తలు నిర్బంధితులు తప్ప ఖైదీలు కాదని మానవ హక్కుల న్యాయవాది సారా బషి వ్యాఖ్యానించారు. ఖైదీలు కాని వారికి ఖైదీ యూనిఫారాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించడం అత్యంత అసాధారణమైన చర్య అని విమర్శించారు. గతంలో ఇజ్రాయిల్‌లోకి ఎవరైనా ప్రవేశిస్తే, వారికి ప్రవేశాన్ని నిరాకరిస్తే, వారిని వారి దుస్తుల్లోనే పంపివేసేవారని గుర్తు చేశారు.

గాజాపై ఆంక్షలను ఛేదించేందుకు వెయ్యిమందితో ట్యునీషియన్ కాన్వాయ్

ట్యునిస్ : పాలస్తీనా భూభాగ ముట్టడిని విచ్ఛిన్నం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం దాదాపు వెయ్యిమంది ఒక కాన్వాయ్‌గా గాజా వెళుతున్నారు. వీరిలో ప్రధానంగా ట్యునీషియన్లు వున్నారు. తొమ్మిది బస్సుల్లో వెళ్లే ఈ కాన్వాయ్ ఎలాంటి సాయాన్ని గాజాకు తీసుకెళ్లదని నిర్వాహకులు తెలిపారు. ఈ భూగోళంపైనే అత్యంత ఆకలితో అలమటిస్తున్న ప్రాంతంగా ఐక్యరాజ్య సమితి అభివర్ణించిన గాజా ఆంక్షలను ఛేదించాలన్నదే తమ చర్య లక్ష్యమని వారు చెప్పారు. అరబిక్‌లో 'ధృఢత్వం' అనే అర్థం వచ్చే సోమండ్ పేరుతో ఈ కాన్వాయ్ బయలుదేరింది. ఇందులో డాక్టర్లు కూడా ఉన్నారు. వీరు ఈ వారంతానికి రఫా చేరుకోవాలని భావిస్తున్నారు. లిబియా, ఈజిప్ట్‌ల మీదుగా ప్రయాణిస్తూ లక్ష్యాన్నిచేరుకునే తమ బృందంలో దాదాపు వెయ్యి మంది వున్నారని, మధ్యలో మరింతమంది చేరే అవకాశం వుందని ట్యునీషియా సమన్వయ కార్యాచరణ బృందం ప్రతినిధి జవహర్ చన్నా తెలిపారు.

సిపిఎం ఖండన

గాజాకు వెళ్తున్న సహాయ ఓడను, ప్రముఖ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బెర్గ్‌ను ఇజ్రాయిల్ సైన్యం అదుపులోకి తీసుకోవడాన్ని సిపిఎం ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి ఎక్స్ వేదికగా స్పందించారు. గాజా ప్రజలకు సహాయం అందించేందుకు ఇజ్రాయిల్ అనుమతించాలని కోరారు.

సర్కారు క్రౌర్యం

(మొదటి పేజీ తరువాయి)

దీక్షలు కొనసాగించారు. విశాఖలో జరిగిన ఆందోళనలో ఈ ఘటనపై స్పందించిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. పోలీసుల ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలనుకుంటే అది ఎవరితరమూ కాదని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరాం, ప్రధాన కార్యదర్శి రామస్వామి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, ఐఎన్‌టియుసి అధ్యక్షులు రమణమూర్తి , సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు , స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ తదితరులు అణచివేత చర్యల ద్వారా తమ పోరాటాన్ని అడ్డుకోలేరని చెప్పారు.

ఆపరేషన్ కగార్ పేరుతో చట్టవిరుద్ధ హత్యలను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారాన్ని కనుగొనాలని కోరుకోవడం లేదు. దానికి బదులుగా, వారు అత్యంత అమానుషమైన హత్యలు, వినాశనం విధానాన్ని అనుసరిస్తున్నారు.

డెడ్‌లైన్‌ను పునరుద్ఘాటిస్తూ కేంద్ర హోం మంత్రి, చర్చలు జరిపే అవసరం లేదంటూ చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు విముఖంగా వున్న వారి మనస్తత్వం ప్రతిబింబిస్తోంది. ప్రభుత్వం మొండిగా వ్యవహరించరాదు. ఈ దేశ చట్టాలు, ప్రజాస్వామ్య పాలనా సూత్రాల స్ఫూర్తికి వ్యతిరేకంగా మానవ ప్రాణాలను హరించడాన్ని వేడుకగా చూడరాదు. భిన్నమైన అభిప్రాయాలు వున్నప్పటికీ, మావోయిస్టులు ప్రకటించిన ఏకపక్ష కాల్పుల విరమణకు స్పందించి, అన్ని సమస్యల పరిష్కారానికి గానూ చర్చలు చేపట్టాలని ఇప్పటికే అనేకమంది పౌరులు, రాజకీయ పార్టీలు, నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే ఈ ఎక్స్‌ట్రా జ్యుడీషియల్ కిల్లింగ్స్‌ను, హింసను ఆపాలని నిష్పక్షపాతంగా జ్యుడీషియల్ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతున్నామని కమ్యూనిస్టు పార్టీల నేతలు ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖపై సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్)-లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంతకాలు చేశారు.

జీవన సౌరభం

మూఢ విశ్వాసాలను, హేతువాదానికి నిలబడని వాదనలను నమ్మకూడదు. సమాజం చైతన్యవంతం కావాలంటే కాలానుగుణంగా సాగిపోవాలి.

మీకోసం

పిల్లలకు కాల్షియం సంవృద్ధిగా అందాలంటే ప్రతిరోజూ ఉదయం అర చెంచా, సాయంత్రం అర చెంచా నువ్వులను నమిలి తినేలా అలవాటు చేయాలి. నువ్వుండలు తిన్నా మంచిదే.

మధుర ఫలాలు

ఆకారంలో చిన్న
తీపిలో తేనె కన్నా మిన్న
పోషకాలు అధికం కన్నా
అనారోగ్యం సున్నా!

వచ్చినప్పుడే తినాల్సినవి
మరలా వేసవి వచ్చు వరకు దొరకనివి
ఆరోగ్యానికి మేలైనవి
తప్పక తిని తీరాల్సినవి!

సరసమైన ధరలకు లభిస్తూ
సామాన్యులకూ అందుబాటులో ఉంటూ
మధుర ఫలాలను తలపిస్తూ
మళ్ళీ మళ్ళీ తినాలనిపించే చెట్టుకాయలు!

వేసవి మాత్రమే ఇచ్చు వరాలు
ప్రకృతి వర ప్రసాదితాలు
చెట్టున పండు కాయలు
ఎర్రంగ నుండు ఈత కాయలు!

- ఆళ్ల నాగేశ్వరరావు,
తెనాలి, 74166 38823.

జీవన ప్రయాణం

అమ్మ మాట విన్నాను
చక్కని బాట వేసింది!
నాన్న సూచన పాటించాను
లక్ష్యం దారి చూపింది!
గురువు బోధన ఆచరించాను
గమ్యం దగ్గరకు చేర్చింది!
సాటివారితో సఖ్యంగ ఉన్నాను
తోడూ నీడై నిలిచింది!
చక్కగ బాధ్యత నిర్వర్తించాను
రక్షణ గొడుగై కాపాడింది!
మంచి చేస్తూ పోయాను
మేలు చేస్తూ వచ్చింది!!

- తిప్పాన హరి రెడ్డి,
9493832412, విజయవాడ.

కొత్త పదాలు రాయండి



పిల్లలూ, ఇక్కడ కొన్ని తెలుగు మాటలను ఇచ్చాం. వాటికి ముందర వృత్తంలో ఇచ్చిన 'అ' అక్షరాన్ని చేర్చి రాస్తే కొత్త పదాలు వస్తాయి. ట్రై చేయండి మరి!

------	-----
------	-----
------	-----
------	-----

నేను గీసిన బొమ్మ

కరణం రేవంత్ రావు,
8వ తరగతి,
శ్రీ చైతన్య స్కూల్,
కర్నూలు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అన్నం ముద్దపై ఇన్ని ఆంక్షలా!

ఆకలితో అలమటిస్తున్న కుక్కపిల్ల దీనంగా అరుస్తుంటే గుప్పెడు మెతుకులు దానికి విదుల్చుతాం. దాహంతో తల్లడిల్లే పక్షిపిల్ల గొంతు తడిచేలా గిన్నెడు నీళ్లు గుమ్మంలో పెడతాం. జంతువులు, పక్షుల పాలిట చూపించే ఈ గుణం మనిషితనానికి నిలువెత్తు నిదర్శనం. కానీ ప్రేమకి, దయకి, మానవత్వానికి ప్రతిబింబంగా ఆరాధించే జీసస్ పుట్టిన ఇజ్రాయిల్ దేశం ఇప్పుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. పాలస్తీనా ప్రజల పట్ల రోజురోజుకీ అది నెరిపే భీకర దాడులు వింటూనే ఉన్నాం. బాంబు దాడులకు బలౌతున్న చిన్నారులు ఒకపక్క.. ఆకలితో ప్రాణాలొదులుతున్న బాలలు మరోపక్క అన్నట్లుగా అక్కడ వాతావరణం మారిపోయింది. ఈ పరిస్థితుల్లో గాజా చిన్నారుల ఆకలి తీర్చేందుకు, వారికి ఇంత అన్నం పెట్టేందుకు స్వచ్ఛందంగా ఎన్నో సంస్థలు కదులుతున్నాయి. కానీ ఆ సాయం వారి వరకు చేరకుండానే ఇజ్రాయిల్ వాటిని నిర్బంధిస్తోంది. తాజాగా పర్యావరణ సంరక్షకురాలిగా ప్రపంచ ఖ్యాతి గడించిన గ్రేటా థన్‌బర్గ్ 'మెడ్లిన్' నౌకలో 200 టన్నుల ఆహార పదార్థాలు తీసుకుని 12 మంది సభ్యులు గల బృందంతో బయలుదేరింది. ఆమె ప్రయాణానికి ముందే తనని అడ్డుకుంటామని ఇజ్రాయిల్ ప్రకటించింది. అన్నట్టుగానే సోమవారం నౌకని, బృందాన్ని ఆ దేశ మిలటరీ దళాలు నిర్బంధించాయి.

షిప్ బయల్దేరేముందు బృందంతో గ్రేటా థన్‌బర్గ్

కొన్ని రోజులుగా ఇజ్రాయిల్ దళాలు గాజాకి సహాయంగా చేరుతున్న మానవతా సాయాన్ని అడ్డుకుంటున్నాయి. శరణార్థ శిబిరాలు, స్కూళ్లు, హాస్పటళ్లపై కురిపిస్తున్న బాంబు దాడులు చాలవన్నట్లు సహాయ కేంద్రాలపై కూడా ఫిరంగుల వర్షం కురిపిస్తున్నారు. ఫలితంగా పట్టెడన్నం కోసం అక్కడ గుమిగూడిన వారు ఈ కాల్పుల్లో మరణిస్తున్నారు. బహుశా వారిలో ఎంతోమంది నోటిదాక వచ్చిన ఆహారాన్ని తినకుండానే చనిపోయుంటారు. అక్కడ పంచడానికి సిద్ధంగా ఉంచిన పాలు, బ్రెడ్ లాంటి ఆహార పదార్థాలు రక్తంతో తడిసి ఉంటాయి.

ఈ పరిస్థితుల్లోనే గ్రేటా తన బృందంతో గాజాకి బయల్దేరింది. 'ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కోలిషన్' అనే అంతర్జాతీయ మానవ హక్కుల ఉద్యమ సంస్థ ఆధ్వర్యం లో కటానియా పోర్టు నుండి 'మెడ్లిన్' నౌక జూన్ మొదటివారంలో బయల్దేరింది. సాయం కోసం ఈ నౌకలో పిల్లల కోసం పాలు, ఆహారపదార్థాలు, అత్యవసర వైద్య పరికరాలు, ఇతర జీవావసరాలు ఉంచారు. 'మానవతా' యాత్ర పేరుతో ప్రయాణమైన ఈ నౌక గాజాలో నెలకొన్న ఆహార, వైద్య సంక్షోభాన్ని కొంతవరకైనా పరిష్కరిస్తుందని అందరూ భావించారు. కానీ అలాంటిదేమీ జరగ కుండానే ఆకలిగా ఉన్న ఆ పిల్లలకు అడుగుదూరంలోనే టన్నులకొద్దీ ఆహారం నిలిచిపోయింది. 600 రోజులకు పైగా దాటిన ఇజ్రాయిల్ దాడుల్లో మానవతా సాయంపై దిగ్బంధన కొనసాగితే మానవత్వం పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని ప్రపంచవ్యాప్త కార్యకర్తలు, స్వచ్ఛంధ సంస్థలు హెచ్చరించాయి. దీంతో కాస్త వెనక్కి తగ్గిన ఇజ్రాయిల్ కొన్ని రోజుల క్రితమే నిర్బంధాలని సడలించింది. అయితే ఆహార నౌకలపై దాడులను మాత్రం ఆపలేదు. మెడ్లిన్ బయల్దేరిన దగ్గర నుండి ఇజ్రాయిల్ డ్రోన్లు ఆ నౌకపై చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. గాజా జలాల్లోకి మెడ్లిన్ నౌక ప్రవేశించిన క్షణమే ఇజ్రాయిల్ దళాలు నౌకలోకి ప్రవేశించాయి. సాయం చేసేందుకు వచ్చిన సిబ్బంది ఫోన్లని నీళ్లల్లో పారేయమని ఇజ్రాయిల్ సైన్యం లౌడ్‌స్పీకర్‌లో అరుస్తున్న వీడియోని 'ఫ్రీడమ్...' సంస్థ సోషల్‌మీడియాలో పోస్టు చేసింది. ఈ దృశ్యాలు చాలా భయంకరంగా ఉన్నాయి. 'అన్నం పెడుతున్న చేతులను ఇంత కర్కశంగా నిర్బంధించాలా? అన్న ఆలోచన ఆ వీడియో చూస్తున్న ప్రతి ఒక్కరికీ కలుగుతుంది.

గాజా సహాయ శిబిరాల వద్ద బారులు తీరిన చిన్నారులు

మెడ్లిన్ నౌక గాజాకి చేరుకోవడానికి కొన్ని గంటల ముందు అంటే ఆదివారం ఇజ్రాయిల్ రెండు సహాయ పంపిణీ కేంద్రాలపై జరిపిన కాల్పుల్లో డజన్లకొద్దీ పౌరులు మరణించారు. గాయపడ్డారు. 20 నెలలకు పైగా సాగుతున్న ఈ కాల్పులు రెండు వారాల నుండి కొత్త రూపంలోకి మారాయి. సహాయ కేంద్రాలను లక్ష్యం చేసుకుని దాడులు చేస్తున్నారు. రోజుకు వందలమంది చనిపోతున్నారు. ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన ఇప్పటివరకు చనిపోయిన గాజా జనాభా 55 వేల కు చేరుతోంది. బాంబు దాడులకు అక్కడి బాల్యం ఛిద్రమౌతోంది. తమని ఎందుకు లక్ష్యం చేసుకున్నా రో తెలియని అమాయక చిన్నారులు వేలాదిమందిగా ప్రాణాలను వదులుతున్నారు. కాళ్ల చేతులు తెగిపడి వికాలాంగులు అవుతున్నారు. నీళ్ల, తిండి లేక ఆకలితో అలమటిస్తున్నారు. మానవత్వం నిండిన మనుషులు ప్రపంచంలో ఏ మూల ఉన్న ఆ దారుణాలని ఖండించాలి. గ్రేటా థన్‌బర్గ్ స్ఫూర్తితో నిర్బంధాలను ఎదురొడ్డి ముందుకు కదలాలి.

ఈ నెల మొదటివారంలో పాలస్తీనాకి ప్రయాణమైన 'మెడ్లిన్'కి సంఘీభావంగా ఓ బృందం వీడ్కోలు పలుకుతున్నప్పటి దృశ్యం ఇది..

గ్రేటా థన్‌బర్గ్ పర్యావరణ సంరక్షకురాలిగా పరిచయం అక్కర్లేని పేరు. పర్యావరణాన్ని రక్షించమని, కర్బన ఉద్గారాలని నిలుపుదల చేయమని చిన్న వయసులోనే ప్రపంచ వేదికలపై గళమెత్తింది. 'పర్యావరణానికి మీరు చేస్తున్న నష్టం, మమ్మల్ని బతకనివ్వడం లేదు. మా ప్రాణాలకు రక్షణ లేకుండా చేసే హక్కు మీకెవరు ఇచ్చారు?' అని అంతర్జాతీయ సదస్సులో పెద్ద పెద్ద దేశాధినేతలనే ప్రశ్నించిన గొప్ప ధైర్యవంతురాలు గ్రేటా.

వేగవంతంగా రహదారులు

సమీక్షలో సిఎం ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో చేపట్టిన రహదారుల నిర్మాణాను సాధ్యమైనంత వేగంగా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో ఆయన అధికారులు, కాంట్రాక్టర్లతో సోమవారం సమావేశమైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ శాఖ అనుమతుల సమస్యలను జూలై నెలాఖరు నాటికి పరిష్కరించాలని అన్నారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని తెలుసుకున్నారు. నిర్ణీత కాల వ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకుడదని స్పష్టం చేశారు. ఈ ఏడాది రూ.20,067 కోట్ల విలువైన 1,040 కిలో మీటర్ల రహదారి పనులు పూర్తి కావాలని సిఎం లక్ష్యాన్ని నిర్ధేశించారు. గుంతలు లేని రహదారుల కోసం గత ఏడాది నవంబరులో 860.81 కోట్లతో ప్రారంభించిన పనుల్లో 97 శాతం జూన్ 6వ తేదీ నాటికి పూర్తయ్యాయని, 19,475 కిలో మీటర్ల మేర రహదారులను గుంతలను పూడ్చి, మరమ్మతులను నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన రహదారుల మరమ్మతులు జూలై 31 నాటికి పూర్తి కానున్నట్లు అధికారులు సిఎంకు తెలిపారు.

ఎల్ఐసి నూతన ప్రీమియం వసూళ్లలో 10 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాది మేలో తమ సంస్థ నూతన ప్రీమియం వ్యాపారం 10 శాతం పెరిగిందని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) తెలిపింది. ఏడాదికేడాదితో పోల్చితే ఎల్ఐసి గ్రూప్ మొత్తం ప్రీమియం 13.79 శాతం వృద్ధితో రూ.14,374.87 కోట్లకు చేరింది. 2024 మేలో రూ.12,632 కోట్ల ప్రీమియం నమోదయ్యింది. గడిచిన మేలో వ్యక్తిగత ప్రీమియం 0.69 శాతం తగ్గి 4,030.17 కోట్లుగా చోటు చేసుకుంది. మొత్తం ప్రీమియం 10.27 శాతం పెరిగి రూ.18,405.04 కోట్లుగా నమోదయ్యింది. ఈ ఏడాది ఏప్రిల్, మేలో మొత్తం ప్రీమియం వసూళ్లు రూ.32,015.68 కోట్లకు చేరింది. గతేడాది ఇదే రెండు నెలల్లో రూ.29,074.03 కోట్ల ప్రీమియం వసూళ్లయ్యింది.

అనుకున్న తేదీకే 'తమ్ముడు' రాక

నితిన్ నటించిన తమ్ముడు మూవీ రిలీజ్ డేట్ వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. వేణు శ్రీరామ్ డైరెక్షన్‌లో వస్తున్న ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. జులై 4న రిలీజ్ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. కానీ విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్ డమ్' మూవీ జులై 4కు వాయిదా పడింది. ఇంకోవైపు పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం జూన్ 12కు రావట్లేదు. ఆ మూవీని జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయని.. తమ్ముడు వాయిదా తప్పదంటూ వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై చిత్రబృందం క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తలన్నీ అవాస్తవమే అని కొట్టిపారేసింది. ముందుగా ప్రకటించిన జులై 4కే తమ్ముడు సినిమాను రిలీజ్ చేస్తున్నామని ప్రకటించారు.

Government of India

దేశం ప్రథమం
నిర్ణాయకమైన, నిర్భయమైన, బాధ్యతాయుతమైన భారత్

బ్రహ్మోస్ క్షిపణి ప్రపంచస్థాయికి : ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి

33 రెట్లు పెరిగిన భారత్ రక్షణ ఎగుమతులు

మూలధన రక్షణ కొనుగోలు బడ్జెట్‌లో 75 శాతం దేశీయ ఉత్పత్తులకే కేటాయింపు

దేశీయ రక్షణ జాబితాలో చేరిన 5 వేలకు పైగా ఉత్పత్తులు ఐడెక్స్ అంకురసంస్థలు,

ఎమ్ఎస్ఎమ్ఈ ల నుంచి 2400 కోట్లకు పైగా విలువైన 43 వస్తువుల సేకరణ

విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ మన దేశంలోనే తయారైంది

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ పదవి ఏర్పాటు : ఉన్నత స్థాయి రక్షణ సంస్థలోనే చారిత్రక సంస్కరణ

వన్ ర్యాంక్ వన్ పెన్షన్.. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సాయుధ దళాల కోరిక నెరవేరింది

భారత వైమానిక దళంలోని దేశీయ ఎల్‌సీహెచ్ ప్రచండ.. ఇది గణనీయమైన బరువుతో 5వేల మీటర్ల ఎత్తు వద్ద ల్యాండింగ్, టేకాఫ్ చేయగల సామర్థ్యం గల ప్రపంచంలోనే ఏకైక అటాక్ హెలికాప్టర్

స్వయం ప్రతిపత్తి, సామర్థ్యం, వృద్ధిని మెరుగుపరిచేందుకు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును 7 రక్షణ పీఎస్‌యూలుగా మార్చారు

ఆపరేషన్ సిందూర్
మన సాయుధ దళాల అద్భుత పరాక్రమాన్ని ప్రదర్శించింది:
శత్రు భూభాగంలోని 9 ఉగ్రవాద స్థావరాలు కేవలం 22 నిమిషాల్లో ధ్వంసం అయ్యాయి

Viksit Bharat ka Amrit Kaal
Seva, Sushasan, Garib Kalyan ke
11 SAAL

CBC 44101/13/0007/2526

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68